ఆంధ్రపత్రిక వారి
కలువబాల
3 సీరియల్స్ వుంటాయి
4 కథలదాకా వుంటాయి.
ఇవిగాక వనితలకు కావల్సిన అన్ని రకాల శీర్షికలూ.
ప్రత్యేకం వంటలు-క్రీడలు-సంఘ జీవితంలో మహిళల పాత్ర ఒకటేమిటి? అన్ని వయసుల స్త్రీలకు కావాల్సిన అందం, ఆనందం కాలక్షేపం కలువబాల మీకు అందిస్తుంది!

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఆంగ్రేజీ దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd.No.H/HD. 231
తెదరుం
*

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు


బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు. సీరియల్సు విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగుల బొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప చేసే బాలరంజని తప్పక చదవండి.

సంపుటం: 76 సంచిక: 298 | హైదరాబాదు మంగళవారం 30-1-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు (విజయవాడద్వారా సర్కార్తి పది పైసలు అదనం)

భారత్‌కుపూర్తి భద్రత: సోవియట్ అభయం

న్యూఢిల్లీ, జనవరి 29:

జమ్ము-కాశ్మీర్‌ను భారతదేశ అంతర్భాగ ప్రాంతంగా గుర్తించి భారత దేశ సమగ్రత, ఐక్యతలను కాపాడటానికి అన్నివిధాలా సహకరిస్తామని సోవియట్ యూనియన్ ప్రకటించింది.

సోవియట్ యూనియన్‌లో మూడు రోజుల పర్యటన జరిపిన విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎస్.కె.సింగ్, సోవియట్ విదేశాంగమంత్రి షెవర్డ్‌నాడ్‌జే, డిప్యూటీ విదేశాంగమంత్రి యూలీ వర్నోస్తవ్‌ను కలుసుకున్నప్పుడు ఈ విషయాన్ని ప్రకటించినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

మాస్కోను వదిలిపెట్టి సోవియట్‌లో పర్యటిస్తున్న అధ్యక్షుడు గోర్బచేవ్‌కు భారతప్రధాని వి.పి.సింగ్ పంపిన సందేశాన్ని షెవర్డ్‌నాడ్‌జేకు శ్రీ సింగ్ అందజేశారు.

కాశ్మీర్ సమస్యను మరోసారి ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకువెళ్లాలనే పాకిస్తాన్ ప్రయత్నాలను వమ్ముచేసేందుకే రష్యా భారతదేశానికి సోవియట్ మద్దతు ఇచ్చినట్లు భావిస్తున్నారు. ఇదివరకు కాశ్మీర్ సమస్య యు.ఎన్. భద్రతా మండలి చర్చకు వచ్చినప్పుడల్లా రష్యా దానిని 'వీటో' చేస్తూ వచ్చింది.

కాశ్మీర్ లోయలో సోమవారం మధ్యాహ్నం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వార్తలందలేదు. పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

శ్రీనగర్‌లో ఉదయం 5 గంటలు నుండి 7 గంటలపాటు కర్ఫ్యూ సడలించారు. 9 వ రోజు కూడా సైన్యం, పారామిలటరీ దళాలు నగరంలో గస్తీ తిరుగుతున్నాయి.

విద్యుత్ కోత అమలుకు చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29:

ఈ సీజనులో వ్యవసాయదారులకు నమ్మకంగా విద్యుత్‌ను సరఫరాచేయడానికి వీలుగా 11 కిలోవాట్ల వ్యవసాయిదారులకు గత సంవత్సరం మాదిరిగా రోస్టర్ పద్ధతిని ప్రవేశపెడుతూ విద్యుత్ బోర్డ్ నోటిఫికేషన్ జారీచేసింది.

ప్రతివిద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఈ ఫీడర్లను రెండు గ్రూపులుగా విభజించి ప్రతి

(మిగతా 2 వ పేజీలో)

పతకాల వేటకని వెళ్ళిన పుత్రరత్నంపనిచూసి భారతమ్మ తలదించింది

ఆక్లాండ్, జనవరి 29:

భారత వెయిట్ లిఫ్టర్ సుబ్రతోపాల్ మాదకద్రవ్యాలను వాడినట్లు వైద్యపరీక్షల్లో రుజువైందని కామన్వెల్త్ క్రీడల వైద్యసంఘం ప్రకటించింది.

పాల్ మాదకద్రవ్యాలను వాడినట్లు అదివారంనాడే వెల్లడైనా వైద్య పరీక్షలు పూర్తికానందున వైద్యసంఘం ఈ విషయాన్ని నిర్ధారించలేదు.

అయితే మొదటి పరీక్ష(ఎ)లో ఈ విషయం నిర్ధారితమైనా 'బి' పరీక్షలో తేలేవరకూ వైద్యసంఘం ఈ విషయంపై ప్రకటనచేసే వీలులేదు. ఏ క్రీడాకారుడైనా మాదకద్రవ్యాలను వాడాడన్న విషయాన్ని అధికారికంగా ప్రకటించేహక్కు వైద్యసంఘానికి మాత్రమే ఉంది. మొదటి పరీక్షలో పాల్ అనబాలిక్ స్టీరాయిడ్‌ను వాడినట్టు రుజువవటంతో 'బి' పరీక్షలో కూడా ఇదే విషయం నిర్ధారితమవుతుందని వైద్యసంఘం ప్రతినిధి ఒకరు తెలిపారు.

కాగా పాల్‌కు తన బృందం సభ్యులే ఎవరో మూడురోజులక్రితం కొన్నిమందువల్సను ఇచ్చినట్లు కొంతమంది భారతబృందసభ్యులు వెల్లడించారు. సుబ్రతో పాల్‌ను వెంటనే భారతదేశం పంపించే ఏర్పాట్లు జరుగుతున్నట్టు కూడా వారు చెప్పారు.

తూర్పు రైల్వేల ఉద్యోగి అయిన సుబ్రతో పాల్ 1987 దక్షిణాసియా సమాఖ్య క్రీడల్లోనూ, 1988 కామన్‌వెల్త్ క్రీడల్లోనూ స్వర్ణపతకాలను సాధించాడు.

ఇదివరకు 1986 ఆసియా క్రీడల్లో కూడా నాయుడు అనే భారత వెయిట్‌లిఫ్టర్ మాదకద్రవ్యాలను వాడినట్టు వైద్యపరీక్షల్లో రుజువైంది.

పంచాయతీల అభివృద్ధికి పలుపథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29:

రాష్ట్రంలో గ్రామపంచాయతీల అభివృద్ధికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న పథకాలను పూర్తి చేయడంతోపాటు ముమ్మరంగా పలు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ ఆర్.చెంగారెడ్డి తెలిపారు.

సోమవారం సచివాలయంలో ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలు, పారిశుధ్యం, రోడ్ల నిర్మాణం నిర్వహణ, మైనర్ ఇరిగేషన్ పథకాలు, పాఠశాలల తరగతి గదుల నిర్మాణ పథకాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ సంవత్సరం 2,500 మంచినీటి ఎద్దడి గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించామని, గత డిసెంబర్ నాటికి 1,110 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో మొత్తం 22,860 రెవెన్యూ గ్రామాలు మంచినీటి ఎద్దడి గ్రామాలుగా గుర్తించామని, వాటిలో 15,169 గ్రామాలకు గత సంవత్సరం మార్చినాటికి నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.

మంచినీటి ఎద్దడి గ్రామాలకు మంచి నీటి పథకాలకు 26 కోట్ల రూపాయలు, కనీసఅవసరాల పథకం క్రింద మరో 20 కోట్ల రూపాయలు గ్రామీణ మంచినీటి పథకం క్రింద నిధులు కేటాయించామని, వచ్చే ప్రణాళికాంతానికి ఈ పథకాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు.

పంచాయతీరాజ్ సంస్థలలో అన్ని పథకాలు ఒకేసారి అమలు జరిపే బదులు ఒక పథకం పూర్తి అయిన తరువాత మరొక పథకాన్ని చేపట్టవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకాలను చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకురావడంలేదని, ఈ పథకాలను గ్రామస్థాయి కమిటీలు కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

కొన్ని గ్రామాలను కలిపి నీటివనరులు ఉన్న ప్రదేశంనుంచి మంచినీటిని సరఫరాచేసే సమగ్ర రక్షిత మంచినీటి పథకాలను పరిశీలించవలసిందిగా సూపరింటెండింగ్ ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశామని, ఇటువంటి పథకాలు నెదర్లాండు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ప్రకాశం జిల్లా దర్శి, మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్, మెదక్ జిల్లాలోని కొన్ని గ్రామాలలో అమలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా పథకాలను పటిష్టంగా అమలు జరపడానికి ప్రస్తుతం భాగీగా వున్న 500 జూనియర్ ఇంజనీర్ల పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

పంచాయితీరాజ్ శాఖలో 6 వేల పాత పథకాలను పూర్తిచేయడానికి ఈ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో మార్పులు కూడా తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు.

గ్రామీణ అభివృద్ధి పథకాలకు సంబంధించి గతఆరేళ్ళలో ప్రగతి అంతగాలేదని, అందువల్ల పథకం వారీగా నిధులను కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో గ్రామీణప్రాంతాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ సంవత్సరాంతానికి పలు మరుగుదొడ్లను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

ఈ పథకంక్రింద ఈ సంవత్సరం మార్చినాటికి 3 కోట్ల 10 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

యూనిసెఫ్ సంస్థ ఆర్థికసహాయంతో ప్రతిమరుగుదొడ్డికి 1400 రూపాయలను రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు.

జిల్లా ప్రజాపరిషత్తుల ఆధ్వర్యంలో 47 వేల కిలోమీటర్ల రూపాదారులను నిర్వహిస్తున్నామని, వీటి నిర్వహణకు 19 కోట్ల 50 లక్షల రూపాయలను కేటాయించామని మంత్రి తెలిపారు.

ఈ రూపాదారుల నిర్వహణకు 680 కోట్ల రూపాయలవ్యయం అవుతుందని ఆయన వివరించారు.

ప్రభుత్వం పంచాయితీలలోగల రోడ్ల నిర్వహణకు ప్రస్తుతం ఇస్తున్న నిధులతోపాటు రాష్ట్ర ప్రణాళిక క్రింద, కనీస అవసరాల పథకం క్రింద 500 లక్షల రూపాయలను కేటాయించినట్లు, ఈ సంవత్సరం మార్చి నెలాఖరులోపుగా ఈ నిధులను రోడ్ల నిర్వహణకు ఖర్చుచేయవలసిందిగా సూపరింటెండింగ్ ఇంజనీర్లకు ఆదేశాలు జారీచేశామని మంత్రి తెలి

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్రపతితో హోం మంత్రి భేటీ

న్యూఢిల్లీ, జనవరి 29:

దేశంలోని శాంతిభద్రతల పరిస్థితిపై ప్రత్యేకించి జమ్ము-కాశ్మీర్, పంజాబ్ పరిస్థితులపై కేంద్ర హోం మంత్రి ముఫ్తీ మహమ్మద్ సయ్యద్ రాష్ట్రపతిని కలుసుకుని వివరణ ఇచ్చారు.

వివిధ రాష్ట్రాలకు గవర్నర్ల నియామకవిషయం కూడా ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్టు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు గవర్నర్ నియమించటంపై శ్రీ సయ్యద్ బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసుతో జరిపిన సంభాషణలను కూడా శ్రీ సయ్యద్ రాష్ట్రపతికి వివరించారు.

ఇంటిపోరు తట్టుకోలేకే పక్కవాణ్ణిగిల్లిన పాక్

న్యూఢిల్లీ, జనవరి 29:

పాకిస్తాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షపార్టీలు కొనసాగిస్తున్న ప్రచారాన్ని ఎదుర్కోవటానికి అధికార పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పి.పి.పి.) దేశంలో భారతవ్యతిరేక భావాలను రేకెత్తిస్తోంది.

అధికారపార్టీ వైఫల్యాలను, ప్రభుత్వంలో అవినీతిని బయటపెడుతూ దేశవ్యాప్తంగా ప్రతిపక్షపార్టీలు బహిరంగసభలు నిర్వహిస్తూంటే వీటిని సమర్థవంతంగా ఎదుర్కొనటానికి అధికారపార్టీ నాయకులు భారతదేశవ్యతిరేక ప్రకటనలు చేస్తున్నారు. ఈ ఏడాది మార్చిలో జాతీయఅసెంబ్లీలో ప్రధాని బేనజీర్ అవిశ్వాసతీర్మానాన్ని ఎదుర్కోవలసి ఉండటం, ఆక్రమిత కాశ్మీర్‌లో మే 21న ఎన్నికలు జరగబోతుండటంతో అధికారపార్టీ ప్రతిపక్ష విమర్శలను తట్టుకునేందుకు ప్రజలదృష్టిని మళ్లించే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా కాశ్మీర్‌కు సంబంధించి భారత్ వ్యతిరేక ప్రకటనలు చేయటానికి ఎలక్ట్రానిక్ మీడియాను కూడా అధికారపార్టీ పూర్తిగా ఉపయోగించుకుంటోంది.

కాశ్మీర్ ప్రాంతప్రజలను రక్షించటానికి

(మిగతా 2 వ పేజీలో)

బోఫోర్స్ 'స్టే' విచారణ వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 29:

బోఫోర్స్ తుపాకుల వివాదంపై సి.బి.ఐ. దర్యాప్తును నిలుపుచేయాలని కోరుతూ దాఖలైన రిట్‌పిటిషన్ విచారణను ఢిల్లీ హైకోర్టు ఫిబ్రవరి 9కి వాయిదా వేసింది.

ఆరోపణల విషయంలో మరికొన్ని వివరాలను అందించడానికి వీలుగా పిటిషనర్లు కోరినమేరకు చీఫ్‌జస్టిస్ ఆర్.ఎన్. పైస్, జస్టిస్ పి.ఎన్.నాగ్ విచారణను ఫిబ్రవరి 9కి వాయిదా వేశారు.

దర్యాప్తు జరుగుతూంటే సాధారణంగా న్యాయస్థానాలు జోక్యంచేసుకోవని న్యాయమూర్తులు విచారణ సమయంలో వ్యాఖ్యానించారు. దాఖలైన పిటిషన్‌లో ఏ విషయమూ బయటపడటం లేదని న్యాయమూర్తి శ్రీ నాగ్ అన్నారు.

ఎర్రగడ్డలో ఆయుర్వేదానికి ఆస్పత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29:

ఆయుర్వేద కళాశాల విద్యార్థులు ఈ నెల 22వ తేదీనుంచి చేస్తున్న సమ్మెను విరమించారు.

రోడ్లు భవనాలు, వైద్యశాఖల మంత్రి శ్రీ ఎన్.శ్రీనివాసులరెడ్డి సమక్షంలో సోమవారంనాడు ఆయుర్వేద విద్యార్థుల సమ్మె కార్యాచరణసంఘం ప్రతినిధులు ఈ విషయం ప్రకటించారు. ఆయుర్వేద విద్యార్థులకోసం కొత్తగా 20 లక్షల వ్యయంతో ఎర్రగడ్డలో ఆయుర్వేద కళాశాల పక్కనే బోధనాఆస్పత్రిని నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

సమ్మెవిరమణ

ఈ నిర్ణయం దరిమిలా విద్యార్థులు సమ్మెవిరమణకు నిర్ణయం తీసుకున్నారని కార్యాచరణకమిటీ సలహాదారు శ్రీ వి.రమేశ్ విలేఖరులకు తెలిపారు.

ఇటీవల అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆయుర్వేద విద్యార్థులకు యునానీ విద్యార్థులకు మధ్య సంఘర్షణ జరిగిందని దానిపై విద్యార్థులు సమ్మె ప్రారంభించారని మంత్రి చెప్పారు.

యునానీ కళాశాల ఆవరణలోనే ప్రస్తుతం ఆయుర్వేద విద్యార్థులకు బోధనకు ఆస్పత్రిఉందని ఇక్కడ పనితీసరిపోదని ఎర్రగడ్డలోని తమ కాళాశాలపక్కనే ఆస్పత్రి నిర్మించాలని విద్యార్థులు చాలాకాలంగా కోరుతున్నారని ఆయన చెప్పారు.

ఎర్రగడ్డలో ఆస్పత్రిని నిర్మించేందుకు వెంటనే పనులు ప్రారంభమవుతాయని ఇందుకు సంబంధించి మార్చిలో బడ్జెట్ ఆమోదం ఇస్తామని శ్రీ శ్రీనివాసులరెడ్డి చెప్పారు. యునానీ, ఆయుర్వేద విద్యార్థులకు మధ్య జరిగిన సంఘటనలకు సంబంధించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు.

'దేశం' చైర్మన్ ఎన్నిక చెల్లదు

ఆదోని, జనవరి 29(నవవార్త):

కర్నూలు జిల్లా ఆదోని మునిసిపల్ చైర్మన్ శ్రీ టి.దేవదాస్ ఎన్నిక చెల్లదంటూ ఆదోని సబ్‌జడ్జి శ్రీ అశోక్ బాబు నేడు తీర్పు ఇచ్చారు.

ఆదోని మున్సిపల్ చైర్మన్ పదవి షెడ్యూల్డు కులాలకు రిజర్వు అయిందనీ, ఆపదవికి ఎం.పికయిన శ్రీ టి.దేవదాస్ షెడ్యూల్డుకులానికి చెందిన వాడు కాదనీ పేర్కొంటూ కోర్టులో ఒక కేసు దాఖలయింది.

ఆదోని పట్టణయువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవశెట్టి ప్రకాష్ ఈ కేసు దాఖలుచేశారు. పిటిషనర్ తరపున శ్రీ పి.శ్రీనివాసమూర్తి శ్రీ పి. ఆనంద తీర్థ, శ్రీ దేవదాస్ తరపున శ్రీ నరసింహులు వాదించారు. శ్రీ టి. దేవదాస్ తెలుగుదేశం పార్టికి చెందినవారు.

'పద్మభూషణ్'కు చక్రవర్తి తిరస్కారం

న్యూఢిల్లీ, జనవరి 29:

ప్రముఖ జర్నలిస్టు శ్రీ నిఖిల్‌చక్రవర్తి "పద్మభూషణ్" అవార్డును స్వీకరించడానికి తిరస్కరించారు.

అవార్డులు స్వీకరించడం తన "వ్యక్తిగత సిద్ధాంతాల"కు విరుద్ధమని ఆయన అన్నారు.

రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్‌కు యీ నెల 27న వ్రాసిన లేఖలో యీ అవార్డును తనకు ప్రకటించిన విషయం తాను విదేశాల నుంచి తిరిగివచ్చిన తరువాత తెలిసిందని పేర్కొన్నారు. శ్రీ చక్రవర్తి "మెయిన్‌స్ట్రీమ్" పత్రిక సంపాదకునిగా వున్నారు. ఈ అవార్డు ప్రకటన తనకు విస్మయాన్ని కలిగించిందని ఆయన అన్నారు.

"పద్మభూషణ్" అవార్డును అంగీకరించడానికి తనకు రెండు అభ్యంతరాలున్నాయని శ్రీ చక్రవర్తి అన్నారు. "ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో యిలాటి వార్షిక అవార్డులప్రకటన తగదని" వాదించిన వారిలో తానుకూడా ఒకడినని, పైగా యిటీవలికాలంలో యీ అవార్డులకు "సంకుచితపార్టీ ప్రాతిపదిక"లు ఏర్పడ్డాయని ఆయన అన్నారు.

అమెరికాలో ఆపరేషన్ 'మిస్టరీ'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29:

శ్రీ ఎన్టీరామారావు అమెరికాలో గుండె ఆపరేషన్ చేయించుకోవడం అనేది పెద్ద మిస్టరీఅని మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్లభాస్కరరావు అన్నారు.

మల్లెలబాబ్జి ఆత్మహత్యకుదారితీసిన సంఘటనలగురించి జస్టిస్ శ్రీరాములు కమీషన్‌ముందు సోమవారం సాక్ష్యమిస్తు నిజంగా గుండె ఆపరేషన్ జరిగివుంటే కనీసం రెండు నెలలైనా విశ్రాంతి తీసుకోవాల్సివుంటుందని ఆయన అన్నారు.

అయితే శ్రీ ఎన్.టి.రామారావు ఆపరేషన్ అయిన 15వ రోజు నుంచే రాష్ట్రం నలుమూలల పర్యటించి అనేక సభల్లో ప్రసంగించారని తెలిపారు. అంతే కాకుండా ఆపరేషన్ అయిన తెల్లవారే శ్రీ ఎన్.టి.ఆర్‌తో తాను టెలిఫోనులో సంభాషించినప్పుడు ఏమీజరగనట్టు మాట్లాడారు.

నాదెండ్ల సాక్ష్యం

టైపాస్ సర్జరిచేసే ముందు యాంజోగ్రఫీ అనే పరీక్ష చేస్తారు. యాంజోగ్రఫీ తొడమీద బెజ్జంవేసి ఒక పైరుదూర్చి గుండెపనిచేసే విధానాన్ని ఫోటోలు తీస్తారు. గుండె సరిగాపనిచేస్తే ఆపరేషన్ చేయరని ఆయన తెలిపారు. ప్రజల సానుభూతి పొందేందుకు తొడమీదగాయం చూపించి వుంటారని శ్రీ నాదెండ్లభాస్కరరావు అన్నారు.

మల్లెలబాబ్జి కేసు సంఘటనపై శ్రీ నాదెండ్ల సాక్ష్యంచెబుతూ శ్రీ ఎన్.టి.ఆర్ అమెరికా వెళ్లేందుకు మూడు

(మిగతా 2 వ పేజీలో)

అత్యాచారాలలో మాఅగ్రస్థానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29:

దేశంలోని రాష్ట్రాల పేర్ల క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముందుండటమేకాకుండా, స్త్రీలపై అత్యాచారాలు జరగడంలోకూడా దేశంలో ముందుందని, రాష్ట్రంలో వరకట్నం చావులేని రోజు సంవత్సరంలో ఒకటికూడా వుండదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య పేర్కొన్నారు.

నగరంలో ఇందిరాప్రియదర్శిని హాలులో రాష్ట్ర మహిళా సంక్షేమసంఘం సోమవారం ఏర్పాటుచేసిన '8వ అఖిలభారత మహిళాసమావేశం'ను ప్రారంభించిన అనంతరం శ్రీ రోశయ్య మాట్లాడారు.

అన్ని రంగాలలోను, ముఖ్యంగా శాస్త్రీయంగా ఎంతో అభివృద్ధి చెందాలని అనుకుంటామని, కాని నిజానికి 20వ శతాబ్దంలోనే రాజస్థాన్‌లో ఒకసతీసహగమనం జరిగిన విషయం గుర్తుంచుకోవాలని మంత్రి గుర్తు చేశారు.

కేవలం ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకున్నంత మాత్రాన స్త్రీలపై అత్యాచారాలు నిర్మూలించబడవని, మహిళా సంస్థలు, స్వచ్ఛందసంస్థలు వ్యక్తుల్లో సామాజిక స్పృహ కల్పించడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు.

1982నుంచి 88 వరకు రాష్ట్రంలో స్త్రీలపై అత్యాచారాలు గణనీయంగా పెరిగాయని ఆయన అన్నారు. 1982లో మహిళలపై అత్యాచారం జరిగిన కేసులు 220 నమోదుకాగా, 83లో 335 అంటే దాదాపు రాష్ట్రంలో రోజుకోమహిళ వరకట్నపు అగ్నికి ఆహుతి అయ్యిందని ఆయన అన్నారు. అదే విధంగా 1987లో 495 మంది, 1988లో 688 మంది మహిళలు అత్యాచారాలకు, వరకట్నపు చావులకు గురైనట్లు కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు.

ఇవి కేవలం ప్రభుత్వ లెక్కల్లో లభించిన అంకెలు మాత్రమేనని, సమాజానికి భయపడి అవమానంతో కుళ్ళిపోతూ అత్యాచారానికి గురై ప్రభుత్వ లెక్కల్లోకి రాని దీనమహిళలు మరెంతోమంది వున్నారని మంత్రి అన్నారు. ఈనాడు నిర్మిస్తున్న సినిమాల తీరు మహాఘోరంగా వుందని, జుగుప్సను కలిగించే విధంగా వాల్‌పోస్టర్లు రోడ్లమీద దర్శనమిస్తాయని మంత్రి విమర్శించారు. వాటిని చిత్తశుద్ధితో అందరంకలిసి వ్యతిరేకించాల్సిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు.

'ప్రతిఅత్త ఒకనాడు ఒకరికి కోడలే..' అన్న విషయం ప్రతిమహిళ గుర్తించుకోవాలని, అలాంటి పరిస్థితిలో వరకట్నపు చావులు తగ్గుతాయని, పురుషాహంకారాన్నికూడా తగ్గించవచ్చని మంత్రి మహిళలకు ఉద్బోధించారు. మహిళాసంఘం సమర్పించిన మెమోరాండంను పరిశీలించి సాధ్యమైనంతవరకు అమలుచేయడానికి ప్రయత్నిస్తామని మంత్రి వాగ్దానం చేశారు.

ప్రతిజిల్లా కేంద్రంలో ఒకప్రత్యేక మహిళాకళాశాలను ఏర్పాటుచేయాలని, మహిళాకళాశాలల్లో మహిళా ఉపాధ్యాయులనే నియమించాలని, మహిళాసమస్యల్ని పరిశీలించడానికి ప్రత్యేకమైన డైరెక్టరేట్‌ను నెలకొల్పాలని తదితర 22 డిమాండ్లతో వారు మంత్రికి మెమోరాండం సమర్పించారు.

ఇంకా ఈ సమావేశంలో శ్రీమతి తారాబాయి, శ్రీమతి రెగో, శ్రీమతి సమీనా షౌకత్, శ్రీమతి ఖాద్రిబేగం రజ్వీ, శ్రీ జలీల్ పాషా, డా. జగదీష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీబస్సుల సంఖ్య పెంపుకు రు.680 కోట్లు

విశాఖపట్టణం, జనవరి 29:

1990-91లో బస్సులసంఖ్యను పెంచడానికి రాష్ట్రరోడ్డురవాణాసంస్థ (ఆర్.టి.సి) రు.680 కోట్లు కేటాయించింది.

సంస్థ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పొన్.జె.దొర నేడిక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, కేటాయింపుకు అవసరమయిన నిధులలో కొంతభాగాన్ని భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు (ఐ.డి.బి.ఐ), జీవితబీమా సంస్థలు భరిస్తాయని చెప్పారు.

1989లో ప్రయాణీకుల రద్దీ బాగాపెరిగినప్పటికీ, ఆ ఏడాది నష్టాలుకూడా బాగానే వచ్చాయనీ గత నెలఖరువరకు మొత్తం రు.15.6 కోట్లు నష్టాలను సంస్థ ఎదుర్కొన్నదని ఆయన వివరించారు.

రాష్ట్రంలో బస్సులసంఖ్య పెంచడానికి ప్రపంచబ్యాంకు సహాయంకోరుతూ రూపొందించిన ఒక ప్రత్యేక నివేదికను కేంద్రప్రభుత్వానికి అందజేసినట్లు శ్రీ దొర ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

ప్రైవేటుబ్యాంకులన్నీ జాతీయంచేయాలి

హైదరాబాద్, జనవరి 29:

ప్రస్తుతమున్న ప్రైవేటు బ్యాంకులన్నింటిని జాతీయం చేయాలని బ్యాంకు ఉద్యోగుల జాతీయ సమాఖ్య(ఎన్‌సిబిఇ) ఆర్థికమంత్రి ప్రొఫెసర్ మధుదండావతేకు విజ్ఞప్తి చేసింది.

సంస్థ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పొన్.జె.దొర నేడిక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, కేటాయింపుకు అవసరమయిన నిధులలో కొంతభాగాన్ని భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు (ఐ.డి.బి.ఐ), జీవితబీమా సంస్థలు భరిస్తాయని చెప్పారు.

1989లో ప్రయాణీకుల రద్దీ బాగాపెరిగినప్పటికీ, ఆ ఏడాది నష్టాలుకూడా బాగానే వచ్చాయనీ గత నెలఖరువరకు మొత్తం రు.15.6 కోట్లు నష్టాలను సంస్థ ఎదుర్కొన్నదని ఆయన వివరించారు.

రాష్ట్రంలో బస్సులసంఖ్య పెంచడానికి ప్రపంచబ్యాంకు సహాయంకోరుతూ రూపొందించిన ఒక ప్రత్యేక నివేదికను కేంద్రప్రభుత్వానికి అందజేసినట్లు శ్రీ దొర ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

కోరింది. అమాయక ఖాతాదారులను మోసంచేయడంతో చిట్‌ఫండ్ కంపెనీలు రకరకాల వేషాలు వేస్తున్నాయి.

ఈ కారణాలదృష్ట్యా జాతీయ బ్యాంకులను పునర్వ్యవస్థీకరించి, కొన్ని సమర్థవంతమైన శాఖలుగా విభజించాలని సమాఖ్య కోరింది. దీనిద్వారా వివిధ బ్యాంకుశాఖలమధ్య అనవసరపోటీ ఉండదని, ఒకేవిషయాన్ని పేర్చేరు బ్యాంకులు చేయడంవల్ల కలిగే వృధా తప్పుతుందని అని సమాఖ్య పేర్కొంది.

బ్యాంకింగ్, రుణపథకాలు దీర్ఘకాలికంగా ఉండాలని సమాఖ్య సూచించింది. పరిశ్రమల ఆధునీకరణ, వనరుల బదిలీకరణ, బ్యాంకింగ్ కార్యకలాపాల విస్తరణ, తదితర అంశాలతో దీర్ఘకాలిక "జాతీయ బ్యాంకింగ్ పథకం" ఏర్పాటు చేయాలి. పేదలకు, బలహీనవర్గాల రుణ సదుపాయం అందే అంశానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి, పంచవర్ష ప్రణాళికతోపాటు బ్యాంకింగ్ పథకాలు ఏర్పాటుచేయాలి అని సమాఖ్య కోరింది.

దేశంలో బ్యాంకులకు విదేశీబ్యాంకుల బెడద తీవ్రంగా ఉంది. దేశంలో బ్యాంకుల లాభాలలో 40 శాతం లాభాలు విదేశీబ్యాంకులకే చేరుతున్నాయి. విదేశీబ్యాంకుల కార్యకలాపాలను జాతీయ బ్యాంకింగ్ పథకం క్రిందకి తేవాలి అని బ్యాంక్ ఉద్యోగుల జాతీయసమాఖ్య కోరింది.

"కష్టమర్ సేవల" క్రింద బ్యాంకు కార్యకలాపాలలో పైపైమెరుగులు చేస్తున్నారని సమాఖ్య ఆరోపించింది. దీనిపై తమసూచనలను పరిశీలించేందుకు తమతో చర్చలు జరపాలని సమాఖ్య కోరింది. జాతీయ ఆర్థిక విధానాలతో బ్యాంకింగ్ కీలకవ్యవస్థ. ఇటువంటి కీలక పరిశ్రమలు ప్రణాళికల రచనలలో, ప్రధాన నిర్ణయాలలో ఉద్యోగులకు ప్రాతినిధ్యం ఉండాలని సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనరసయ్య అర్థికమంత్రికి సమర్పించిన మెమోరాండంలో పేర్కొన్నారు.

దీనికిగాను ప్రభుత్వం, రిజర్వ్‌బ్యాంక్ యాజమాన్యం, కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించే "త్రిపక్ష వేదిక" ఏర్పాటుచేయాలని సమాఖ్య కోరింది.

ఎన్‌సిబిఇ సూచన

ఢిల్లీముఠాతగాదాల్లో ఒకరి మృతి

న్యూఢిల్లీ

వారిఅసలుభయంఇదీ!

మాస్కో, జనవరి 29: సోవియట్ నాయకుడు మిఖాయిల్ గోర్బచేవ్ రష్యాలో చెలరేగుతున్న ఉద్యమాల వత్తిడులకు తట్టుకోగలడా అని ఆందోళన వ్యక్తపరుస్తున్న పాశ్చాత్యదేశాల అసలు భయం గోర్బచేవ్ సంస్కరణల విధానం ఎక్కడ విజయవంతమవుతుందోననేదేనని సోవియట్ విదేశాంగ మంత్రి ఎడ్వర్డ్ షెవర్డ్నాజే అన్నారు.

అసోసియేటెడ్ ప్రెస్ కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ షెవర్డ్నాజే గోర్బచేవ్ సాగిస్తున్న మార్పులవల్ల కొన్ని వర్గాలు అసంతృప్తి ప్రకటిస్తున్నాయన్న విషయాన్ని ఒప్పుకున్నారు. ప్రస్తుతం దేశం పెద్దపెద్ద సమస్యలను ఎదుర్కొంటున్నా, సామాజిక, ఆర్థిక, జాతి విద్వేషాల వత్తిడులను ఎదుర్కొంటున్నా, గోర్బచేవ్‌కు దేశ రాజకీయ నాయకులకు మెజారిటీ, రష్యా ప్రజల మద్దతు ఉందని ఆయన చెల్లడించారు. గోర్బచేవ్‌ను వ్యతిరేకిస్తున్నవారు ఏమంత పెద్ద సంఖ్యలో లేరని గోర్బచేవ్ అభిమాని, సన్నిహితుడైన షెవర్డ్నాజే అన్నారు.

దేశంలోని ఆర్థిక పరిస్థితులపై వ్యాఖ్యానిస్తూ, ఈ పరిస్థితులేవి విషయించలేదని దేశంలో వనరులు విస్తృతంగా ఉన్నాయని వాటిని సమీకరించి సరిగా ఉపయోగించుకోవటమే పెరిస్త్రోయికా ఉద్దేశమని అన్నారు.

రానున్నపార్టీ సమావేశంలో గోర్బచేవ్‌కు చుక్కెదురు?

వచ్చేనెల ఐదున మాస్కోలో జరగనున్న పార్టీ కేంద్ర సంఘం సమావేశంలో గోర్బచేవ్ నాయకత్వానికి పార్టీలోని అతివాదులు ఎదురు చెప్పొచ్చని కమ్యూనిస్టుపార్టీ వర్గాలు తెలిపాయి.

దేశ పరిపాలనా అధికారంపై పార్టీదున్న రాజ్యాంగ పరమైన గుత్తాధిపత్యాన్ని, కొన్ని దశాబ్దాలుగా పార్టీ కొనసాగిస్తున్న ఏకపక్ష కమ్యూనిస్టుపాలనకు పార్టీ క్షమాపణ చెప్పాలని, ఈ సమావేశంలో కొంతమంది డిమాండ్ చేయబోతున్నారు. ఈ మేరకు అభ్యుదయ విభాగం అన్న పేరుతో కొంతమంది ఒక వర్గాన్ని కూడా ప్రారంభించారు.

ఈ రెండు వర్గాలకు ఎంత మద్దతు లభిస్తుందో కాని గోర్బచేవ్ అనుసరిస్తూ వస్తున్న తటస్థవైఖరిపై ఈ సమావేశంలో వత్తిడులు ఎక్కువే కావచ్చని భావిస్తున్నారు.

సోవియట్ ప్రాంతాలలో తలెత్తిన స్వాతంత్ర ఉద్యమాలపై వ్యాఖ్యానిస్తూ షెవర్డ్నాజే, ఈ ప్రాంతాలు స్వేచ్ఛను పొందటం వల్ల అవి రక్షణ, రాజకీయ, ఆర్థిక సమస్యలనెదుర్కోవటమే కాకుండా ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థను కూడా విఘ్నం చేయగలదని అన్నారు. దేశంలోని జాతి విద్వేష ఉద్యమాలు సున్నితమైనవి కాబట్టి ఇందులో విదేశీ జోక్యం అనవసరమని ఆయన అన్నారు.

ప్రాణరక్షణకేసైనికజోక్యం

అజర్‌బైజాన్, ఆర్మీనియాలలో చెలరేగిన జాతి విద్వేషాలు అంతర్యుద్ధానికి దారితీస్తాయన్న భయంతో, ప్రజల ప్రాణాలను కాపాడటంకోసం సైన్యాన్ని తరలించామని షెవర్డ్నాజే తెలిపారు. అయితే సైనిక బలాన్ని ఉపయోగించాల్సిన తమ సిద్ధాంతం కాదని అక్కడ పరిస్థితులు చక్కబడిన వెంటనే సైన్యాన్ని ఉపసంహరించుకుంటామని ఆయన తెలిపారు.

సైనిక జోక్య విషయాన్ని అమెరికాకు తెలియజేశారా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇక్కడ జరుగుతున్న ప్రతి విషయం బహిరంగమవుతోంది కాబట్టి ఆ అవసరం లేదని ఆయన సమాధానమిచ్చారు. అయితే ఈ ప్రదేశాలకు విదేశీ పాత్రికేయులను అనుమతించటంలేదు. ఈ ప్రాంత వార్తలకోసం సోవియట్ వార్తా సంస్థలపై, ఇతర టెలిఫోన్ సమాచారంపై ఆధారపడాల్సి వస్తోంది.

ఈ జూన్‌లో జరగనున్న గోర్బచేవ్, బుష్‌ల శిఖరాగ్ర సమావేశం అతి ముఖ్యమైన విషయమని అంటూ షెవర్డ్నాజే, తాను అమెరికా విదేశాంగ మంత్రి జేమ్స్ బేకర్‌తో జరిపే చర్చలలో అణ్వాయుధాల ఒప్పందం ఒక కొలిక్కి రాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

గోర్బచేవ్, అడుగుజాడల్లో షెవర్డ్నాజే

జార్జియా కమ్యూనిస్ట్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్న షెవర్డ్నాజేను 1985లో ఆండ్రోయ్ గ్రోమ్యికో స్థానంలో విదేశాంగ మంత్రిగా గోర్బచేవ్ నియమించారు. గతవారంతో అరవై రెండేళ్లు నిండిన షెవర్డ్నాజే, మూడు దశాబ్దాల గ్రోమ్యికో స్థబ్ద విదేశీ విధానాలకు కొత్తరూపం కల్పించాడు. మానవతా విలువలను గౌరవిస్తూ నిరాయుధీకరణ, అంతర్జాతీయ సహకారాల ద్వారా ప్రపంచ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్న గోర్బచేవ్ ఆలోచనల పంథానే షెవర్డ్నాజేకూడా అనుసరిస్తున్నాడు.

"ప్రేమ" చిత్రం కొనుగోలుకు చైనాఆసక్తి

హైదరాబాద్, జనవరి 29: రాజేశ్వరి ఫిలిమ్స్ బ్యానరుపై నిర్మించిన "ప్రేమ" చిత్రం కొనుగోలుకు చైనా ఆసక్తి చూపింది. ఈ చిత్రం కలకత్తా ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. చైనా ఫిలిం ఎగుమతి దిగుమతి సంస్థ ప్రతినిధులు చూసి మెచ్చుకున్నారు. ఈ సంస్థ ఆసియా విభాగం అధికారి శ్రీ లు-యంగ్‌మింగ్ రాజేశ్వరి ఫిలిమ్స్‌కు వ్రాసిన లేఖలో ఆంగ్లలోకి అనువదించబడిన డైలాగ్సుసహా ఒక తాజా విహెచ్.ఎన్.టి.వి ఎన్.ఎఫ్.డి.సి. బొంబాయి చిరునామాకు పంపవలసిందిగా సూచించారు. సెన్సార్‌బోర్డ్ ఆమోదం లభిస్తే తదుపరి చర్య గైకొనగలమని తెలిపారు.

పాత్రికేయుడు బహుగుణ మృతి

న్యూఢిల్లీ, జనవరి 29: ప్రముఖ పాత్రికేయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ రాంప్రసాద్ బహుగుణ దీర్ఘకాల అనారోగ్యంతో సోమవారం ఉదయం మరణించారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

కిడ్నీ క్యాన్సర్‌తో చనిపోయిన ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు శ్రీ చంద్రభానుగుప్త, శ్రీ హెచ్.ఎన్.బహుగుణకు ఆయన సమకాలికులు. గద్వాల్ అవిభాజ్య కాంగ్రెస్ పార్టీకి ఆయన కార్యదర్శిగా ఉన్నారు. చమోలి జిల్లాలోని నంద్‌ప్రయాగ్ నుండి 'దేవ్‌భూమి' అనే పత్రికను ఆయన 1953 నుండి నడుపుతున్నారు.

30నుంచిగాంధి విజ్ఞాన పరిషత్తు కార్యక్రమాలు

హైదరాబాదు, జనవరి 29: గాంధి విజ్ఞాన పరిషత్ వారు జనవరి 30నుంచి మహాత్ముని సిద్ధాంతాల విస్తృత ప్రచారానికి కార్యక్రమం నిర్వహిస్తారు. గాంధీజీ ఆశయాలపై పాఠశాలల్లో, కళాశాలల్లో అధ్యయన గోష్ఠి, ప్రసంగాలు, చర్చాతరగతులు నిర్వహిస్తారు. ముందు జంట నగరాలలో ప్రారంభించి క్రమంగా యితర పట్టణాలు పల్లెలలో నిర్వహించాలని నిశ్చయించారు. ఈ సంస్థ కార్యాలయం న్యూ నల్లకుంటలో ఉన్నది.

30 వతేదీన నారాయణగూడా లోని మాడపాటి హనుమంతరావు హైస్కూలులో కార్యక్రమం ప్రారంభం కాగలదని శ్రీమతి పి.ఎ. అరుణాదేవి తెలియజేశారు.

జూనియర్ లెక్చరర్ల సంఘం సమావేశం

హైదరాబాదు,జనవరి 29: ఎయిడెడ్ జూనియరు కళాశాలల లెక్చరర్ల సంఘం ప్రదమరాష్ట్రస్థాయి సమావేశం జనవరి 24 న జరిగింది. శ్రీమతి సరళ, సుబ్బలక్ష్మి ప్రార్థన చేశారు. సంఘాధ్యక్షులు శ్రీ దీక్షితులు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. లక్ష్మారెడ్డి అతిథులను పరిచయం చేశారు. శాసన సభ్యుడు శ్రీ అలపాటి ధర్మారావు సభను ప్రారంభిస్తూ సంఘసభ్యులకు సర్వీసు విషయంలో తమ సహాయసహకారాలు ఎప్పుడూ వుంటాయని తెలిపారు. శ్రీ మహమూద్ అలీబేగ్, శ్రీ ధర్మారావును, ఇంటర్ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ కూడవరెడ్డికి సన్మానం సభ్యులిచ్చారు. అతిథులకు మెమెంటోలు యిచ్చారు.

శ్రీ రామకృష్ణారావు కృతజ్ఞతలు సమర్పించారు. శ్రీ ఎ. కూడవరెడ్డి ముగింపు ప్రసంగం చేస్తూ లెక్చరర్ల సమస్యలు తమకు తెలుసునని, త్వరలోనే పరిష్కారం చూస్తామని హామీనిచ్చారు. శ్రీ వరదరాజు ధన్యవాదాలర్పించారు.

తగినన్ని బస్సులులేకపోవడంతో నగరంలోని పారిశ్రామిక ప్రదర్శనకు వచ్చేసందర్శకులు పడేపాట్లకు నిదర్శనం ఈ చిత్రం.

వాళ్లఆటలుకాదుగానీ వండివార్చలేకఛస్తున్నాం

ఆక్‌లాండ్, జనవరి 29: ఇక్కడ జరుగుతున్న కామన్‌వెల్త్ క్రీడల మాటేమోకానీ ఇందులో పాల్గొనే క్రీడాకారులకు వండివార్చలేక వంట వాళ్ళు మాత్రం చాలా ఇబ్బంది పడుతున్నారు. 5వేల మంది అతిథులకు 14 రోజులపాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం ఏర్పాట్లు చూడాలంటే అంత సులభమేమీకాదు. పాశ్చాత్య, ఆసియా, ఆఫ్రికా, ముస్లిం, సిక్కు, హిందు, యూదుల అతిథులకు వారివారి సంప్రదాయాలకు అనుగుణంగా ఇప్పటివరకు 2,40,000 భోజనాలు వడ్డించారు.

అందరికీ ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వడ్డించడం పెద్ద సవాలు అని, అయినా ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని ఈ వ్యవహారాలను చూసే కెర్రీ గాట్కిన్స్ అన్నారు.

8 టన్నుల గొడ్డు మాంసం, 4 టన్నుల మేకమాంసం, ఒక టన్ను దుప్పి మాంసం, 7 టన్నుల కోడిమాంసం, 9 టన్నుల చేపలు, 30 టన్నుల కూరగాయలు, 1,38,000 కోడిగుడ్లు, 15 టన్నులకు పైగా పండ్లు ఖర్చవుతున్నాయి. 20 లక్షల అమెరికా డాలర్లు వీటి ఖర్చు.

60 మంది వంట సిబ్బంది, 350 డైనింగ్‌రూమ్ సిబ్బంది ఈ పనులలో తలమునకలైవున్నారు. క్రీడాకారులలో ఎవరు ఎప్పుడు వచ్చినా డిష్‌లలో ఆహారపదార్థాలు సోరూరిస్తూ ఆప్పిస్తాయి. తూర్పు జర్మనీ నుండి రెండు వంట యంత్రాలను దిగుమతి చేసుకున్నారు. 57 దేశాల ప్రతినిధులకు వంటలు సిద్ధంచేయడంలో గాట్కిన్స్ సిద్ధహస్తుడు. నైన్యం పనిచేస్తుండగా వంటలను త్వరగా అందించడంలో ఆయన శిక్షణ పొందారు.

ఎలిజబెత్-సెకండ్ రాణి గురువారం ప్రత్యేక అతిథిగా వచ్చి ఆతిథ్యం స్వీకరిస్తారు. అయితే ఆమెకు మిగతా క్రీడాకారులవలె ఆతిథ్యం ఇస్తారు. కానీ ప్రత్యేక ఏర్పాట్లు ఏమీ చేయకపోవచ్చని గాట్కిన్స్ చెప్పారు.

మహిళాధ్యయనానికి సహాయం

న్యూఢిల్లీ, జనవరి 29: విశ్వవిద్యాలయాలు-కళాశాలల్లో 1990 తరువాత కూడా మహిళా అధ్యయన కార్యక్రమాలకు సహాయం కొనసాగించడానికి నిర్ణయించినట్లు విశ్వవిద్యాలయాల మంజూరు సంఘం (యు.జి.సి) తెలిపింది. ప్రస్తుతం 21 విశ్వవిద్యాలయాలలో, అనేక కళాశాలల్లో మహిళా విషయాల అధ్యయన కేంద్రాలు వున్నాయి.

ఈ కేంద్రాలు పరిశోధన ప్రాజెక్టులు, పాఠ్యాంశాల అభివృద్ధి, శిక్షణవంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. విద్యా విషయకంగాను, సామాజికంగానూ కూడా యీ అధ్యయనాలు విశ్వవిద్యాలయ వ్యవస్థలో [illegible]

సమాజంలో మహిళా పాత్ర పాక్కుల పట్ల మారుతున్న దృక్పథి, విలువలు, జాతీయాభివృద్ధిలో మానవశక్తి వనరులుగా మహిళల సామర్థ్యాన్ని పెంపొందించి, వినియోగించుకోవడం, విశ్వవిద్యాలయ విద్యను మహిళాధ్యయనవిషయాలను వమోజన విద్యా కార్యక్రమాలతో అనుసంధానం చేయాలని యు.జి.సి. సూచించింది. వయోజన విద్యా కార్యక్రమాల అమలులో మహిళలకు ప్రాధాన్యం యివ్వాలని కూడా సలహాయిచ్చారు. స్వచ్ఛంద సేవాసంస్థలతో యీ కేంద్రాలు సంయుక్తంగా వ్యవహరించాలని యు.జి.సి.కోరింది. ఈ పథకం అమలును పర్యవేక్షించడంలో యు. జి.సి.కి సలహాలు యివ్వడానికి ఒక స్థాయీ సంఘాన్ని కూడా నియమించారు.

ప్రభాకరన్ సజీవుడే

మద్రాసు, జనవరి 29: లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్.టి.టి.ఇ.)చేలపిళ్లై ప్రభాకరన్ మరణించాడని శ్రీలంక ఈశాన్యరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వరదరాజ పెరుమాళ్ ప్రకటించగా స్థానిక తమిళ పత్రికా వార్తాసీయా అడవులలో ప్రభాకరన్‌తో చేసిన యింటర్వ్యూను ప్రచురించింది. సేలం జిల్లా దేవిదకుడగర హెచ్చుమరు శ్రీ టి.ఎస్.మణి యీ ఇంటర్వ్యూ చేశారు. వారి ఫోటోలను కూడా ఆ పత్రిక ప్రచురించింది.

గాంధి వర్ధంతి

హైదరాబాద్, జనవరి 29: మహాత్మా గాంధి 42వ వర్ధంతి సందర్భంగా వివిధసాంస్కృతిక, సంఘసేవా, మతసంస్థలు అధ్వర్యాన 30 సాయంత్రం 4 గంటలలకు గాంధి జ్ఞానమందిర్ నుంచి ఊరేగింపు గాంధిభవన్‌వరకు జరుగుతుంది. ప్రకాశంహాలులో 5 గంటలకు బహిరంగ సభ వుంటుంది.

కేరళలో లాటరీలనిషేధం

త్రివేంద్రం, జనవరి 29: కేంద్రం, రాష్ట్రప్రభుత్వాల లాటరీలు మినహా మిగతా లాటరీటిక్కెట్ల అమ్మకాలను కేరళలో నిషేధించినట్లు ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథ మీనన్ రాష్ట్ర శాసనసభలో సోమవారం తెలిపారు. లాటరీలపై వచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా ఈ చర్య తీసుకున్నారు. శ్రీ పి. రవీంద్రన్ (సి.పి.ఐ.) మరికొందరి ప్రశ్నలకు సమాధానమిస్తూ దీనివల్ల లాటరీ ఏజంట్లకు ఇబ్బంది కలుగుతుందని ఆయన అంగీకరించారు. ఇది తాత్కాలిక పరిస్థితి అని రాష్ట్రప్రభుత్వం ఆకర్షణీయమైన బహుమతులతో కొత్తలాటరీ పథకాలు ప్రవేశపెట్టగానే ఇది తొలగిపోతుందని ఆయన చెప్పారు. లాటరీ ఏజంట్లకు సంక్షేమానికి ఏర్పాటు చేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

విద్యుత్ కోత అమలుకు చర్యలు

(1వ పేజీ తరువాయి)

గ్రూపుకు విద్యుత్ సరఫరాకు వేళలను నిర్ణయించారు. గ్రూపు ఒకటిలో మూడు ఫేసులకు ఉదయం 5 నుంచి 11 గంటల వరకు సింగిల్ ఫేస్‌కు 11 నుంచి 5 గంటలవరకు మూడు ఫేసులకు 10 నుంచి మరుసటి రోజువరకు సరఫరాచేస్తారు.

ఇదే విధంగా రెండవ గ్రూపులో సింగిల్ ఫేసుకు ఉదయం 5 నుంచి 11 గంటలవరకు, మూడుఫేసులకు 11 నుంచి 5 గంటలవరకు , సింగిల్ ఫేస్‌కు 5 నుంచి 10 గంటలవరకు, మూడు ఫేసులకు 10 నుంచి మరుసటి రోజు వరకు విద్యుత్ సరఫరాచేస్తారు. గ్రూపు రెండులో ఉండిన ఉమ్మడి ఫీడర్లకు, గ్రూపు ఒకటిలో ఉండిన లోడ్‌లకు సమానంగా విద్యుత్ సరఫరా జరిగేట్లు ఈ గ్రూపులను ఏర్పాటుచేశారు. దీనికి తోడు పట్టణ ప్రాంతంలోని ఫీడర్లు, ఇతర ఫీడర్లకు అనుబంధంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ వినియోగదారులందరూ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు విద్యుత్ దీపాలను వెలిగించేందుకు, ఇతర అత్యవసర పనులకు మాత్రమే వినియోగించి సహకరించాలని బోర్డు ఒక ప్రకటనలో కోరింది.

పెద్దన్న వద్దన్నా సరే! కమ్యూనిజంతోనే కాపురం

మెక్సికో, జనవరి 29: సోవియట్ యూనియన్ తమదేశానికి మద్దతును అన్నివిధాలా ఉపసంహరించుకున్నా క్యూబా కమ్యూనిజానికి కట్టుబడి అమెరికా ఆధిపత్యాన్ని అధిగమిస్తుందని అధ్యక్షుడు ఫిడల్ కాస్ట్రో ప్రకటించారు.

తూర్పు ఐరోపా దేశాలలో సంభవిస్తున్న మార్పులపై మొట్టమొదటిసారిగా విస్తృత వ్యాఖ్యలుచేస్తూ కాస్ట్రో, సోషలిస్ట్ దేశాలలో జరుగుతున్న పరిణామాలకు కమ్యూనిజం అంతరించిపోతుందని కొంతమంది సంతాపాన్ని ప్రకటిస్తున్నారని, తమ దేశం ఏకాకిగా మిగిలిపోతుందని అంటున్నారని తెలిపారు.

అయితే తాను ఎటువంటి రాజకీయ స్వేచ్ఛకు అంగీకరించనని కాస్ట్రోస్పష్టం చేశారు. ఇటీవల గుర్తింపుకొరకు ఒక ప్రతిపక్షరాజకీయపార్టీ పెట్టుకున్న పిటిషన్‌నుకూడా ఆయన తోసివేస్తారు.

క్యూబా ప్రకటన

క్యూబా లేబర్ ఫౌండేషన్ అగ్రనమావేశంలో కాస్ట్రోచేసిన ప్రసంగాన్ని మెక్సికోలోని క్యూబా వార్తాసంస్థ ప్రెంసాలాటినా మెక్సికో వార్తాసంస్థ నోటిమెక్స్‌లు విడుదలచేశాయి.

రష్యాలో తలెత్తిన అంతర్గత సమస్యలవల్ల రష్యా, క్యూబాకు ఏటా అందిస్తున్నా 50 కోట్ల డాలర్ల సహాయం కుంటువడొచ్చని భావిస్తున్నట్టు కాస్ట్రో చెప్పారు. అయితే రష్యా తన సరఫరాలను పూర్తిగా నిలిపివేసినా, అమెరికా ఎన్ని అడ్డుపుల్లలు వేసినా కమ్యూనిజాన్ని విడిచి పెట్టేదిలేదని కాస్ట్రో నిర్ద్వంద్వంగా ప్రకటించారు.

ముప్పై ఒక్క ఏళ్లక్రితం క్యూబా నియంత బటిస్టా నియంతృత్వాన్ని కూలగొట్టి అధికారం చేపట్టిన కాస్ట్రో సంస్కరణల విధానాన్ని అమలుచేయమని గోర్బచేవ్ చేసిన అభ్యర్థనలను కూడా తోసిపుచ్చాడు.

పోలీసులను వదిలేయండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 29: కిడ్నాప్ చేసిన పోలీసులకు ఎలాంటి హాని తలపెట్టకుండా, మానవతా దృష్టితో అమాయకులైనవారిని వెంటనే విడులచేయాలని రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. మాధవరెడ్డి నక్సలైట్లకు విజ్ఞప్తి చేశారు.

సోమవారం ఆయన ఈ ప్రతినిధితో మాట్లాడుతూ నక్సలైట్లు విధించిన షరతుల గురించి రాష్ట్ర ప్రభుత్వంతో, ఉన్నతాధికారులతో తమ సంఘం చర్చలు జరుపుతోందని, అంతవరకు నక్సలైట్లు కిడ్నాప్ చేసిన పోలీసులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని కోరారు. నక్సలైట్లు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉదారంగా, సుహృద్భావంతో వ్యవహరిస్తున్నప్పటికీ వారు నిజామాబాద్ జిల్లాలో ముగ్గురు పోలీసుల్ని కిడ్నాప్. చేయడం సమంజసంకాదని ఆయన అన్నారు.

ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం నక్సలైట్ల సమస్యను పరిష్కరించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి అన్ని వర్గాలతో చర్చలు జరుపుతూవుంటే, మరోవైపు నక్సలైట్లు పాత డిమాండ్లనే పెట్టి పోలీసుల్ని కిడ్నాప్ చేయడం మంచి సాంప్రదాయం కాదేమోనని ఆయన తెలిపారు.

కుట్రదారునిఅరెస్ట్

మనీలా, జనవరి 29: ఫిలిప్పీన్స్ అధ్యక్షురాలు కొరజాన్ అక్వినో ప్రభుత్వం కూల్చివేతకు డిసెంబర్‌లో విఫలయత్నం చేసిన బ్రిగేడియర్ జనరల్ ఎడ్వార్డో అబెనినాను ఆదివారం అరెస్ట్ చేశారు.

కెజెన్ పట్టణ శివారులో పారిపోవడానికి ప్రయత్నించిన అబెనినా కాలికి గాయం తగిలింది అని జాతీయ రాజధాని రక్షణ కమాండ్ అధిపతి బ్రిగేడియర్ జనరల్ రాడాల్ఫ్ బియజన్ తెలిపారు. డిసెంబర్‌లో అక్వినో ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు ఫెర్డినాండ్ మార్కోస్ అనుచరులను ఏకంచేసి కుట్ర పన్నిన ప్రధానవ్యక్తి అబెనినా అని భావిస్తున్నారు.

ఆపరేషన్'మిస్టరీ'

(1వ పేజీ తరువాయి)

లక్షలరూపాయలు గ్రాంటు చేశారని అధికారులుసైతం తనవద్దకు ఫైలు పంపినట్టు తెలిపారు.

ప్రముఖ న్యాయవాది శ్రీ కర్నాటక రామోహనరావు అడిగిన పలు ప్రశ్నలకు శ్రీ నాదెండ్ల జవాబు చెప్పారు.

ప్రశ్న: మీరు ఆర్థికమంత్రిగావున్న సమయంలో జనవరి తొమ్మిది 1984లో మహానాడు ఉత్సవంలో శ్రీ ఎన్.టి.ఆర్‌పై జరిగినదాడి నిజమేనా?

జవాబు: అవును

ప్రశ్న: దాడిజరిగినప్పుడు శ్రీ ఎన్.టి.ఆర్ మీ ప్రక్కనే కూర్చున్నారా? లేదా దూరంగా కూర్చున్నారా?

జవాబు: దాడిజరిగినప్పుడు శ్రీ ఎన్.టి.ఆర్. నేను ప్రక్కప్రక్కనే కూర్చున్నాం. నాకు ఎడమభాగంలో శ్రీ ఎన్.టి.ఆర్ కూర్చున్నారు. ఆసమయంలో నాలుగుదిక్కుల కేకలు వినుకుంటువచ్చి ముందుకుపడ్డారు. ఆదాడిలో నేను ముందుకుపడడంతో నాకళ్లజోడుకూడ క్రిందపడింది. దాంతో నేను ఆసమయంలో ఏమి జరిగిందో చూడలేదు అన్నారు. నేను అద్దాలు తీసుకొని పెట్టుకునేలోపల "అమ్మో నెత్తురు అమ్మో నెత్తురు" అని మహిళా శాసనసభ్యులు కేకలు వేసారని అంతలో ఎవరో పట్టుకొని అగంతకున్ని పోలీసులకు అప్పజెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఆసమయంలో అగంతకుని పేరు తనకు తెలియదని తెల్లవారి వార్తపత్రికలు వదిని మల్లెలబాబ్జి అని తెలుసుకున్నాని ఆయన చెప్పారు.

ప్రశ్న: శ్రీ ఎన్.టి.ఆర్ చేతికి తగిలిన గాయాలను చూశారా?

జవాబు: గాయాల్ని చూడలేదు దాడి జరిగిన వెంటనే శ్రీ ఎన్.టి.ఆర్ వేదికపైకి వెళ్లి వ్యాదంగం వాయిస్తున్న శ్రీ ఎల్లావెంకటేశ్వరరావుతో కరవలనంచేశారని చెప్పారు. అతర్వాత శ్రీ ఎన్.టి. రామారావును బలవంతంమీద నిజాం ఆర్డు పెడిక్స్ అనుపత్రికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

ప్రశ్న: శ్రీ ఎన్.టి.ఆర్ వ్యవహారం చేతిలు నిరంకుశత్వంగా వుంటుంది అని అందరు అంటుంటారు నిజమా?

జవాబు: నా దగ్గర ఎప్పుడు ఆయన నిరంకుశత్వాన్ని ప్రదర్శించలేదు. మా అందరిలో ఆయన ఒకరు. అలాంటి అవకాశం రాలేదు. ఇతరుల దగ్గర ఆయన అలా ప్రవర్తించి వుండవచ్చు.

బందీలనిమదలకు రాష్ట్రప్రభుత్వంవినతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29: నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి ప్రాంతంలో అరెపల్లితండా దగ్గర నిన్న కిడ్నాప్‌చేసిన సబ్-ఇన్‌స్పెక్టర్, ఇద్దరు కానిస్టేబుళ్ళను విడుదలచేయమని రాష్ట్ర ప్రభుత్వం నక్సలైట్లను కోరింది.

నక్సలైట్ల డిమాండ్లపై ప్రభుత్వం ఒక ప్రకటనచేస్తూ రాజమల్లు, పిలయ్య, అదృశ్యం అయినట్లు వచ్చిన ఆరోపణలపై పి.ఎల్.ఎన్.రెడ్డి కమీషన్ దర్యాప్తు జరుపుతుందని, ఆ నివేదిక అందినవెంటనే తగిన చర్యతీసుకుంటామని అందులో తెలిపారు.

బి.సత్యనారాయణ అలియాస్ కుమార్‌కు రెండు కేసుల్లో బెయిల్ మంజూరు దొరికిందని, మరో రెండు కేసుల్లో బెయిల్ పిటీషన్లు విచారణలో వున్నాయని తెలిపారు. వాటిపై విచారణ పూర్తికాగానే ఆయన విడుదలయ్యే అవకాశం వుందని పేర్కొన్నారు.

ఇక సంతోష్‌రెడ్డి, కె.మోహన్‌రావులు శిక్షకుగురై జైలుశిక్ష అనుభవిస్తున్నారు.

పక్కవాడినిగిల్లిన పాక్

(1వ పేజీ తరువాయి)

కమెండోదళాలను పంపించాలని ఆక్రమిత కాశ్మీర్‌లోని పి.పి.పి. నాయకుడు సర్దార్ ఇబ్రహీం సూచిస్తే, కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్యసమితికి తీసుకెళ్లే విషయాన్ని నిర్ణయించేందుకు మంత్రివర్గాన్ని సమావేశపరచాలని సీనియర్ ఫెడరల్ మంత్రి బేగం నస్రత్ భుట్టో తెలిపారు.

కాశ్మీర్‌లో భారతదేశ విధానాలను ఖండిస్తూ అధికారపార్టీ ఇటీవల లాహోర్‌లో ఒక బహిరంగసమావేశాన్ని కూడా నిర్వహించింది.

ప్రస్తుత భారతప్రభుత్వం బలహీనంగా ఉన్నందున కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయసేకరణకు ఇదే తగిన తరుణమని పాకిస్తాన్ సైనిక అభిప్రాయాలను వెల్లడించే ఉర్దూ దినపత్రిక నవా-ఇ-వక్త్ సంపాదకీయంలో పేర్కొంది.

కాశ్మీర్‌లో ప్రస్తుతం చెలరేగుతున్న హింసాత్మకసంఘటనలు భారతదేశం సృష్టించుకున్నవేనని, ఇందులో పాకిస్తాకు సంబంధంలేదని పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానించింది. తూర్పు ఐరోపాలో జరుగుతున్న స్వాతంత్ర్య ఉద్యమాల నుంచి భారతదేశం గుణపాఠం నేర్చుకోవాలనికూడా పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానించింది.

భారతదేశ అంతర్గత వ్యవహారంలో జోక్యంకలిగించుకోవద్దన్న రష్యా విదేశాంగమంత్రి హెచ్చరికకు సమాధానంగా పాకిస్తాన్, కాశ్మీర్ భారతదేశ అంతర్గతసమస్య కాదని చెప్పినట్టు కూడా పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

'పద్మశ్రీ'అందుకున్న బి.వి. రావు

హైదరాబాదు, జనవరి 29: భారత ప్రభుత్వం నుంచి 'పద్మశ్రీ' అవార్డు స్వీకరించిన శ్రీ బందా వాసుదేవరావు వెంకటేశ్వర హోచరీస్ గ్రూప్ కంపెనీలకు మేనేజింగ్ డైరెక్టరుగాను జాతీయ గ్రుడ్ల సమన్వయ సంఘం చెయిర్మన్‌గాను వున్నారు.

శ్రీ బి.వి. రావు 1954లో పశుపోషణ వెటరినరీసైన్సులో నిజాం కళాశాల నుంచి డిప్లొమాపొందారు. 1969లో స్వయంగా వెంకటేశ్వర కోళ్ల వెంకట క్షేత్రం స్థాపించారు. దేశమంతా విస్తృతంగా కొందరు ఉత్సాహవంతులైన రైతుల కలసి పర్యటించారు.

1987లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పౌల్ట్రి మేనేజ్‌మెంటునెలకొల్పారు. 1988లో ఇందిరాగాంధి జాతీయ ఐక్యతా అవార్డు లభించింది.

మొత్తం 108 మంది నక్సలైట్లు అండర్ ట్రయల్ ఖైదీలలో 39 మందిని విడుదలయ్యారని, ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రభుత్వం తెలియజేసింది.

పీపుల్స్‌వార్ గ్రూపు నక్సలైట్లు నుగ్గురు సాయుధపోలీసులను ఇద్దరు అంబాసాలను నిన్న సాయంకాలం కిడ్నాప్‌చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇదిఇలావుండగా తాజా వార్తల ప్రకారం పత్రుల సత్యనారాయణ అలియాస్ కుమార్‌కు దిగతా రెండు కేసుల్లో కూడా బెయిల్ మంజూరైనట్లు తెలిసింది.

ఖమ్మం సెషన్స్ జడ్జి ఆయనకు ఈ రోజు బెయిల్ మంజూరుచేశారని, ఆయనను విడుదలచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారవర్గాలద్వారా తెలిసింది.

పలుపథకాలు

(1వ పేజీ తరువాయి)

పాలు.

వేయిజనాభాగల పైబడిన 2,286 గ్రామాలకు ప్రధాన రహదారులతో రోడ్లను కలుపుతూ 8వ పంచవర్షప్రణాళికాకాలంలో పనులను చేపట్టటం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలలో 10 హెక్టార్లలోపు విస్తీర్ణం ఆయకట్టుకూడా మ

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కర్నూలు, జనవరి 29:

కర్నూలు మున్సిపల్ కౌన్సిల్, సర్వసభ్యసమావేశం మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎం. సుధాకర్‌బాబు అధ్యక్షతన శనివారంనాడు జరిగింది.

పట్టణంలో ఎన్నికల్తీ సరుకుల కేసులను బుక్ చేసుకొని జరిమానా విధించారని మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కె. అనంతయ్య సమావేశంలో చైర్మన్‌ను ప్రశ్నించారు. ఏ సమస్యనైనా తనదృష్టికి తీసుకురావాలని, మున్సిపల్ ఆరోగ్యాధికారివంటి మున్సిపల్ అధికారులను కౌన్సిలర్లు బెదిరించరాదని శ్రీ సుధాకర్‌బాబు సూచించారు. తనవార్డులో అనేకసమస్యలు ఇంతవరకూ పరిష్కరించనందుకు నిరసనగా కాంగ్రెస్‌కు చెందిన 20వ వార్డు కౌన్సిలర్ శ్రీ విఠల్ తనచొక్కాను వదిలి కౌన్సిల్ సమావేశంనుంచి వెళ్లి పోయారు. అటువంటి అన్నివార్డుల సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ శ్రీ సుధాకర్‌బాబు హామీ ఇచ్చారు.

కడపలో గ్రీవెన్స్‌సెల్

కడప, జనవరి 29:

ప్రతి సోమవారం ఉదయం పది గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు 'గ్రీవెన్స్‌సెల్' నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ అశ్వనీకుమార్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజల సమస్యలు, గ్రామాభివృద్ధి, జిల్లా పరిపాలనలో లోపాలు, గ్రామ అవసరాలు, మొదలగు విషయాలపై అభ్యర్థనలు, ఫిర్యాదులు స్వీకరించి అదేరోజు అక్కడికక్కడే ప్రజలతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకొని సమస్యా పరిష్కారానికై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

మెదక్‌జిల్లా నర్సాపూర్‌లో జయకృష్ణ అల్యూమినియం ఎక్స్‌టెన్షన్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి శ్రీ కె.రోశయ్య. పార్లమెంటు సభ్యుడు శ్రీ బాగారెడ్డికూడా చిత్రంలో వున్నారు.

అభివృద్ధిమండలులపై రాజకీయం విచారకరం: చెన్నా విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29 : ప్రాంతీయ అభివృద్ధి మండలుల ఏర్పాటు చేసే ప్రతిపాదనను కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ సమస్యగా చేయడానికి ప్రయత్నించడం విచారకరమని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ప్రాంతీయ మండలాలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన చెప్పారు.

ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్‌లో పద్మశాలీ కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

ప్రాంతీయ అభివృద్ధి మండలాల ఏర్పాటువల్ల విచ్చిన్న ధోరణులు ఏర్పడతాయని వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. ప్రజల అభీష్టాలు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజల అండదండలతోనే మార్పులు చేసేందుకు ప్రయత్నిస్తాం అంతేగానీ తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోమని ఆయన పరోక్షంగా తెలుగుదేశం ఏడు సంవత్సరాల పాలనను విమర్శించారు.

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేసిన చిక్కులు చాలా ఉన్నాయని వాటినన్నిటిని సరిచేసుకోవడానికి ఎంతో సమయం పడుతుందని శ్రీ ఎన్.టి.ఆర్. శాసనసభలో చిన్న విషయానికి లేచి సమాధానం చెప్పడం చూస్తే నాకే జాలి వేస్తూంది అని ఆయన ఎత్తిపొడిచారు.

రాష్ట్రంలో అత్యధిక జనాభా రైతులయితే రెండవ స్థానంలో పద్మశాలీలు ఉన్నారని అందుకే వాడుకభాషలో మనిషికి తిండి బట్ట అవసరం అని అంటూ ఉంటామని, ఆ బట్టను నేతనేసేవారే పద్మశాలీలు అని ఆయన అన్నారు.

వస్త్రాన్ని ఉత్పత్తి చేయడం ఎంతో గొప్ప విషయం అని, దానిపై ఆధారపడి జీవించేవారికి ఉపాధి కల్పించడం ఎంతయినా అవసరం అని, అయితే ఈ రోజున పద్మశాలీలు అన్ని రంగాల్లో పైకి వస్తున్నారని వారు ఏ రంగంలో ఉన్నప్పటికీ తమ వృత్తికి అన్యాయం చేయరాదని ఆయన చెప్పారు.

ఏదేశమైనా అభివృద్ధి చెందాలంటే తమ ఉత్పత్తిని పెంచి దేశ అదాయాన్ని పెంచడంలో ప్రజలు ప్రముఖ పాత్ర వహించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

గత కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేశ ప్రగతి మాటికి ఐదు శాతం ఎక్కువచేసిందని అయితే క్రొత్త ప్రభుత్వం వచ్చిన తరవాత ధోరణి అలా లేదేమోనని అనిపిస్తోందని ఆయన అన్నారు.

ఎనిమిదవ ప్రణాళికా సంఘం గురించి ప్రస్తావిస్తూ ప్రణాళిక సంఘం అంటే మెకానికల్ బాడీకాదని దేశంలో శక్తి సామర్థ్యాలను వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికా సంఘం కార్యక్రమం చేపడితే ఈ దేశం ముందుకు నడుస్తుందని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడల మంత్రి శ్రీ వి. హనుమంతరావు, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి గీతారెడ్డి పాల్గొన్నారు.

అబ్సిగూడ క్రాస్‌రోడ్స్‌లో రోడ్‌డివైడర్

అబ్సిగూడ, జనవరి 29:

అబ్సిగూడ క్రాస్‌రోడ్‌నుండి ఆర్.ఆర్.లాట్స్‌కు, వారి క్వార్టర్స్‌కు మధ్యగా ఇ.సి.ఐ.ఎల్. వైపు వెళ్ళే 120 గజాల వెడల్పు కలిగిన రోడ్‌ను దాదాపు ఫర్లాంగు దూరం అందమైన రోడ్ డివైడర్‌ను ఏర్పాటుచేసి, దానిమధ్య భాగంలో రెండుప్రక్కలకు విద్యుత్ దీపాలను ఏర్పాటుచేసి ప్రారంభించటం జరిగింది.

కాప్రా మునిసిపాల్టీ పరిధిలోనికి వస్తున్న ఈ రోడ్డునైన దగ్గర దగ్గరగా విద్యుత్ స్తంభాల ఏర్పాటుతోపాటు దాదాపు 15వేల రూపాయల ఖర్చుతో రోడ్‌కిరువైపుల్లా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయటంతో అత్యంత రద్దీ కలిగిన ఈ రోడ్ రాత్రివేళల్లో అందంగా కళకళలాడుతున్నది. (కం)

దక్షిణమధ్యరైల్వే

ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
గుంతకల్ డివిజన్

టెండరునోటీసు

నం. 831 తేది:5.1.90

ఈ దిగువ తెలిపిన పనులకై లంప్‌సం/పర్సెంటేజి పద్ధతిపైన సీలువేసిన టెండర్లు క్రింది సంతకందారునిచే 16-2-90నాడు మ. 3-00 గం.లవరకు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పనివివరణ	అంచనా విలువ రూ.	ధరావత్తు సొమ్ము రూ.	పూర్తికి కాలం
1.	Cuddapah -permanent way section/BG collection and stacking of 50 mm. gauge hard broken stone ballast of approved quality for making up deficiency from 1)KM.244/7-8 to 251/9-10 on down line 2)KM.258/11-12to259/7 on down line & 3)KM.257/12 to 259/0 on up line bet. Bhakarapet and Cuddapah stations and also putting the ballast into the track(6059 cum)	7,97,100/-	16,000/-	Five months excluding monsoon period
2.	Collection and dumping of hard broken stone ballast 50mm. size for loops at Isivi (2 loops) Krishna (1 loop) and Kosgi (1 loop) station (4000 cum)	6,46,000/-	13,000/-	Eight months excluding monsoon period
3.	Collection and dumping of hard broken stone ballast of 50mm. size for loops of Yadgir, Chegunta and Chicksugur stations (3000 cum)	4,84,500/-	10,000/-	Six months excluding monsoon period.
4.	Raichur - Guntakal section - Respacing of Bridge timbers on BG to reduce the gap to 450 mm. on Girder Bridges	42,000/-	1,100/-	Three months

(Items four only)

టెండర్లు రూ.31.85 (రూపాయలు ముప్పైఒకటి మరియు పైసలు ఎనభైఅయిదు మాత్రమే)లను డివిజనల్ క్యాషియర్(పే), దక్షిణమధ్యరైల్వే, గుంతకల్ లేదా దక్షిణమధ్యరైల్వేకి చెందిన ఏ స్టేషన్ మాస్టర్‌కైనా చెల్లించి పొందిన నిర్ణీతఫారంలందే వుండవలెను. నగదు రసీదును టెండరుఫారముల సరఫరాకై పంపు అభ్యర్థనతో జతపరచవలెను. టెండరు ఫారంను రిజిష్టర్‌పోస్ట్ విత్ అక్నాలెడ్జిమెంట్ ఛార్జీల క్రింద అదనంగా రూ.10/-(రూపాయలు పది మాత్రమే) చెల్లించవలసియుండును. ఏ పరిస్థితులలోను టెండరుఫారం ఖరీదు తిరిగి ఇవ్వబడదు.

టెండరు ఫారం 15-2-90నాడు 12-00 గం.ల తర్వాత జారీచేయబడదు. ధరావత్తుసొమ్ము చెల్లించుటకు 15-2-90 మ. 3-00 గం.లు ఆఖరితేది. ధరావత్తుసొమ్ము జతపర్చని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును. టెండరుఫారములు బదిలీ చేయబడవు.

టెండర్లు దిగువ సంతకందారుని కార్యాలయంనందు 16-2-1990 నాడు మ. 3.30 గం. లకు తెరువబడును. టెండర్లు తెరుచునముయంలో టెండరుదార్లు హాజరుకావచ్చును.

గమనిక: పటం 1,2, మరియు 3 లకు

1. స్పెసిఫికేషన్లయొక్క నిబంధనలు (4) మరియు 1.9 లకు రాతికంకర నమూనాలు జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.
2. టెండర్లు తెరుచుటకు నిర్ణయించబడిన తేదీ మరియు సమయం తరువాత రాతికంకర నమూనాలేవీ అంగీకరించబడవనికూడా టెండరుదార్లు గమనించవలెను.
3. టెండరుదార్లు పైన తెలిపిన గమనిక ననుసరించి రాతికంకర నమూనాలను విడివిడిగా దాఖలు చేయవలసియుండును. ఇంతకుముందు సందర్భాలు/టెండర్లు/అగ్రిమెంట్లలో దాఖలుచేసిన రాతికంకర నమూనాలు అంగీకరించబడవు.
4. దాఖలుపరచబడిన నమూనాలు స్పెసిఫికేషన్లలో స్పష్టంగా తెలియపర్చిన నైజాల కొరకుకాక రాతికంకర శ్రేణిని నిర్ణయించుటకు మాత్రమేనని టెండర్లుదార్లు గమనించవలెను.
5. సాధారణంగా నమూనా సంబంధిత క్వారీయొక్క శ్రేణికి చెందినదిగా ఉండవలెను. ఒకవేళ ఒకక్వారీలో ఒకరాతి శ్రేణికంటే ఎక్కువ దొరికేక్షణంలో టెండరుదారు వాటిని ఒకేసీసాలో కలుపకుండా వివిధ రకాల శ్రేణుల రాతికంకరల నమూనాలను విడివిడిగా దాఖలుచేయవలెను.
6. టెండరుదార్లు రాతికంకర అవసరమైన పనులకు సంబంధించిన కంకరను ఒక్కొక్క నమూనారకాన్ని సుమారు 0.0035cum(1/8 cft)లను పరిమాణం వెడల్పాటి మూతలు కలిగిన సీలువేసిన సీసాలలో దాఖలుచేసి టెండరుదార్లు పేరునామా మరియు టెండరునోటీసు నెం. మరియు తేదీ, సంబంధిత సెక్షన్, కి. మీ. మొదలగువాటిని సరిగా తెలుపవలసియుండును. రాతికంకర నమూనాలు లేకుండా దాఖలుచేసిన టెండర్లు అంగీకరించబడవు.

(సం) డివిజనల్ రైల్వేమేనేజర్(వర్క్స్),
దక్షిణమధ్యరైల్వే, గుంతకల్

PUB673/89-90

Printed and Published for Nageswara Rao, Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gagannahal, Domalguda, Hyderabad-29. Editorial Adviser: S. Radhakrishna, Editor: C.V. Rajagopal Rao [Hyderabad], Phones: Business: 68092, Editorial: 68037

ఆదోని జుమామసీదుకుముఖ్యట్రస్టీగా ఎన్నికైన శ్రీ కె.ఎం.డి. మ. జహరుల్ హక్.

ఆదోని జుమామసీదు ముఖ్యట్రస్టీ ఎన్నిక

ఆదోని, జనవరి 29:

అతిప్రాచీనమైన చరిత్ర ప్రసిద్ధిచెందిన ఆదోని జుమామసీదుకు ముఖ్యట్రస్టీ (మీర్ ముత్‌వలీ) స్థానిక అడ్వకేట్ శ్రీ కె.ఎం.డి.మజహరుల్ హక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జుమా మసీదుకు శ్రీ జి. ఎం.డి. ఇషాక్ (అపరేటివ్ ట్రస్టీ), శ్రీ కె.ఎం. అబ్దుస్ సత్తార్, శ్రీ జి.జమీల్ హుసేన్, శ్రీ బి.ఖాజాహుసేన్ ఇతర ట్రస్టీలుగా ఉన్నారు. (కం)

సినీ పట్టు అనుమతి

విజయవాడ, జనవరి 29: (నవవార్త) : నేడు చలనచిత్ర పరిశ్రమ సమాజం పట్ల బాధ్యతను, స్పృహను కోల్పోయి ధనదాహం పెంచుకొందని ప్రతిభ, ఉన్నత ప్రమాణాలు అన్నీ ఉన్నప్పటికీ నైతిక విలువలు పూర్తిగా దిగజారిపోతున్నాయని ప్రముఖ సినీ నటుడు కళాప్రపూర్ణ గుమ్మడి వెంకటేశ్వరరావు అన్నారు.

ఆదివారం ఉదయం అమవస హోటల్‌లో గూడవల్లి రామబ్రహ్మం సినీ కళాసాగర్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటయిన ఒక సభలో శ్రీ గుమ్మడికి సత్కారం జరిగింది. ఆ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కొన్ని దశాబ్దాల పాటు తెలుగు చలనచిత్ర రంగం దక్షిణభారత దేశంలోనే ఆదర్శంగా నిలిచి ఉండేదని, క్రమక్రమంగా పూర్తిగా నైతిక విలువలు దిగజారిపోయి ఉత్తమ ప్రమాణాలకు, ఆదరణకు కరువైపోయిందని ఆయన వాపోయారు.

గత తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన 'స్లాబ్ పద్ధతి' వల్ల చిన్న నిర్మాతలు సాహసించి చిత్ర నిర్మాణానికి ముందుకు రాలేకపోతున్నారని ఆయన అన్నారు.

నైతిక విలువల పునరుద్ధరణకు మేధావులు, కళాకారులు సమిష్టిగా ఆలోచించాలని శ్రీ గుమ్మడి కోరారు.

కార్యక్రమానికి సిద్ధార్థ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ నాగళ్ల గురుప్రసాద్ అధ్యక్షత వహించారు. శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు శ్రీ సోము వెంకట్రామయ్య సత్కారం చేశారు.

ప్రముఖ చలనచిత్ర నటుడు, నిర్మాత డా. ఎం. ప్రభాకరరెడ్డి ప్రసంగిస్తూ కొందరి ప్రమోజనాలను దృష్టిలోకి తీసుకొని 'స్లాబ్' పద్ధతిని ప్రవేశపెట్టడం వల్ల అనేకమంది నిర్మాతలు ఉత్తమ చిత్ర నిర్మాణానికి ముందుకు రావడం లేదని ఆయన అన్నారు. ఈ విషయంలో ఏ ప్రభుత్వమైన సరే ప్రతిఘటిస్తామని ఆయన అన్నారు.

అనంతరం శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ఇటీవల కలకత్తాలో జరిగిన అంతర్జాతీయ చలనచిత్ర దినోత్సవం గురించి వివరించారు. ఉదయం 8 గంటలకు శ్రీ గూడవల్లి రామబ్రహ్మం శిలావిగ్రహానికి శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, కళాసాగర్ సభ్యులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. శ్రీ ఈడ్పుగంటి లక్ష్మణరావు స్వాగతం పలికారు. చలనచిత్ర నటులు శ్రీ సారధి కూడా పాల్గొన్నారు.

దినఫలం

30-1-1990 మంగళవారంసింహం : దూర బంధువులు యింటికి రానున్నారు. విద్యావేత్తల సహాయమున్నది. మాటకు మన్నన, మిత్రవర్గానుకూలం, ఆదాయవృద్ధి.

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. పౌషమాస, శు. చవితి, మంగళవారం.

1990వ సం. జనవరి 30, మంగళవారం, మంగళ. శు. చవితి, సా.7-23, పూ.భా. సా.5-02, వర్జ్యం: రా. 2.07 మొదలు 3-38 వరకు.

1990వ సం. జనవరి 31, బుధవారం, బుధ. శు. పంచమి: సా. 5-22, ఉ.భా.: ప. 3-45. వర్జ్యం: రా. 3-2 మొదలు 4-32 వరకు.

మేషం: కోర్టువ్యవహారాలుంటే తీర్మానంకాగలవు. ఆరోగ్యం క్రమంగా అభివృద్ధినందగలదు. రాజకీయంగా మేలైన దినం. 'రోడ్డు' ప్రమాదం జరుగవచ్చు, జాగ్రత్త!

వృషభం : ధనధాన్యవంతి. ఆరోగ్యవృద్ధి, అధికారమందు పెంపు, రాజకీయంగా మేలు, పదిమందిలో ప్రసిద్ధి ఏర్పడు దినమే.

మిధునం : ఉద్యోగవృత్తులు అనుకూలించగలవు. ఆదాయమందు వృద్ధి, అపూర్వ వస్తుసేకరణకు ఆస్కారం, గ్రహించగలరు.

కర్కాటకం: అవసరాలకు ద్రవ్యం అందుతుంది. అప్పులు, చికాకులు తొలుగుతాయి. రాజకీయంగా మేలైన దినం. ఆటపాటల ప్రావీణ్యత భాసిస్తుంది.

కన్య: సాధుసజ్జన సాంగత్యం అన్నిరంగాలలో అనుకూలం. రాజకీయంగా మేలు. నూతన వస్తుసేకరణకు, విక్రయానికి అనుకూలం.

తుల: ప్రజారంగాన ప్రసిద్ధియున్నది, అప్రయత్నధనలబ్ధి, సుఖశాంతులు, నూతనమిత్రసమాగమం. రాజకీయంగా మేలే.

వృశ్చికం : మిత్రులతో, బంధువులతో అభిప్రాయభేదాలు రాకుండా చూచుకోండి. అయినవారి సంబంధాలకై ప్రాకులాట అనవసరం.

ధనుస్సు: రాజకీయంగా మేలు. ఉత్తముల స్నేహం అనుకూలదాయకం ఏ వ్యవహారమయినా మీకు అనుకూలమే. ఉద్యోగరీత్యా మేలే.

మకరం: ఆదాయమున్నది. సర్వరంగాలలో మేలున్నది. బంధువుల సంబంధానికి ప్రాకులాడుతారు. సానుకూలం అవుతుంది.

కుంభం: ఆరోగ్యరీత్యా లోపం లేదు. సజ్జనస్నేహం ఒకానొక వ్యవహారంలో మేలు, 'శని' అనుకూలుడు. ఆరోగ్య లోపం రానియకండి.

మీనం: అధికారుల సహాయమున్నది. ఆదాయవృద్ధి, ఆరోగ్యవృద్ధి, అప్పులుంటే వసూలు కావలసినదినం, గ్రహించండి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

ఆకాశవాణి 30-1-1990 మంగళవారం

హైదరాబాద్ 'ఎ'

ఉ. 5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గీతం
6.10	భక్తిరంజని
7.00	జ్యోతిపథం
7.15	ఉదయరాగంగిణి
8.30	కర్నాటకసంగీతం
11.40	ఉన్నతపాఠశాలలకు విద్యాకార్యక్రమాలు
మ. 12.15	కర్నాటకసంగీతం
2.10	ఉన్నతపాఠశాలలకు విద్యాకార్యక్రమాలు
2.30	ప్రాథమికపాఠశాల విద్యాకార్యక్రమాలు
సా. 5.30	పద్మతోరణం
6.30	గ్రామసీమలు
రా. 10.00	పాలకథ

హైదరాబాద్ 'బి'

ఉ. 6.30	వందేమాతరం, మంగళధ్వని
6.35	ఈశ్వర్ అల్లాతేరేనామ్
7.45	కర్నాటకసంగీతం
8.00	యువవాణి(తెలుగు)
రా. 9.30	రైల్వేడివిజర్వేషన్
10.00	హిందుస్తానీసంగీత కార్యక్రమం

దక్షిణమధ్యరైల్వే

టెండరునోటీసు

నం.3/1990 తేదీ:18-1-1990

ఈ దిగువ తెలిపిన పనికి సంబంధించి సీలువేసిన టెండర్లు క్రింది సంతకందారునిచే 27-2-1990నాడు మ. 1.00 గం.లకు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పనిపేరు	అంచనా విలువ రూ.	ఇమరేదు సంపినదరావిత్తు సొమ్ము రూ.
1.	CONSTRUCTION OF NEW BG LINE BETWEEN BIBINAGAR - NADIKUDE PROJECT PHASE - II - Supplying and stacking on Railway ground hard stone ballast along side the alignment including leading dumping and boxing the same on the track between Krishna Bridge and Nadikude. (Qty: 5000 M3)	9,80,000/-	19,600/-

టెండర్లు దిగువపూపిన ఖరీదుచెల్లించి క్రింది సంతకందారుని కార్యాలయంనుండి పొందిన నిర్ణీతఫారంలందే ఉండవలెను.

1. స్వయంగా టెండరుషెడ్యూలు ఒక్కింటికి రూ.30/- +రూ.1.85 ఏపిజిఎస్‌టి =రూ. 31.85లు చెల్లించి 26-2-1990నాడు సా. 5.00 గం.లవరకు
2. పోస్టుద్వారా టెండరుషెడ్యూలుసెట్ ఒక్కింటికి రూ.40/- + రూ.2.45 పైసల ఏపిజిఎస్‌టి అనగా రూ. 42.85 లు 19.2.1990వరకు.

చెల్లింపులు చీఫ్ క్యాషియర్, ఎస్‌సిరైల్వే, సికింద్రాబాద్ లేదా డివిజనల్ పే మాస్టర్, ఎస్.సి. రైల్వే, సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్, వరంగల్ లేదా దక్షిణమధ్యరైల్వేకి చెందిన ఏ స్టేషన్ మాస్టర్‌కైనా చేయవచ్చును. నగదు రసీదును టెండరుఫారంల జారీకై పంపు అభ్యర్థన పత్రంతోపాటు ఈ కార్యాలయంకు పంపవలెను. ఈ కార్యాలయంలో నేరుగా చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

ధరావత్తుసొమ్మును నగదులో చీఫ్ క్యాషియర్, ఎస్.సి.రైల్వే, సికింద్రాబాద్ వారికి 27-2-1990నాడు 11.00 గం.లకు ముందుగా చెల్లించవలెను. టెండర్లు 27-2-1990 మ. 2 గం.లకు తెరువబడును.

(సం.) డివిజనల్ ఇంజనీర్(కన్),
విజయవాడ.

PUB 685/89-90

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్

మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం,నిజామాబాద్

నం.ఎం.వి/ఇ3/639/90 తేది: 20-1-1990

టెండర్ నోటీసు

ఈ క్రింద యివ్వబడిన షెడ్యులులో వివరించిన పనులకు రిజిస్టర్డైన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు యీ క్రింది సంతకందారునిచే 15-2-1990 నాడు మ. 3 గంటలవరకు అందుకోబడి, అదే రోజు మ. 3.30 గంటలకు తెరువబడును. ఇతర వివరాలను మునిసిపల్ ఇంజనీరింగ్ బ్రాంచి నుండి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

(1) దరఖాస్తు చేయవలసిన తేది 7-2-1990 నాడు మం.5 గం.వరకు.
(2) టెండరు షెడ్యులు సరఫరాకు తేది 13-2-1990 సా.5 గం.వరకు.

షెడ్యూలు

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా ఖరీదు	ధరావత్తు సొమ్ము	పనిపూర్తికి కాలం	టెండరు షెడ్యులు ఖరీదు	కాంట్రాక్టు స్వభావం
(1)	గోకుల్‌దాసు కాంపౌండ్ వద్ద కంకర్‌రోడ్డు వేయుట	40,800/-	1,020/-	3 నెలలు	55-00	కె.2
(2)	గోకుల్‌దాసు కాంపౌండ్‌వద్ద స్పెషల్ సెక్షన్ డ్రైయిన్లు మరియు రోడ్డు కల్వర్టులునిర్మాణం	45,000/-	1,125/-	-డిటో-	55-00	-డిటో-
(3)	గోకుల్‌దాసు కాంపౌండ్‌గోడవద్ద వాటర్‌సప్లయి పైపువేయుట	21,000/-	525/-	-డిటో-	55-00	-డిటో-
(4)	టౌన్ నం. 3 నుండి D/54 కెనాల్‌వరకు కంకరరోడ్డు వేయుట	99,000/-	2,500/-	-డిటో-	55-00	-డిటో-

సం./-కమీషనర్
మునిసిపల్ కౌన్సిల్, నిజామాబాద్

సూచన

వ్యాపారస్థులకు మరియు వృత్తిలోనున్నవారికి

మీ వ్యాపారం/వృత్తి నిర్వహణలో క్రాసు చేయబడిన చెక్కులు/బ్యాంకు డ్రాఫ్టులద్వారా చెల్లించినప్పుడు, ఖర్చు రూ. 10,000/-లు దాటిఉంటే, ఆదాయంపన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 40ఏ(3) క్రింద మినహాయింపు సదుపాయాన్ని పొందవచ్చును.

చట్టబద్ధమైన ఈ నిబంధనకు మినహాయింపులు ఆదాయపు పన్ను నిబంధనలు, 1962 లోని నిబంధన 6డిడికి లోబడి మాత్రమే జరుగుతాయి.

వివరాలకు మీ అస్సెసింగు ఆఫీసరుని/పి.ఆర్.ఓ.ని సంప్రదించండి.

ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్
డైరెక్టర్ ఆఫ్ ఇనకంటాక్స్
(ఆర్ ఎస్‌పి అండ్ పిఆర్)
న్యూఢిల్లీ-110001.

davp 89/976

కోపం తెప్పించిన సీరియల్

అర్యా,

మాకు 14-1-90 సంక్రాంతి పండుగ సందర్భంగా పత్రిక నందు 10 పేజీలు అని ప్రచురించినారు. కాని మాకు 8 పేజీలు మాత్రమే అందినవి. మేము 12-1-90 నాటి పత్రికలో 'మోసపోయాం' అనే లేఖను చదువుట వలన "సూపర్ ఉమన్" సీరియల్ పేరే పేజీలో ప్రచురించుట వలన ఆ పేజీని మేము మిస్ అయ్యామని భావించి, సీరియల్ చదవని కారణంగా మేము 78వ సంవత్సరము నుండి (30 సై. ఖరీదు) తెప్పించుచున్న మా అభిమాన పత్రికను మానివేయాలని తీర్మానించుకున్నాం. కాని సీరియల్ గల పేజీ ఒక్కటే మాకు స్పెషల్‌గా 15-1-90న అందించినందుకు పత్రిక వారికి మా కృతజ్ఞతలు + సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుచు, మా సంతోషాన్ని ప్రకటించుచున్నాము.

నల్లాలాబాను,
ప్రశాంతికుమార్,
కెనడి,
చర్చిరోడ్డు
నిడదవోలు-534301.

సూపర్ ఉమన్ సూపర్బ్

ఆంధ్రపత్రికలో ప్రచురిస్తున్న డైలీ సీరియల్ సూపర్ ఉమన్ చాలా బావుంది. రచయిత జనార్దన్‌గారికి, ప్రచురిస్తున్న మీకు మా ధన్యవాదములు.

వడ్డి కనక,
వడ్డి వేణూ
మొటూరు

"డైలీ సీరియల్" "సూపర్ ఉమన్" ఉత్తమ కథానిక

"రవిగాననిచో కవిగాంచునే కదా" అని నెలా షక్షం రోజుల నుంచి ధారావాహికంగా పాఠకులకు అందించుచున్న కథానిక "సూపర్ ఉమన్" ప్రతి రోజు ఊహించరాని సన్నివేశాలతో, సరికొత్త మలుపులు త్రిప్పుచూ శరవేగంతో పాఠకుల మనస్సులకు ఆనందాన్ని, చక్కలిగింతలు పెట్టిస్తున్న కవిగారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

గుడిపాటి లక్ష్మీనరసింహారావు
ఆకివీడు (ప.గో.జిల్లా)

సూపర్ ఉమన్ — 58

—అనంతవరం జనార్దన్

"ఏయ్ నీకేనే చెప్పేది. అవతల పెద్దమదుసులు నూత్తండారు. బావుండదు. నువ్ గొడవసేయ మాకు"-అరిశాడు విశ్వం పోలీసుల వైపు చూపుతూ.

"బాబ్బాబు మీరన్నా సెప్పండిబాబూ- మీపెళ్లాలకు మీరు తిండిపెట్ట డంలేదూ- సినిమాలకు సికార్లకు తిన్కబోడం లేదా-ఈ దరిద్రపు నచ్చినోడి లాగా వుంటారా మారాజులు-ఈడికి బుద్ధి సెప్పండి బాబులూ"-పోలీసులవైపు జాపి చేతులు జోడించింది.

"ఉసేయి-పెద్దోల్లముందు నా పరువు తీయ మాకు-నాక్కోపమొచ్చిందో"-అంటూ విశ్వరూపం ప్రదర్శించబోయాడు.

"ఏంజేత్తావురా- ఏంజేత్తవ్" - రెట్టించింది విరిత.

"నేనా-నేనా..." అంటూ నీళ్లు నమిలి "గన్నేరుకాయ నవ్వ తిని చచ్చిపోతాను"- పెద్దగా డిక్లేరు చేశాడు.

"బే...ర్" మంటూ పెద్దగా ఏడుపులంకించుకుంది విరిత. కానిస్టేబుల్ రామలింగానికి వీరావేశ మొచ్చింది.

"ఒరేయ్ కేడీనాయేలా-ఆడగూతుర్ని అట్టా ఏడిపిస్తావ్‌రా"- అంటూ లేశాడు.

"బాబ్బాబు అట్టబుద్ధి సెప్పబాబూ ఈ యదవకు"-అన్నది విరిత.

"లే-ముందులే"- చేతిలోని లాఠీని విశ్వం కళ్ల ముందు ఆడించాడు. విశ్వం భయం భయంగా లేచాడు.

"ముందా తట్టనెత్తిమీద పెట్టుకో యదవా"- మీసం మెలేస్తూ అన్నాడు రామలింగం.

మారు మాట్లాడకుండా తట్టను నెత్తిమీద పెట్టుకున్నాడు.

"ఆ జంగిడి సేత్తో పట్టుకోరా యదవనా యాలా"

అతడు సెప్పినట్లుగా చేశాడు విశ్వం.

ఇదిగో అమ్మాయ్ విను-నానెంబరు నోట్‌చేసుకో ఒకటి ఒకటి ఒకటి - అంటే మూడు ఒకట్ల న్నమాట.-నీపెనిమిటి తాగొచ్చినా, నిన్నుకష్టపెట్టినా టేషన్ కొచ్చి నాతో సెప్పు. ఈడి సెమ్డాలాడతీసి సేతిలో పెట్టేత్తాను. రామలింగమంటే ఏటనుకున్నాడో యదవన్నర యదవ"-మీసం మెలేసి మరీ చెప్పాడు రామలింగం.

"అలానే పోలీసు బాబూ! నీకడుపు నల్లగుండా"- చేతులు జోడించింది విరిత.

"పోలీసుబాబూ అంటే కుదర్దు, నెంబరు సెప్పు-నెంబర్"

"మంచిగ బుద్ధి సెప్పావ్ పిడికి-మూడొకట్ల బాబు- ఆ భగమంతుడు నీకు అన్నీయియ్యాల"

"సరిసరి-ఇంక వెళ్లిపోండి"-మెలికలు తిరుగుతూ అన్నాడు రామలింగం. విశ్వం చొక్కా పట్టుకొని గుంజుకుని లాక్కెళ్లింది విరిత.

"శెభాష్ రామలింగం-ఆలుమగల తగాదా క్షణంలో సెటిల్ చేసావ్- ఏదీ ఓ సిగిరెట్ కొట్టు" అంటూ అతడి భుజంపై చేయివేశాడు మరో కానిస్టేబుల్.

రామలింగం ఏదో చెప్పబోయాడు. ఇంతలో ఇన్‌స్పెక్టర్ అంగలారుస్తూ వచ్చాడు.

"పంచెకట్టుకొని పెద్దపెద్ద మీసాల్తో నల్లటి ముఖంతో వున్నాట్ట అవిశ్వంగాడు. ఇప్పుడే వైర్‌లెస్‌లో మెసేజిచ్చాడు రామగోపాల్ సాల్! వాడెక్కడున్నాడో వెతకండి" అన్నాడు.

రామలింగం గుండె గతుక్కుమంది. అతడి ముఖంలో నెత్తురు చుక్క లేకుండా పోయింది.

జంగిడి నెత్తుకుపోతున్న జంట కనిపిస్తుందేమో నని పార్కులోని బెంచీని ఎక్కి మరీ చూశాడు.

జంగిడి, తినుబండారాల తట్ట మాత్రం భద్రంగా పార్క్ బయటవున్నాయి. కానీ విశ్వం, విరితల జాడ మాత్రం ఎక్కడా కనిపించలేదు.

పదిహేను నిముషాలు గడిచిన తరువాత విరిత ఇంట్లోకి అడుగు పెట్టింది. బయటనుంచి వస్తున్న ఆమెను జూస్తూనే ఉగ్రురాలయింది హరిత. ఆమె కళ్లు ఆందోళనతో నిండివున్నాయి. ఇంట్లోకి బయటికి తీరిక లేకుండా తిరుగుతూ అశాంతితో గడుపుతున్నట్లుగా వున్నదామె వదనం.

"ఎక్కణ్ణుంచి వస్తున్నావ్"హుంకరించింది విరిత.

"బజారు నుంచి"- సాధారణంగా వుండటానికి ప్రయత్నిస్తూ చెప్పింది విరిత.

"నన్నడక్కుండా నువ్వసలు బయటికెందుకెళ్లావ్?"

"నిన్ను అడగడం ఇష్టం లేదుకాబట్టి"

ఊహించని ఈ సమాధానానికి కలవరపడిపోయింది విరిత.

-- ఇంతలో విశ్వం ప్రవేశించాడు.

అతణ్ణి చూస్తూనే హరిత ముఖంలో కత్తిగాటుకు నెత్తురు చుక్క లేకుండా పోయింది. ఆమె ముఖం వెలవెల పోయింది.

"నువ్ పార్కుకు కెళ్లలేదా విశ్వం?"-ముఖంలోని భావాలను బయటకు ప్రదర్శించనీయకుండా అడిగింది హరిత.

"ఏం-వెళ్లలేదని, పోలీసులకు దొరకలేదని బాధపడతున్నావా?"-

విశ్వం గొంతులోని కఠినత్వానికి వణికిపోయింది హరిత.

సమాధానం చెప్పలేక ఆమె కళ్లు క్రిందకు దించేసింది.

"ఎందుకింత ద్రోహానికి పాల్పడ్డావ్-చెప్పు?"-అతడి కంఠం మార్మోగింది.

దెబ్బతిన్న బెబ్బులిలా చూసింది హరిత.

"ద్రోహానికి పాల్పడేది నేను గాదు. నువ్వు-నాకంటూ ఎవ్వరూ మిగల్లేదు. నేను బ్రతికీ ప్రయోజనం లేదు. కానీ ఉద్యమం ఉద్యమం అంటూ నువ్వేం చేస్తున్నావో ఒక్కసారి ఆలోచించావా? అమాయకుల్ని చంపడం, బ్యాంకుల్ని దోచుకోవడం, దోపిడీలు, దొంగతనాలు, హత్యలు-ఎన్నాళ్లిలా? ఈ విశాలమైన దేశాన్ని నువ్వీతుపాకి గొట్టంతో జయించగలుగుతావా?"

"ఎవరు నూరిపోశారు నీకిదంతా?"

"నేను చెప్పను"

"నిన్ను చంపేస్తాను-జేబులోంచి రివాల్వర్ తీసి ఆమెకు గురిపెట్టాడు. విరిత అడ్డుగా నిల్చింది "నో-ప్లీజ్"-అంటూ.

"హరితా-సాయంత్రం దాకా నీకు గడువిస్తున్నాను. నువ్వెందుకు మా ఉద్యమాన్ని దెబ్బతీయాలనుకున్నావ్-నన్నెందుకు పోలీసులకు పట్టివ్వాలనుకున్నావో చెప్పాలి"

ఇంతలో కామ్రేడ్ స్వామి హడావుడిగా వచ్చాడు. వస్తూనే పక్కకు పిలిచి విశ్వం చెవిలో రహస్యంగా ఏదో చెప్పాడు.

"సారి-స్వామీ-ద్రోహి ఎవరో తెలిసిపోయింది. మనం తక్షణం ఇక్కణ్ణుంచి బయటపడాలి. మరి కొద్ది సేపయితే హరిత స్నేహితులు మనల్ని బంధించడానికి రావచ్చు! అంతా బయల్దేరండి"-అన్నాడు.

నిర్ఘాంతపోయి చూస్తున్న హరితతో "నువ్ గూడా"-అన్నాడు విశ్వం.

మరో అయిదు నిముషాల తరువాత ఆ యిల్లు నిర్మానుష్యంగా మారింది. వాళ్లు మరో రహస్య ప్రదేశం వైపు తరలి పోసాగారు.

(ఇంకా ఉంది)

42వ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీ స్మృతిలో...



బాపూ! నీగురించి ఏంచెప్పను?

నీ పేరు చెప్పకుని
నీ నీడ క్రింద బతికి బట్టగట్టి
నిన్ను ఉపయోగపడ్డ మేరకు
వాడుకున్నన్నాళ్ళు వాడుకుని
నీ బోధలను మాత్రం చేతల్లో
నిలువులోతు గోతిలో పాతిపెట్టి
స్వార్థం అవినీతుల అవతారాలుగా
జీవిస్తూ-
నీ విగ్రహాన్ని మాత్రం
నాలుగురోడ్ల కూడలిలో
పక్షుల ఉచ్చిష్టాల క్రింద
నిలువుకాళ్ళపై నిలబెట్టి
నీ జన్మదినం రోజున
ఓ పూలదండ నీమెళ్లో పారేసి
చేతులు దులుపుకున్నారా బాపూ!-
ఆగస్టు పదిహేను 'అర్ధరాత్రి
స్వరాజ్యం'నేతలు!

*** *** ***

ఈ విగ్రహం నీదేనన్న గుర్తు
ఇప్పుడీతరానికెక్కడిదయ్యా!
'బాపూ' అంటే ఓ చిత్రకారుడూ
'గాంధీ' అంటే ఓ రకం బ్రాందీ
'కరంచంద్' అంటే ఓ వడ్డీ వ్యాపారీ
మోహన్‌దాస్ అంటే ఓ ప్లేబాక్ సింగరూ
గుర్తుకొస్తున్న యీ రోజుల్లో
నువ్వెవరివో యీతరం వాళ్ళకేం తెలుసు?
నిన్ను గురించి ఏమని చెప్పను?
అసలు నువ్వెవరికి కావాలిప్పుడు?-
[నీ జయంతులు, వర్ధంతుల సందర్భంలో
(వి)నాయకుల 'తద్దిన' స్మరణలకు తప్ప]

*** *** ***

నీ శిష్యగణంలో
పోయిన వాళ్ళుపోగా
మిగిలిన వాళ్ళల్లో పలువురు
నీ వారసుల్లా పోజులు పెడుతూ
నీపేరిట ఉత్తుత్త భజనలు చేస్తూ
నీకూ, నీ బోధలకూ
పంగనామాలు పెడుతుంటే-
మరోప్రక్క మిడసరి లగ్నంలో
సరికొత్తగా, అఘాయిత్యంగా
పుట్టుకొచ్చిన డ్రామారావులు
ఆషాఢభూతులుగా,
తేనెబూసిన కత్తులై
సినీడైలాగుల హనీలెక్చర్లతో
పలురకాలపగటివేషాలమాటున-
'నీకు అసలు వారసులం మేము
మేమంటూ
మేమేనంటూ' సగర్వంగా బుకాయిస్తుంటే-
అందుకు తిరుగులేని తార్కాణంగా
అంతకంతకూ తమ అధ్వర్యంలో
అదేపనిగా పెంచుతున్న
సారా వినియోగం, అబ్కారీ ఆదాయాలను
నిస్సిగ్గుగా నిలబెడుతుంటే-
హింసను అహింసగా
సత్యాన్ని అసత్యంగా

నీ సత్యాహింసలను పాటిస్తూ,
నాజీ హిట్లరు మానస పుత్రులుగా

తమ పోలీసు రాజ్యాన్ని
'ప్రజారాజ్యం'గా చిత్రిస్తూ
ప్రస్తుత పాలకులకు ప్రత్యామ్నాయం

తామంటూ, తామేనంటూ
గొంతు చించుకుంటూ
వికృత నాట్యం చేస్తుంటే
అల్పస్వార్థంతో, అధికార దుర్దాహంతో

రకరకాల పందిమాగధులంతా

ఈ ఆషాఢభూతులే అపర గాంధీలంటూ

చెక్కభజన సాగిస్తుంటే-
ఫలితంగా రాచకీయాలు నీచకీయాలై
దిశమొలల్తో పచ్చిపచ్చిగా, పిచ్చిపిచ్చిగా
రికార్డుడాన్సులు చేస్తుంటే-
నీవూ, నీ బోధనలూ
అయోమయం పాలౌతూ
మహాకవి శ్రీశ్రీ మాటల్లో
'ఏది సత్యం? ఏదసత్యం?

ఓ మహాత్మా! ఓ మహర్షీ!'
అంటూ వాపోతుంటే-
నీ గురించీ, నీ జీవితం గురించీ
నీ రూపు, చూపు గురించీ
ఈతరం వాళ్ళకేం చెప్పనూ?

*** *** ***

నేటి యీ వికృత, విషాద పరిణామ క్రమంలో
ఛాలెంజి పోజులో వచ్చిపడ్డ యీ ఎన్నికలు
ప్రసవించి ప్రసాదించే
సత్ఫలితాలను గురించి

ఏం కలలు కననూ?
వర్తమాన చట్టబద్ధ
నిరంకుశత్వానికి ప్రత్యామ్నాయంగా
సిసిలైన ప్రజాస్వామ్యం అవతరిస్తుందని
ఎలా ఆశించనూ?
ఈ సరికొత్త ఆషాఢభూతి
మూకల్నీ,
రుద్రాక్ష పిల్లుల్నీ, వాళ్ళకోతల్నీ
ఎలా నమ్మనూ?

*** *** ***

అందుకనే-
నీ విగ్రహం వంక దీనంగా చూస్తూ
నిగ్రహం నిలుపుకోలేక
ఆగ్రహం ఆపుకోలేక
నాదేశ భవితవ్యం గురించి వేదనతో
నా ఆక్రోశం వెళ్ళబోసుకుంటున్నా
నిజంగా నిజం ప్రత్యామ్నాయం కోసం
ఆశగా నిరీక్షిస్తున్నా.

- ఆటం

గ్రామసహాయకులను ఆదుకోండి!

తుంగతుర్తి, జనవరి 29:

గత కొంత కాలంనుండి పంచాయతీరాజ్ శాఖలో గ్రామ సహాయకులుగా పనిచేస్తున్న వారికి నెలకు 150 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గంలో పలువురు గ్రామసహాయకులు ఆరోపిస్తున్నారు. వీధి దీపాల మరమ్మత్తులకు, విద్యుత్ బిల్లు బకాయిలకు సమస్యల పరిష్కారానికి 3 సంవత్సరాల క్రితం వీరిని నియమించడం జరిగింది. వీరికి ఇప్పటివరకు చెల్లించే రు.150 కుటుంబ పోషణకు కూడా సరిపోవడంలేదని, కనీసం 500 రూపాయలైనా ఇవ్వాలని, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నీటితీరువాను రద్దుచేయాలి

తుంగతుర్తి, జనవరి 29:

ఆయకట్టు ప్రాంతాలకు క్రింద సాగు చేసే భూమి పీటయినా నీటి తీరువాను రద్దుచేయాలని నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ తిర్మలగిరి మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ సంకేపల్లి పద్మనాభరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పిదప ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని ప్రకటించారని ఆయకట్టు నీటి తీరువా పన్నులను రద్దు చేస్తే రైతులకు కొంత మేలు జరుగుతుందని, ప్రభుత్వం చెంతనే రైతుల సమస్యను పరిష్కరించాలని శ్రీ పద్మనాభరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



రవీంద్రనాయక్ ఫోటోలోవున్న దృశ్యం

కానిస్టేబుల్ స్మారకబస్ షెల్టర్‌కు

కోరుట్ల, జనవరి 29:

కరీంనగర్ జిల్లా కోరుట్ల మండల పరిధిలోని ఎకిన్‌పూర్ గ్రామంలో ఈ నెల 20 న కానిస్టేబుల్ శ్రీ రవీంద్రనాయక్ స్మారక బస్‌షెల్టర్‌ను కానిస్టేబుల్ శ్రీ నరేందర్‌రాజు ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం జరిగిన సభలో కోరుట్ల సర్కిల్ ఇనస్పెక్టర్ శ్రీ వెంకటనారాయణ ప్రసంగిస్తూ బస్‌షెల్టర్‌కు సహాయ సహకారాలందించిన పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో ధర్మపురి యస్.ఐ. శ్రీ కోటిరెడ్డికి కతులాపూర్ యస్.ఐ. శ్రీ రామయ్య, శ్రీ రవీందర్, మెట్‌పల్లి యస్.ఐ. తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ప్రారంభోత్సవం

కరీంగనర్‌జిల్లా కోరుట్ల మండలంలోని మెట్కెన్‌పూర్ గ్రామంలో బస్‌షెల్టర్ ప్రారంభిస్తున్న శ్రీ నరేందర్‌రాజు. సి.ఐ. శ్రీ వెంకటనారాయణ, రామయ్య, రవీందర్, పాతీరాం, నరసింహారాజు.

స్వాతంత్ర్య సమరయోధులకు సముచిత స్థానం

ఆదోని, జనవరి 29:

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రస్తుతం ఉపేక్షిస్తూ నిర్లక్షం చేయడం జరిగిందని, దేశాభివృద్ధి కార్యక్రమాల్లో వారిని భాగస్వాములుగా చేయాలని, వివిధ కమిటీలలో వారికి ప్రాతినిధ్యం కల్పించాలని, కనీసపు పెన్షను మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఆదోనికి చెందిన ప్రముఖ స్వాతంత్ర మోధుడు శ్రీ పట్టెద వీరన్న కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఆయకట్టు రైతులకు సక్రమ నీరు అందించుటకై ఏర్పరిచిన కమిటీలలో స్వాతంత్ర్య యోధులను సభ్యులుగా తీసుకోవాలని, పట్టణ ప్రాంతాలలో ఆహార సలహా సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని, ల్యాండ్ అసైనుమెంటులో సభ్యులుగాను, జాతీయ పండుగలనాడు సన్మానం, నెలకు 2 సార్లు ముఖ్యమంత్రి కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయాలని గ్రామస్థాయినుండి జిల్లా స్థాయివరకు కాంగ్రెసు పార్టీని పటిష్ఠంచేయుటకు చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్యయోధులకు పెన్షను పెంపు, ఉచిత ప్రయాణ సౌకర్యాలు కలుగుచేయాలని స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పట్టెద వీరన్న విజ్ఞప్తి చేశారు. (కం)

మోత్కూరులో ఘనంగా గణతంత్రవేడుకలు

మోత్కూరు, జనవరి 29:

నల్గొండ జిల్లా మోత్కూరు, ఆత్మకూరు, గుండాల మండల కేంద్రాలలో 41వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26న ఘనంగా జరిగాయి.

ప్రభుత్వ, ప్రజాసంస్థల కార్యాలయాలపైన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఆవరణలలో, బ్యాంకులు, గ్రామపంచాయతీ కార్యాలయాలపై ఈ నెల 26న జాతీయపతాకాలు ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. మోత్కూరు హైస్కూలు ఆవరణలో ఈ వేడుకలు అత్యంత కన్నులపండుగగా మూడు గంటలపాటు నిర్వహించారు.

పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలనుండి వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు తమతమ యూనిఫారాలతో వచ్చి హైస్కూలు ఆవరణలో జరిగిన కవాతులో పాల్గొన్నారు.

వివిధ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు ప్రదర్శించిన జానపద, సాంస్కృతిక నృత్యకళారూపాలు ప్రజలకు కనులవిందు కలిగించాయి. రిపబ్లిక్ దినోత్సవ సభకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. కృష్ణాకరరెడ్డి అధ్యక్షత వహించారు.

నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గుర్రం యాదగిరిరెడ్డి, స్థానిక ఎం.పి.పి. శ్రీ వి. నర్సింహ్మారెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీ. మేక రాజేశ్వరరావు అతిథులుగా విచ్చేశారు.

స్థానిక హైస్కూలు తెలుగుపండితులు శ్రీ అనంతాచారి స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ వి. నర్సింహ్మారెడ్డి, శ్రీ జి. యాదగిరిరెడ్డి, శ్రీ బి. సోములు సభలో ప్రసంగించారు.

మత, ప్రాంతీయ, విచ్ఛిన్నకరశక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని, జాతీయ సమైక్యతకు, దేశభద్రతకు అంకితభావంతో కృషిచేయాలని భారతరాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు విద్యార్థులు, యువతరం పాటుపడాలని వీరు ఉద్బోధించారు.

గుండాలలో

గుండాల మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి. శ్రీమతి రావుల హరితాదేవి మండల రెవిన్యూ కార్యాలయంవద్ద ఎమ్మెల్యే శ్రీ సైదులు, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ వై. రాంరెడ్డి, సహకార సింగల్ విండో కార్యాలయంలో ఈ సంఘం చైర్మన్ ఎం. బాల్‌రెడ్డి, గ్రామపంచాయతి కార్యాలయం ఆవరణలో గ్రామసర్పంచ్ శ్రీ కె. రాజేశ్వర్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ. మారయ్య జాతీయపతాకాలు ఆవిష్కరించి మిఠాయిలు పంచారు.

ఆత్మకూరులో

ఆత్మకూరు మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి శ్రీ కె. నరేందర్ రెడ్డి, మండల రెవిన్యూ కార్యాలయంవద్ద ఎం.ఆర్.ఓ., నాగార్జునా గ్రామీణబ్యాంక్ వద్ద బ్యాంక్ మేనేజర్, స్థానిక జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీ బుచ్చిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ జాతీయ జెండాలు ఎగురవేసి పిల్లలకు మిఠాయిలు పంచి 41వ రిపబ్లిక్ వేడుకలు నిర్వహించారు.

ఆదోనిలోరిపబ్లిక్‌వేడుకలు

ఆదోని మున్సిపల్ హైస్కూలులో జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీ టి. కృష్ణమూర్తిశాస్త్రి త్రివర్ణపతాకావిష్కరణ చేశారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీ సయ్యద్ మహమ్మద్ సర్మద్ గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీ ఆర్. లక్ష్మీపతిశర్మ అధ్యక్షతన సభ జరిగింది. అంతకుముందు స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ జి.ఎస్. రామనాథశర్మ అతిథులకు ఆహ్వానం పలికారు. శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ అధ్వర్యాన ఎన్.సి.సి కేడెట్లు సైనిక వందనాన్ని శ్రీ ఎన్.ఎం.డి. సర్మద్ స్వీకరించారు. శ్రీ ఆర్. లక్ష్మీపతిశర్మ, శ్రీ సర్మద్ రిపబ్లిక్ దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ తమసందేశాన్ని వినిపించారు. విద్యార్థులకు వక్తృత్వ, విచిత్ర వేషధారణ పోటీలు జరిగాయి. విజేతలకు రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ ఆర్.ఎన్. గంగన్న బహుమతులు పంచారు. తెలుగుపండితులు శ్రీ రామకోటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

ఒడుదుడుకుల మునగించిన పత్రిక యజ్ఞయము తన మనంబునకును దా
నా కులకు సంతోషమునకు పర్యాయనము సనమ ధర్మపథములు కల్గున్

ఆంధ్రపత్రిక

శివలింకశంభుప్రసాద్
సంపాదకులు: 1938-1972

రెండు ప్రత్యామ్నాయాలు

గ్లాస్‌నాస్త్, పెరెస్త్రోయికా అనే అణునద్ధశ విస్ఫోటన శక్తిగల రెండు సంస్కరణ వాద ఆలోచనాయుధాలను ప్రయోగించి కమ్యూనిజాన్ని పరీక్షకు పెట్టిన సోవియట్ యూనియన్ అధినేత మిహాయిల్ గోర్బచెవ్ ఇప్పుడు వాటి అనూహ్య, అసాధారణ ప్రభావం వల్ల తన కాళ్ల కింద నేలకూడా కదిలిపోతున్న భయోత్పాత పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. తాను సృష్టించిన వెనుభూతం వికటాట్టహాసానికి తానే భీతిల్లి పోయి వణికిపోతున్నాడు. తాను తెరచిన వరద ద్వారాలు తననే ఉక్కిరి బిక్కిరి చేస్తున్న విచిత్ర పరిణామాన్ని చవిచూస్తున్నాడు.

పోలెండ్, హంగరీ, తూర్పు జర్మనీ, చెకస్లవేకియా, రుమేనియా దేశాలలో రెడ్ ఆర్మీ మౌన ప్రేక్షకత్వంలో కమ్యూనిస్టు ఏకఛత్రాధిపత్యం కోటలు బీటలు వారి కుప్ప కూలిపోగా ఇప్పుడు సోవియట్ యూనియన్‌లోనే రిపబ్లిక్కుల స్వాతంత్ర్య కాంక్ష, జాతుల మధ్య వైషమ్య జ్వాలలు తీవ్రంగా రగులుకొని సోషలిస్టు కూటమికి మొనగా దుగా నిలబడిన సోవియట్ దేశపు సమగ్రతనే సవాలు చేస్తున్నాయి.

తూర్పు యూరపు- దేశాలలో ప్రజలు వీధుల్లోకి వచ్చి వ్యక్తి స్వేచ్ఛను కోరుతూ తిరుగుబాటు జెండా ఎగురవేసినప్పుడు, అక్కడ గల తమ బలగాలకు వగ్గాలు బిగించి, ఆ తిరుగుబాట్లకు ఆశీస్సులు అందదండలు అందించిన గోర్బచెవ్ ఇప్పుడు తన దేశంలో మిన్నంటుతున్న ప్రజా 'విప్లవ' జ్వాలలను ఆర్పడానికి నానా తంటాలు పడుతున్నాడు. పొరుగు ఇంటికి నిప్పంటించితే ఆ నిప్పు అనివార్యంగా తన ఇంటిని కూడా దహించివేస్తుందని తెలుసుకోలేక ఆయన ఇప్పుడీ విధంగా తల్బిబ్బు అవుతున్నాడో లేక ఇట్టి పరిస్థితిని ఏ విధంగా ఎదుర్కోవాలో ముందుగానే నిర్ణయించుకోలేక పోవడం వల్ల ఈ అయోమయానికి గురి కావలసివస్తున్నదో ఇంకా స్పష్టపడలేదు. మొత్తం పదిహేను రిపబ్లిక్కులలో కనీసం నాలుగైదైనా స్వతంత్రదేశాలుగా విడిపోవలసి వచ్చే పరిస్థితిని అతి భయంకర పరిణామంగానే సోవియట్ నాయకత్వం పరిగణిస్తూ ఉన్నది.

ఇరాన్ సరిహద్దులలోని అజర్బైజాన్, ఆర్మేనియా రిపబ్లిక్కుల మధ్య తల ఎత్తి ఆకాశం ఎత్తునే రగులుకున్న జాతి వైషమ్యాలను చల్లార్చడంలో సోవియట్ నాయకత్వం విఫలమౌతున్నది. అలాగే లిథుయానియా, లాట్వియా, ఎస్తోనియా, జార్జియా, మొల్దావియా, అజర్బైజాన్ రిపబ్లిక్‌ల స్వాతంత్ర్య కాంక్షను ఏ విధంగా అణగార్చాలో దానికి పాలుపోవడం లేదు. వీటికి తోడు ఆసియన్ రిపబ్లిక్కులలోని ముస్లిం జనాభాకు యూరోపియన్ రిపబ్లిక్కులలోని క్రైస్తవ ప్రజానీకానికి మధ్య తల ఎత్తిన మత వైషమ్యాలు రష్యా అధినేతలకు తలనొప్పిగా పరిణమించాయి.

అజర్బైజాన్, ఆర్మేనియా రిపబ్లిక్కులు రెండూ ఇరాన్ సరిహద్దులలో ఉన్నాయి. అజర్బైజాన్ ఆసియన్ రిపబ్లిక్కు. ముస్లిం జనాభా అధికంగా ఉన్న రిపబ్లిక్కు. 1920 లో సోవియట్ రెడ్ ఆర్మీ అజర్బైజాన్‌ను గెలుచుకొని తన రిపబ్లిక్కులలో ఒకటిగా మార్చుకొన్నది. పొరుగునే ఉన్న ఆర్మేనియా రిపబ్లిక్‌లోని నఖిచెవాన్ అనే భూభాగం అజర్బైజానీ జాతీయులతో కూడినదని కావడం, అలాగ అజర్బైజాన్‌లోని నగర్నో- కరాబాక్ అనే భూభాగం ఆర్మేనియన్లతో కూడినదే కావడం ఈ రెండు రిపబ్లిక్కుల మధ్య వేడి రాజుకోవడానికి ప్రధాన కారణమయింది. అంతే కాదు అజర్బైజాన్‌లోని ముస్లిం జనాభా సరిహద్దుల కాలవల ఉన్న ఇరానియన్లతో నీయ్య మందడానికి చిరకాలంగా కనుసైగలు చేస్తూ ఉన్నారు. తూర్పు యూరపు దేశాలలో గోర్బచెవ్ పోరోహిత్యంతో సంభవించిన ప్రజాస్వామిక విప్లవాలు అజర్బైజాన్ ప్రజలకు ఊపును, ఉత్సాహాన్ని కలిగించాయి. ఇరాన్‌ను సోవియట్ యూనియన్‌ను విడదీస్తున్న అరాక్స్ నదికి అడ్డంగా ఒక తాత్కాలికమైన వంతెనను నిర్మించుకోవడానికి కూడా అజర్బైజానీయులు సిద్ధపడ్డారు.

సోవియట్ యూనియన్ అధినేత మిహాయిల్ గోర్బచెవ్ తూర్పు యూరపు దేశాలపై తన ఆలోచనల ప్రభావం ఏ విధంగా ప్రతిఫలించిందో మొత్తం పాశ్చాత్య ప్రపంచం తనను ఎంతగా కొనియాడుతున్నదో తలచుకొని మురిసిపోయి తన్మయం చెందుతున్న తరుణంలో లిథునియాలో వేర్పాటువాదం వేయితలల నాగరాజులా విజృంభించింది. ఆయన లిథుయేనియన్ రాజధాని విల్నియస్‌కు వెళ్లి అక్కడ ప్రజలను శాంతపరచడానికి వేర్పాటు వాదాన్ని విడనాడవలసిందని చెప్పి ఒప్పించడానికి ఎంతగానో ప్రయత్నించి విఫలురయారు. ఇంతలోగా అజర్బైజాన్ రాజధాని బకూలో అజర్బైజానీ, ఆర్మేనియన్ జాతుల మధ్య మర్షణలు తీవ్ర రూపం ధరించాయి.

ఇంచుమించు ప్రపంచ దేశాలన్నింటిలోను వివిధ జాతుల, వివిధ భాషల ప్రజలు ఉన్నారు. అలాగే సోవియట్ యూనియన్‌లోను ఉన్నారు.

డబ్బై సంవత్సరాలుగా సోవియట్‌లో సువ్యవస్థితంగా వ్రేళ్ళూనుకొని ఉన్న సోషలిస్టు వ్యవస్థ కూడా జాతుల సమస్యను పరిష్కరించలేకపోయిందని జాతిమత భావాలతో ఒకరినుంచి ఒకరు వేరుపడాలనే తత్వాన్ని అంతమొందించలేకపోయిందని సోవియట్ యూనియన్‌లో నేటి పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఈ లోపం మార్క్సిజం సిద్ధాంతంలోనే ఉన్నదా దానిని అమలు చేసిన విధానాలలో ఉన్నదా అనే సంగతి ఇంత త్వరగా తేలేదికాదు. మొత్తానికి సమష్టి ప్రయోజనం మీద వ్యక్తి స్వేచ్ఛ ప్రాబల్యం వుండకోవడం అంతిమంగా పెట్టుబడిదారీ ప్రజాస్వామ్యానికి మరింత స్పష్టంగా చెప్పాలంటే ధనికస్వామ్యానికే దారితీస్తుంది. ఈసంగతిని గ్రహించి సోవియట్ యూనియన్‌లో వివిధ రిపబ్లిక్కులలో తల ఎత్తిన పరిణామాలను నిరోధించడానికి గోర్బచెవ్ ఇప్పుడు ఆలస్యంగానైనా ప్రయత్నిస్తారో లేక ఇతర తూర్పు యూరపు దేశాలలో మాదిరిగా స్వదేశంలో కూడా ఈ మార్పులను వాటి దారిన వాటిని వదిలేస్తారో వేచి చూడాలి.

ఆర్థిక రంగంలో పోటీని ఆవిష్కరించి ఆర్థిక స్వేచ్ఛతను పారద్రోలాలనే ఉత్సాహంతో చైనా నాయకత్వం 1979లో పాశ్చాత్య ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన దాని ప్రభావం అక్కడి సమాజం మీద ఏ విధంగా ప్రతిఫలించిందో గత ఏడాది తియాన్ అన్మెన్ స్క్వేర్‌లో సంభవించిన పరిణామాలు నిరూపించాయి. ఇప్పుడు అదే మాదిరి అంతకంటే తీవ్రమైన పరిణామాలు సోవియట్ రిపబ్లిక్‌లలో తల ఎత్తాయి.

మిహాయిల్ గోర్బచెవ్ ముందు రెండేరెండు ప్రత్యామ్నాయాలు న్నాయి. ఒకటి తూర్పుయూరపు దేశాల విషయంలో అవలంబించిన పద్ధతి. రెండు తియానాన్మెన్ సందర్భంలో చైనా నాయకులు అనుసరించిన విధానం.

మహాత్ముడు కాదు... మానవుడే

(జనవరి 30 గాంధీజీ వర్ధంతి)

ఆయన మహాత్ముడు కాదు. పాపాత్ముడు కాదు. కేవలం మానవుడు మాత్రమే. కొన్ని మానవ విలువలను నమ్మి ఆ మార్గాన నడిచిన సంక్లిష్ట వ్యక్తిత్వం గల మనిషి. ఏ మత సామరస్యం కోసం రాజకీయాలకు మతాన్ని వాడుకొన్నాడో ఆ మతోన్మాదం చేతిలోనే 1948 జనవరి 30న గాంధీజీ నేలకూలిపోయాడు. మతాల ఆధారంగా రాజకీయ పరిష్కారాలకు ఆయన చేపట్టిన ధోరణు లే నేటి విపరీత రాజకీయ పరిణామాలకు దారితీస్తున్నాయనే చెప్పాలి.

నేటి నాయకుల్లో ఆయన వారసులు లేరు. కేవలం ఆయన పేరు చెప్పి అధికారాన్ని పొందడానికి ప్రయత్నించేవారు మాత్రమే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేస్తున్నారని, కానీ బాపూజీ అందించిన సత్యాహింసల సిద్ధాంతం ప్రపంచ దేశాలకు ఎంతో ఉపయోగపడింది. ఎన్నో ప్రపంచ దేశాల స్వాతంత్ర్య సిద్ధికి రక్తపాత రహిత మార్గాన్ని చూపింది. నీగ్రో జాతి నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ గాంధీజీ అడుగుజాడలలో ఉద్యమాన్ని సాగించాడు. అలాగే 1905లో నార్వే స్వీడన్ దేశాల మధ్య యుద్ధం ఆగడం, 1920-36 సంవత్సరాల మధ్య నూజిలాండ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ సామోయా ప్రజలు అహింసా మార్గంలో విజయం సాధించటం, రష్యా ప్రభుత్వంపై ఫిన్లాండ్ ప్రజలు శాంతి ప్రతిఘటన జరపటం, నేడు ప్రపంచం గొంతువిప్పి అరుస్తున్న అణ్వాయుధాల నిరోధోద్యమం మొదలైనవన్నీ దానికి నిదర్శనాలే.

"నేను కలలు గన్న స్వరాజ్యంలో కుల మత, భేదాలకు ఎలాంటి స్థానమూ లేదు. దాని మీద ధనికుల, పేదవారుల ఆధిపత్యం ఏ మాత్రం ఉండరాదు. ఆ స్వరాజ్యం అందరి క్షేమం కోసమే ఉంటుంది. నేను కలలు గన్న స్వరాజ్యం బీదల స్వరాజ్యం, రాజులు, ధనికులు తమ జీవితావసరాలను ఎట్లా తీర్చుకుంటారో అలాంటి సదుపాయాలు బీదలకు కూడా లభించాలి" అనే గాంధీజీ కలలు కలలుగానే మిగిలిపోయాయి. నానాటికి కుల మతాల ప్రభావాలు పెచ్చు పెరిగిపోతున్నాయి. ధనికులు మరింత ధనికులవుతున్నారు. పేదవాడు కష్టాలకష్టంలో కాలిపోతున్నాడు. మత సామరస్యత సాధించటంలో ఆయన ఎన్నుకున్న మార్గాలలో పూర్తిగా విఫలం అయిన మహాత్ముడు కాదు. పాపాత్ముడు కాదు. కేవలం మానవుడు మాత్రమే. కొన్ని మానవ విలువలను నమ్మి ఆ మార్గాన నడిచిన సంక్లిష్ట వ్యక్తిత్వం గల మనిషి. ఏ మత సామరస్యం కోసం రాజకీయాలకు మతాన్ని వాడుకొన్నాడో ఆ మతోన్మాదం చేతిలోనే 1948 జనవరి 30న గాంధీజీ నేలకూలిపోయాడు. మతాల ఆధారంగా రాజకీయ పరిష్కారాలకు ఆయన చేపట్టిన ధోరణు లే నేటి విపరీత రాజకీయ పరిణామాలకు దారితీస్తున్నాయనే చెప్పాలి.

నేటి నాయకుల్లో ఆయన వారసులు లేరు. కేవలం ఆయన పేరు చెప్పి అధికారాన్ని పొందడానికి ప్రయత్నించేవారు మాత్రమే. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేస్తున్నారని, కానీ బాపూజీ అందించిన సత్యాహింసల సిద్ధాంతం ప్రపంచ దేశాలకు ఎంతో ఉపయోగపడింది. ఎన్నో ప్రపంచ దేశాల స్వాతంత్ర్య సిద్ధికి రక్తపాత రహిత మార్గాన్ని చూపింది. నీగ్రో జాతి నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ గాంధీజీ అడుగుజాడలలో ఉద్యమాన్ని సాగించాడు. అలాగే 1905లో నార్వే స్వీడన్ దేశాల మధ్య యుద్ధం ఆగడం, 1920-36 సంవత్సరాల మధ్య నూజిలాండ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ సామోయా ప్రజలు అహింసా మార్గంలో విజయం సాధించటం, రష్యా ప్రభుత్వంపై ఫిన్లాండ్ ప్రజలు శాంతి ప్రతిఘటన జరపటం, నేడు ప్రపంచం గొంతువిప్పి అరుస్తున్న అణ్వాయుధాల నిరోధోద్యమం మొదలైనవన్నీ దానికి నిదర్శనాలే.

"నేను కలలు గన్న స్వరాజ్యంలో కుల మత, భేదాలకు ఎలాంటి స్థానమూ లేదు. దాని మీద ధనికుల, పేదవారుల ఆధిపత్యం ఏ మాత్రం ఉండరాదు. ఆ స్వరాజ్యం అందరి క్షేమం కోసమే ఉంటుంది. నేను కలలు గన్న స్వరాజ్యం బీదల స్వరాజ్యం, రాజులు, ధనికులు తమ జీవితావసరాలను ఎట్లా తీర్చుకుంటారో అలాంటి సదుపాయాలు బీదలకు కూడా లభించాలి" అనే గాంధీజీ కలలు కలలుగానే మిగిలిపోయాయి. నానాటికి కుల మతాల ప్రభావాలు పెచ్చు పెరిగిపోతున్నాయి. ధనికులు మరింత ధనికులవుతున్నారు. పేదవాడు కష్టాలకష్టంలో కాలిపోతున్నాడు. మత సామరస్యత సాధించటంలో ఆయన ఎన్నుకున్న మార్గాలలో పూర్తిగా విఫలం చెందాడు. మనిషిలో అధునిక వైజ్ఞానిక ఆలోచన తీసుకురాకుండా, సాంస్కృతిక వేడాలు గ్రహించకుండా ఆయన వ్యవహరించిన తీరేదానిని ప్రధాన కారణంగా భావించవచ్చు. హిందూ-ముస్లింల మధ్య తలెత్తిన కొట్లాటలను నివారించడానికి ఒకసారి తూర్పు బెంగాలు పర్యటించి నిరాహారదీక్షలు పూనాడు. కానీ ప్రయోజనం లేకపోయింది. తిరిగి "ఈశ్వర్ అల్లా- తేరేనామ్" నినాదాన్ని తెచ్చాడు. అది కూడా పని చేయలేదు. విపరీతంగా ఆయన సెక్యులరిజం భోదించాడు. మతం వ్యక్తిపరంగా వుండాలని చెప్పాడు. కానీ గాంధీ ఆ మాటలను గ్రహించడానికి చాలా ఆలస్యం చేసాడు. దీనికి ఆయన అశాస్త్రీయ ధోరణు లే కారణం.

రాజకీయాలలో గోపాలకృష్ణ గోఖలేను గురువుగా భావించిన గాంధీ దక్షిణాఫ్రికా జీవితం అతి పెద్ద మలుపుగా మారింది. అక్కడ జాతి విచక్షణ ఆయన పోరాటానికి మార్గం వేసింది. సత్యాగ్రహం, అహింసా పోరాటం అనే ఆయుధాలు దొరికాయి. దీనికి తోడుగా రస్కిన్, థోరో, టాల్‌స్టాయి రచనలు ఆయన్ని ప్రభావితం చేశాయి. దీనితో తన రాజకీయ ఆలోచనలకు పునాది వేసుకున్నాడు. ఈ భావాలనే చివరకంటూ గాంధీ కొనసాగించాడు. ఈ విధానాలతోనే ఇండియాలో కూడా స్వతంత్ర పోరాటాన్ని చేపట్టాడు.

కాంగ్రెస్‌లో గాంధి యించుమించు నియంతగానే వ్యవహరించాడు. ఏ విషయంలోనైనా తన అభిప్రాయాలను నెగ్గించుకోవడానికి ప్రయత్నించేవాడు. ప్రతిదానికి నిరాహారదీక్షలు చేపట్టేవాడు. గాంధీలోని అశాస్త్రీయ భావాలకు నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగోర్‌లు తీవ్ర నిరసన తెలిపేవారు. కానీ ఆయనలోని అకుంఠితదీక్ష, ఎదుటివారిని ఒప్పించే నేర్పు, కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆయన చేతిలోనే ఉంచుకోవడానికి ఉపయోగపడ్డాయి. దేశంలో సేవచేసుకుపోయిన అంటరానితనం రూపుమాపడానికి జీవితమంతా కృషిచేశాడనే విషయం విస్మరించరానిది. అలానే సామాన్యులను సైతం స్వతంత్ర పోరాటంలో పాల్గొనేటట్లు చేయటంలో ఆయన ఒక పెద్ద ఆకర్షణగా పనిచేశాడు.

1869 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించిన గాంధీ చిన్నతనంలో అందరు విద్యార్థులులానే అనేక దుర్వ్యసనాలకు, దురలవాట్లకు అలవాటు పడ్డాడు. కానీ ఆయనలో పనిచేసిన 'అల్మ్ విమర్శ' గాంధిని ఒక ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దింది. బ్లావట్స్కీ, అనిబీసెంట్‌లతో పరిచయం ఏర్పడటం వల్ల ఆయనలో జాతీయ భావాలు బలపడడానికి దోహదపడ్డాయి. పోరాటాల్లో ఆయన పొందిన ఎదురుదెబ్బలు, జైలు జీవితాలు గాంధీలో మరింత పట్టుదలను పెంచాయి. విదేశీవస్త్ర బహిష్కరణ, ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహాల ద్వారా 'క్విట్ ఇండియా' పిలుపుతో దేశానికి స్వరాజ్యం సాధించడానికి నాయకత్వం వహించాడు.

"మన లక్ష్యం రాజ్యాధికారం కాదు. రాజ్యాధికారం అనేది ప్రజా జీవితానికి ఉపయోగపడి వారి పరిస్థితులను చక్కపరచడానికి ఏర్పడే సాధనం మాత్రమే. రాజ్యాధికారం అంటే ప్రజా ప్రతినిధుల ద్వారా దేశ జీవితాన్ని అదుపులో ఉంచే శక్తి" అని గాంధీజీ చెప్పారన్నాడు. ప్రజా ప్రతినిధులు నీతినియమాలతో వ్యవహరించాలి. మచ్చలేని వారు మాత్రమే పదవులలో కొనసాగాలి. ఆత్రితక్షప్రపాతం, బంధుప్రీతి పాలకవర్గంలో పెరిగిపోతే అవన్నీటికు దారితీస్తుందని హెచ్చరించాడు. రాజ్యం, ప్రభుత్వం, పార్టీలు, చట్టా మనిషిలోని మంచితనాన్ని కప్పివుచ్చే విధంగా ప్రవర్తించకూడదు. మానవుణ్ణి బలవంతపెట్టి పని చేయించకూడదు. వత్తిడి హింసకు మార్గం చూపుతుంది. ఈ పరిపాలనా చట్రంలో మనిషి స్వేచ్ఛనుకోల్పోతాడు. ఇచ్ఛికంగా వికసించే రీతుల్ని కోల్పోతాడు. దీనివల్ల సమాజం కోల్పోయిన మానవుడు చివరకు తిరుగుబాటుకు దారితీస్తాడు. కాబట్టి మనిషి స్వేచ్ఛను హరించవేయటం మంచి పద్ధతి కాదని గాంధీ పదే పదే నొక్కి చెప్పాడు. ఈ విషయాన్నే గాంధీ, వినోభా, జయప్రకాశ్‌లు సర్వోదయాన్ని సృష్టించారు.

గాంధీజీలో కొన్ని సుగుణాలు ఉన్నాయి. తన తప్పిదాన్ని ఒప్పుకోవడటమేకాదు. తెలియనిదాన్ని నేర్చుకోవడానికి కూడా వెనుకాడేవాడు కాదు. కార్ల్ మార్క్స్‌లా కమ్యూనిస్టు తత్వవేత్తకాకపోయినా, ఆయన కమ్యూనిజాన్ని ఆకళింపుకున్నాడు. వేనుగు, బెర్ట్రాండ్ రస్సెల్ లాంటి హేతువాదిగా జీవించకపోయినా, ప్రతిదాన్ని హేతుబద్ధంగా పరిశీలించాడు. మహాత్ముడు ఉత్కృష్ట మానవతావాది. కానీ ఎం.ఎన్. రాయ్ వలె మానవతా వాద ప్రచారం సాగించలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే- అన్నీ తత్వాల సారాంశాలను తనలో అంతర్లీనమొనరించుకొన్నాడు. కానీ వీటితో పాటే అశాస్త్రీయ ధోరణు లను కూడా కొన్ని విషయాలలో అవలంబించాడు.

- ముత్యాలప్రసాద్

ఆటబొమ్మ ఖరీదు 25 లక్షలు

1989లో లండన్ సోత్‌బీస్‌వద్ద జరిగిన వేలంలో ఈ ఆట బొమ్మకు ఇరవై అయిదు లక్షల రూపాయల ధర పలికింది. 1909 నాటి ఈ బొమ్మను మేడినావి యర్నీపై మొత్తం చెల్లించికొన్నాడు. ఫ్రాన్సులో తాను ప్రారంభించబోయే బాలమ్యూజియంలో ఈ అతిపెద్దవైన ఆటబొమ్మను ప్రదర్శనకు పెడతాడట!

ఒకే ఓవర్‌లో హాఫ్ సెంచరీ

1968-69 సంవత్సరంలో జరిగిన క్వీన్స్‌లాండ్ కంట్రీ క్రికెట్ పోటీలో గ్రేట్ వేసిన ఒక ఓవర్‌లో మోర్లే అనే ఆటగాడు అరవై రెండు పరుగులు చేశాడు. ఓవర్‌కు ఆరు బంతులుకాక ఆ పోటీలో ఓవర్‌కు ఎనిమిది బంతులు వేయాలని నిర్ణయించారు. ఎనిమిది బంతుల్లో ఎనిమిది సిక్స్‌లు కొట్టినా యాభై నాలుగు పరుగులే అవుతాయిగా అనే అనుమానం రావచ్చు. అయితే గ్రేట్ ఆ ఓవర్‌లో నాలుగు నోబాల్స్‌కూడా వేశాడు. దీంతో మొత్తం తొమ్మిది పిక్సర్స్, రెండు బౌండరీలు కొట్టి వెరసి అరవై రెండు పరుగులు చేశాడు. అంటే ఒకే ఓవర్‌లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడన్నమాట.

ఉపాధికల్పన కేంద్రాలా? నిరుద్యోగగణన కేంద్రాలా?

ఉపాధికల్పన పులుదేశాలలో పలు రకాలుగా వున్నది. సోషలిస్టు కమ్యూనిస్టు దేశాలలో ఉపాధికల్పన అందరికి కల్పించటం ఆ ప్రభుత్వాల విధి, బాధ్యత. మనదేశంలో మాత్రం ఉపాధికల్పన రాజ్యాంగంలోని ఆదేశక సూత్రాలలో మాత్రమే ఇమిడి వున్నదికాని ప్రాథమిక హక్కులలో మాత్రం చేర్చటం జరుగలేదు. ఆదేశక సూత్రాలనే పకడ్బందిగా మన ప్రభుత్వాలు నెరవేర్చలేక పోతున్నాయి. ఇటీవల జరిగిన తొమ్మిదవ పార్లమెంటు ఎన్నికలలో వివిధ పార్టీల ప్రణాళికలలో ఉపాధికల్పనను రాజ్యాంగ హక్కుగా చేస్తామని వాగ్దానాలు మాత్రం చేస్తారు. ఆర్థికంగా వెనుకబడిన మన దేశంలాంటి అత్యధిక జనాభాగల దేశంలో ప్రతివ్యక్తికి ఉపాధికల్పన సమకూర్చటం చాలా కష్టతరమైన విషయం.

నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉపాధి కల్పించే సంస్థలుగా ఉపాధి కల్పనా కార్యాలయాలను (ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజ్) ప్రభుత్వం స్థాపించింది. 1975వ సంవత్సరంకు ఎంతో మందికి ఉపాధిని చూపించిన ఇవి నేడు నిరుద్యోగుల నమోదు కేంద్రాలుగా తయారయినాయి. దీనికి కారణం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ బ్యాంకులు, ఇతర ప్రభుత్వ, ప్రయివేట్ రంగసంస్థలుతమ నియామకాల కోసం సర్వీసు కమిషన్‌ల ద్వారానూ, రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారానూ, పత్రికా ప్రకటనల ద్వారానూ నేరుగా వివిధ పద్ధతులలో ప్రతిభవున్న అభ్యర్థులను ఎంపిక చేసుకొనటం వలన ఈ ఉపాధికల్పన కార్యాలయాలు తమ ఉనికినే కోల్పోవటం జరుగుచున్నది.

దేశవ్యాప్తంగా విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్య సుమారు నాలుగు కోట్లవరకు ఉంటుందని నేషనల్ ఎంప్లాయిమెంట్ సర్వీసు కార్యాచరణ బృందం అంచనా వేసింది. ఇది కేవలం ఉపాధి కల్పన కార్యాలయాలలో అధికారికంగా నమోదు అయిన సంఖ్య మాత్రమే కాని దేశం మొత్తం మీద వున్న నిరుద్యోగుల సంఖ్య ఇంకా హెచ్చు మొత్తంలోనే ఉంటుంది. ప్రతి ఐదు సంవత్సరాలకు నమోదు అవుతున్న నిరుద్యోగుల సంఖ్యను పరిశీలిస్తే దాదాపు 35 శాతం పెరుగుదల కన్పిస్తున్నది. ప్రతి సంవత్సరం ఈ పెరుగుదల ఏడు శాతం చొప్పున కన్పిస్తున్నది. 1988 నాటికి దేశవ్యాప్తంగా వున్న 840 ఉపాధికల్పన కేంద్రాలలో నమోదైన నిరుద్యోగుల సంఖ్య సుమారు నాలుగు కోట్లు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 23 జిల్లాలలో వున్న 44 ఉపాధి కల్పనా కేంద్రాలలో 1989 సెప్టెంబరు నాటికి నమోదు అయిన నిరుద్యోగుల సంఖ్య 28,18,501.

మన రాష్ట్రంలో 1956వ సంవత్సరంలో 12 ఉపాధికల్పనా కేంద్రాలు ఉండగా నేడు ఈ కేంద్రాలు 44కి పెరిగాయి. జిల్లా ఉపాధి కల్పనా కేంద్రాలు 25, ఉప ఉపాధికల్పన కేంద్రాలు పదమూడు, విశ్వవిద్యాలయాల స్థాయిలో పనిచేసే ఉపాధి కల్పనా కేంద్రాలు మూడు, వృత్తి, కార్యనిర్వాహక ఉపాధి కల్పన కేంద్రం ఒకటి, వికలాంగుల కోసం ప్రత్యేక ఉపాధి కల్పన కేంద్రం ఒకటి, షెడ్యూల్డు కులాలు మరియు తెగలవారి కోసం ఉపాధి కల్పన కేంద్రం ఒకటి నేడు రాష్ట్రంలో పనిచేస్తున్నాయి.

గతంలో ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థలు విధిగా తమకు కావలసిన అభ్యర్థులకు ఈ ఉపాధి కల్పన కేంద్రాల ద్వారా నియామకాలు జరిపేవి. ప్రస్తుతం అటువంటి పరిస్థితి కానరావటం లేదు. ఈ కేంద్రాలలో ప్రతి సంవత్సరం నమోదు కాబడే సంఖ్య పెరగటమే కాని వీటి ద్వారా ఉద్యోగాలు పొందే వారి సంఖ్య మాత్రం పెరుగుటలేదు. ఈ కార్యాలయాలలో నమోదు చేసుకున్న అభ్యర్థుల సీనియారిటీ ప్రాతిపదికగా జాబితాను తయారు, దాని ప్రాతిపదికగా అభ్యర్థులకు సమాచారాన్ని కాల్ లెటర్ ద్వారా తెలియపరుస్తారు. వీరైనా ఒక సంస్థ నుంచి ఫలానాపోస్టు ఖాళీగా వున్నది, దానికి అర్హత కల్గిన అభ్యర్థుల పేర్లను సంపవలసినదిగా ఈ-కార్యాలయానికి తెలియపరిస్తే, అప్పుడు ఈ కేంద్రంవారు ఒక పోస్టుకి ఇరవైమంది అభ్యర్థులను సీనియారిటీ ప్రాతిపదికగా జాబితాను తయారు చేయించి పంపిస్తారు. కాగా దీనిలో రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులు వున్నచో వారిపేర్లు సీనియారిటీలో లేకపోయినప్పటికి పంపించటం జరుగుతుంది. ఓపెన్ కేటగిరిలో వున్న అభ్యర్థి, రిజర్వేషన్ అభ్యర్థికన్నా ఎంత సీనియర్ అయినా కాల్‌లెటర్ పంపించటం జరగదు. ఈ రిజర్వేషన్ కేటగిరీలు ఎనిమిది. మొదటిది ప్రాధాన్యత, ప్రాబేషనరిగా గుర్తింపు పొంది తొలగించబడిన ఉద్యోగులకు, వికలాంగులైన మాజీ సైనికులకు. రెండవ ప్రాధాన్యత యుద్ధంలో చనిపోయిన సైనికుల పిల్లలకు. మూడవ ప్రాధాన్యత జనాభా లెక్కల సేకరణలో పని చేసిన అభ్యర్థులకు. నాలుగవ ప్రాధాన్యత బర్మా కాందిశీకులకు. ఐదవ ప్రాధాన్యత శాత్కాలికంగా తొలగించిన ఉద్యోగులకు. ఆరవ ప్రాధాన్యత మాజీ సైనికులకు, ఏడవ ప్రాధాన్యత రక్షణశాఖలో పని చేస్తున్న కుటుంబీకులకు, ఎనిమిదవ ప్రాధాన్యత వర్ణాంతర వివాహము చేసుకున్న షెడ్యూలు కులాలు, తెగలకు వర్తిస్తుంది. ఇదిగాక యస్.సి., యస్.టి., బి.సి. రిజర్వేషన్లు మామూలే. ఏ విధమైన రిజర్వేషన్ల కేటగిరి లేని అభ్యర్థుల పేర్లు వీటి అన్నిటి తరువాతనే పరిశీలించటం జరుగుతుంది. నియమావళి ననుసరించి అర్హత, సీనియారిటీ, రిజర్వేషన్ కేటగిరి అయినచో ఆ కేటగిరి ననుసరించి అభ్యర్థులకు కాల్‌లెటర్ ద్వారా సమాచారాన్ని పంపిస్తారు. నెలరోజుల పిదప తిరిగి మరియొక కాల్‌లెటర్ పంపటం జరుగుతుంది. ఆ విధంగా నెలరోజులలో మూడు సార్లు కాల్ లెటర్ పంపించి, అప్పటికి ఆ అభ్యర్థికి ఉద్యోగం రానిచో ఆ అభ్యర్థికి కాల్ లెటర్లు పంపించటం ఆపివేసి, రెండు మూడు నెలల తరువాత అవకాశం చూసుకొని కాల్‌లెటర్ పంపిస్తారు. కాగా ప్రస్తుతం ఈ కేంద్రాలలో నమోదు చేయించుకొన్న పది, పదిహేను సంవత్సరాలు పూర్తికావస్తున్నా కాల్‌లెటర్‌కు నోచుకోని ఎందరో అభ్యర్థులు వున్నారు.

అనలు ఉపాధికల్పన కేంద్రాల ద్వారా నియామకాలు చాలా తక్కువ కాగా వీటిలో అవినీతి పాలు మాత్రం ఎక్కువ. అభ్యర్థుల సీనియారిటీని తమకు అనుకూలమైన విధంగా మార్చుదల చేసి, అనుకూలమైన అభ్యర్థులకు ఉద్యోగ నియామకాల కొరకు కాల్‌లెటర్ పంపించే సంఘటనలు నేడు ఈ కేంద్రాలలో కోకొల్లలుగా జరుగుచున్నవి. ఇటీవల మన రాష్ట్ర కార్మిక మంత్రి 1989 డిసెంబరు 23వ తేదీన ఆకస్మికంగా మెదక్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేయగా, అనేక అక్రమాలు జరుగుతున్నట్లుగా ప్రాథమిక ఆధారాలు లభ్యమైనాయి. అభ్యర్థుల సీనియారిటీని పరిగణలోకి తీసుకొనకుండా అక్రమాలకు పాల్పడుచున్నట్లుగా ప్రాథమిక సమాచారం లభ్యమయిన కారణంగా ఈ కార్యాలయం పైళ్లను తన వెంట తీసుకుని వెళ్ళి, జరిగినటువంటి అవకతవకలపై విచారణకు ఒక కమిటీని నియమించనున్నట్లుగా మంత్రి తెలియజేశారు.

మన రాష్ట్రంలో ఉపాధి కల్పన కార్యాలయాలు ఎందువలన నిర్వీర్యమైపోతున్నాయంటే, విద్యా సౌకర్యాలు పెరిగిన దృష్ట్యా వున్న నిరుద్యోగులలో అత్యంత ప్రతిభకల వారిని ఎంపిక చేసుకొనేందుకై సర్వీసు కమీషన్లు, రిక్రూట్‌మెంట్ బోర్డులు అత్యాధునికమైన పద్ధతులలో ఎంపిక చేసుకుంటున్నాయి. కొన్ని సంస్థలు స్వతంత్రంగా పరీక్షలను నిర్వహించి ఉద్యోగ నియామకాలను జరుపుకోవటంతో ఉపాధికల్పన కేంద్రాలు వెలవెలబ

విజిలెన్సు అధికారులు పద్ధతులు మార్చుకోకపోతే ప్రజాఉద్యమం

ఆదోని, జనవరి 29: కర్నూలు జిల్లా వాణిజ్యపన్నుల విజిలెన్సు అధికారులు వర్తకులపై వేధింపుచర్యలపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలనీ, అధికారులు తమ పద్ధతులు మార్చుకోవాలనీ లేకున్న వాణిజ్యసంస్థల బంద్‌కు పిలుపు ఇవ్వడమేగాక ప్రజా ఉద్యమం లేవదీయడం జరుగుతుందని ఆదోనిపట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవసెట్టి ప్రకాష్ హెచ్చరించారు.

ఆదోని పట్టణం ప్రత్తి, వేరుసెనగ, నూనె వ్యాపారంలో రెండవబొంబాయిగా ప్రసిద్ధి చెందింది. ప్రతినెల సుమారు 80 లక్షల రూపాయలు వాణిజ్యపన్నులు వసూలు అవుతున్నట్లు అంచనా. అయినా వాణిజ్యపన్ను జిల్లా విజిలెన్సు అధికారులు చిన్న కిరాణా కొట్టునుండి పెద్ద వ్యాపారస్థుల వరకూ దాడులు నిర్వహించి మామూళ్ళు అడగడం, లేదంటే పెనాల్టీలు విధించడం లేదా కేసులు బనాయించి కర్నూలు కార్యాలయం చుట్టూ తిప్పడం సహజమైంది. అక్రమరవాణా ద్వారా రోజుకు లెక్కలేనన్ని వేరుసెనగమూసె, వేరుసెనగవిత్తనం, ధాన్యం లారీలు పన్నులు చెల్లించకుండా బిల్లులు, వేబిల్లులు లేకున్నా, పొరుగురాష్ట్రాలకు తరలిస్తున్నా వాటిపై నిఘాలేని విజిలెన్సు అధికారులు, ఊరువేరు కలిగి అన్ని లెక్కలు చూపు వ్యాపారం చేసే వ్యాపారస్థులపై దాడులు చేయడం గర్హించదగినదని శ్రీ దేవసెట్టి ప్రకాష్ అన్నారు. కర్నూలుజిల్లా విజిలెన్స్ అధికారుల వేధింపు చర్యలపై ప్రభుత్వం చర్య తీసుకోవాలనీ అధికారులు తమ పద్ధతులు మార్చుకోవాలనీ లేనియెడల వాణిజ్యసంస్థల బంద్‌కు పిలుపునిచ్చి ప్రజాఉద్యమం లేవనెత్తటం జరుగుతుందని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రకాష్ హెచ్చరించారు. (కం)

రెవెన్యూబోర్డుకాలనీలో పట్టాభూమిలో గుడిసెలు

హైదరాబాద్, జనవరి 29: మలక్‌పేట నియోజకవర్గంలోని రెవెన్యూబోర్డు కాలనీలో ప్లాట్ నెం.34, 55లను కొందరు వ్యక్తులు అక్రమించారని కాలనీ సంక్షేమసంఘం కార్యదర్శి శ్రీ కె.వి.ఎల్.ఎన్.ఎ.శాస్త్రి ఆరోపించారు. ఇది అసలు మురికివాడకాదని, సర్వే నెం.314లో ఉన్న భూమిస్థలం వివాదంగా హూరి కోర్టులో వుందని, అచ్చటి వాతావరణాన్ని గుడిసెవాసులు కలుషితం గావిస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

కొందరు రాజకీయ నాయకులు ఈ స్థలమంతా "మురికివాడ" అంటూ నిజాన్ని వక్రీకరించి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని, ప్లాట్ నెం.34 యజమాని కార్పొరేషన్, పోలీసుల సహాయంతో గుడిసెలు తొలగించారని శ్రీ శాస్త్రి వివరించారు. కానీ ఎం.ఎల్.ఎ, కార్పొరేటర్ మద్దతునివ్వగా గుడిసెలు మళ్ళీ వేశారని, పైగా దౌర్జన్యానికి దిగుతున్నారని, ఆ పరిసరాలలో మరుగుదొడ్లుకూడా నిర్మించారని ఆయన అన్నారు.

ప్రభుత్వం కల్పించుకొని వెంటనే ఆ ప్లాట్లనుంచి ఆక్రమణదారులను ఖాళీ చేయించాలని, పోలీసు రక్షణనివ్వాలని కార్యదర్శి శ్రీ శాస్త్రి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మెదక్‌లో ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రారంభం

మెదక్, జనవరి 29: మెదక్ పట్టణంలో సోమవారంనాడు 400ఎల్. ఆటోమేటిక్ ఎక్స్ఛేంజ్‌కి ఆంధ్రప్రదేశ్ సీఫ్ జనరల్ మేనేజర్, టెలికమ్యూనికేషన్స్ అధికారి శ్రీ ఎం.ఆర్.సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు.

ఇంతకు ముందే హైదరాబాద్-మెదక్‌ల మధ్య 120 ఛానల్ డిజిటాన్ మైక్రోవేవ్ సమాచార పద్ధతి ప్రవేశపెట్టారు. ఎన్.టి.డి సౌకర్యం కూడా త్వరలోనే కల్పిస్తారు. జనవరిలో మెదక్ ఫోన్ వినియోగదారులకు 80 నూతన కనెక్షన్‌లు కల్పించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్లు డా.జి. గోపాలకృష్ణ, శ్రీ ఆర్.రంగనాథన్, శ్రీ కె.మురళీకృష్ణ, శ్రీ జి.గోపాలన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలలో జోగిపేట గెలుపు

జోగిపేట, జనవరి 29: (నవవార్త) అందోలు మండలంలోని సంగుపేట గ్రామంలో స్థానిక చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో గత ఆదివారం నాడు జరిగిన తాలూకాస్థాయి క్రికెట్ పోటీలలో జోగిపేటకు చెందిన శాహరబ్ యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి నాయకత్వాన ప్రథమస్థానాన్ని పొందగా ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ జోగిపేట వారు ద్వితీయ స్థానాన్ని పొందారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా శ్రీ నవీన్‌కుమార్ ఎన్నికయ్యారు.

ఈ తాలుకాస్థాయి క్రికెట్‌పోటీలలో విజయం పొందినవారికి అందోలు మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ గౌతం రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలను నిర్వహించిన పులుకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బస్వరాజ్ ఈ క్రీడలు ద్విగుణీయంగా జరగడానికి సహకరించిన అన్ని వర్గాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివారంరాత్రి నగరానికి వచ్చిన బి.జె.పి నాయకుడు శ్రీ ఎ.బి.వాజ్‌పేయికి స్వాగతం పలుకుతున్న రాష్ట్ర బి.జె.పి అధ్యక్షుడు శ్రీ వెంకయ్యనాయుడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ నరేంద్ర.

పాకిస్తాన్‌కు వాజ్‌పాయ్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29: : కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ ప్రభుత్వం అంతర్జాతీయ సమస్యగా చేయాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందని పార్లమెంట్‌లో బి.జె.పి. నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ హెచ్చరించారు.

ఆదివారం రాత్రి లేక్‌వ్యూ అతిథి గృహంలో ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ సమస్యగా పాకిస్తాన్ తీసుకువస్తే కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ చేసి ఆక్రమించిన భూభాగంనుండి పాక్ సైన్యాలు వైదొలగటానికి భారతదేశం డిమాండ్ చేసే అవకాశం వస్తుందని అన్నారు.

1971లో భారత్ - పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధ వాతావరణ పరిస్థితులు కంటే ప్రస్తుతం జమ్మూ-కాశ్మీర్‌లో పరిస్థితులు దారుణంగా వున్నాయని శ్రీ వాజ్‌పాయ్ వివరించారు.

భారతదేశం పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలని అభిలషించటంలేదనీ, అయితే పాకిస్తాన్ భారత్‌పై యుద్ధానికి తలపడితే తగిన రీతిలో భారతదేశం సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు. పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ఇటీవల ఢిల్లీలో కాశ్మీర్ విషయంలో భారతదేశానికి అల్టిమేటమ్ యిచ్చారని ఆయన తెలిపారు.

జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా వైఫల్యాలవల్లనే కాశ్మీర్‌లో హింసాదౌర్జన్య కాండ చెలరేగిందని ఆయన అన్నారు. జాతి వ్యతిరేక శక్తులు హింసాకాండను యథేచ్ఛగా కొనసాగిస్తున్నాయన్నారు.

జమ్మూ-కాశ్మీర్‌లో ప్రస్తుతం పరిస్థితి విషమించటానికి గత రెండేళ్ల నుంచి కేంద్రంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమనీ, ఈ విధానాలవల్లే విద్రోహశక్తులు గృహదహనాలు, దోపిడీలకు పాల్పడటానికి అవకాశం యేర్పడిందనీ, జాతీయ సమైక్యతను దగ్ధం చేయటం, బహిరంగంగా భద్రతా దళాలపై దాడులు చేసే పరిస్థితి నెలకొని వుందని ఆయన అన్నారు. కాశ్మీర్‌లో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితిపై మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ చేస్తున్న ప్రకటనలు బాధ్యతారహితంగా వున్నాయన్నారు. పంజాబ్‌లో జరుగుతున్న మారణకాండకు గతంలో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం అనుసరించిన విధానాలే కారణమని ఆయన అన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లో విదేశీశక్తులు చొరబడి విధ్వంసకాండను కొనసాగిస్తుంటే మాజీ కేంద్ర మంత్రి శ్రీ బూటాసింగ్ గత రెండేళ్లలో కాశ్మీర్‌లో ఒక్కసారికూడా పర్యటించలేదన్నారు. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వుంటానని చెప్పిన కాంగ్రెస్ (ఐ) పార్టీ కాంగ్రెస్ తదితర సమస్యల విషయంలో సహకారాన్ని అందించకుండా రాజకీయ లబ్ధికి ప్రాకులాడుతుందన్నారు.

కాశ్మీర్ సమస్య కేవలం హిందూ ముస్లిమ్‌ల సమస్య మాత్రమే కాదనీ భారతదేశం సమగ్రత భద్రతలకు సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రధానిగా శ్రీమతి బెనజీర్ భుట్టో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సిమ్లా ఒప్పందంపై అవక్తిని కనపరిచారని, ఆ ఒప్పందం ప్రకారం రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత పెంపొందింప చేయాలని, ఈ ఒప్పందం ప్రకారం ఒక దేశం మరొక దేశం అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదని ఆయన తెలిపారు.

ఆదోని మార్కెట్ కమిటీ అవినీతి అధికారులను,సిబ్బందినిబదిలీచేయాలి

ఆదోని, జనవరి 29: ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది ఏండ్లతరబడి బదిలీకాక పాతుకొనిపోయారని, తత్ఫలితంగా కార్యాలయంలో అవినీతి పెరిగిందనీ ప్రభుత్వం వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలనీ, లేకున్న మార్కెట్ యార్డు బంద్, ప్రజాఉద్యమం నిర్వహిస్తామనీ ఆదోని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవసెట్టి ప్రకాశ్ హెచ్చరించారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులోని దళారి వ్యాపారస్తులు, కొనుగోలుదారులపై మార్కెట్ కమిటీ అధికారులపై వేధింపు చర్యలు మితిమీరిపోతున్నాయనీ, ప్రతిచిన్నవనికి మామూళ్ళు వసూళ్ళుచేయడం జరుగుతోందని ప్రకాష్ ఆరోపించారు. మార్కెట్ యార్డులో ఒక వ్యాపారి చట్ట వ్యతిరేకమైన లావాదేవీ చేసినట్లు ఆరోపించి, కార్యాలయానికి పిలిపించి మామూళ్ళు వసూలు చేసి పంపివేయడం జరుగుతోందని ఆయన అన్నారు. యార్డులో రోజు కొన్ని లక్షల రూపాయల వ్యాపారం (జోరు వ్యాపారం) జరుగుతున్నా సిబ్బందిచూసి చూడనట్లు పోతున్నారనీ, వారికి మామూళ్ళు వస్తేచాలని తృప్తిపడుతుపీనా పై అధికారులు వీరు ఇచ్చే వ్యాపారిని ఆయన అన్నారు. రైతులకు, వ్యాపారులకు ఇబ్బంది కలిగించి, ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలనీ, ప్రభుత్వానికి నష్టం కలిగేటట్లు సిబ్బంది వ్యవహరిస్తున్నారనీ ఆయన ఆరోపించారు. అధికారులు కొన్నియేండ్ల నుండి బదిలీకాక ఇక్కడేవుంటున్నారనీ, వారిని గురించి పైఅధికారులకు తెలిపినా మామూళ్ళు గ్రహించి వారిని బదిలీచేయడంలేదని ఆయన అన్నారు. అవినీతి అధికారులు, చాలా కాలంనుంచి ఉన్న సిబ్బందిని వెంటనే బదిలీ చేయాలనీ లేకున్న మార్కెటుయార్డు బంద్, ప్రజా ఉద్యమానికి పిలుపు ఇస్తామని ఆదోని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రకాశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. (కం)

'రోశయ్యఅరిగిన రికార్డు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 29: : నాలుగు సీట్లకోసం తమపార్టీ తెలుగు దేశాన్ని "నమర్దిస్తున్నదని అరిగిపోయిన రికార్డులాగా" చౌకబారు ఆరోపణలను మళ్లీ చేయడం రోత పుట్టిస్తున్నదని మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి లావు బాలగంగాధరరావు వ్యాఖ్యానించారు.

ప్రజాసేవలో, ప్రజా ఉద్యమ నిర్మాణంలో, త్యాగ సంప్రదాయాల్లో పేరెన్నికగన్న మార్క్సిస్టుపార్టీపై చౌకబారు ఆరోపణలకు దిగి రోశయ్య అల్పబుద్ధి ప్రదర్శించుకొన్నారని, దేశంలో అన్ని అవర్ణాలకు కాంగ్రెస్ కారణంకాగా, ఆర్థిక సంక్షోభమంతా ఎన్. టి. ఆర్. పాలనవల్లనే కలిగిందని చెప్పడం ప్రజల కళ్లలో కారం కొట్టడమేనని ఆయన పేర్కొన్నారు.

అన్ని సమస్యలకు అవలు కారణం కాంగ్రెస్ విధానాలని తాము అనడం మింగుడు పడకనే రోశయ్య రోషగించి దురాగ్రహ ప్రదర్శనకు దిగారని ఆయన పేర్కొన్నారు.

మార్క్సిస్టు పార్టీ చరిత్ర, త్యాగాలు ప్రజలకు తెలుసునని, రెండు మూడు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నడుపుతూ, ప్రతిష్టాత్మక చరిత్రగల పార్టీ అని, కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం నిలబడనికి దోహదం చేస్తున్న రాజకీయ శక్తి అని, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తుండటం రోశయ్యకు, కాంగ్రెస్‌కూ కంటకంగా వుంది, అందుకే ఆ కక్షతో తమపార్టీకి సీట్ల కక్కుర్తి అంట గట్టాలని చూడటం కామెర్లరోగి తంతు మాత్రమేనని బాలగంగాధరరావు పేర్కొన్నారు.

ప్రతిపక్ష నాయకుడుగా ప్రగల్భాలు పలికి, మంత్రి పదవికోసం అమాంతం అవతలపార్టీలోకి దూకిన రోశయ్య అవతిష్ఠకర చరిత్ర ఎవరికీ తెలియంది కాదని, మచ్చలేని తమ పార్టీపై దాడికి దిగడం దుస్సాహసమని ఆయన పేర్కొన్నారు.

ఏడేళ్ల తరువాత అధికారంలోనికి వచ్చినందుకు గత తప్పులు గ్రహించి నమ్రతతో వుండాల్సిందిపోయి, కోతికి కొబ్బరికాయ దొరికినట్లు అవాకులు చవాకులకు దిగుతున్నారని అంటూ అసందర్భ ప్రేలాపాలను ప్రజలు సహించరని అధికారం శాశ్వతమని విర్రవీగవద్దని ఆయన హెచ్చరించారు.

ఈ 28న విజయవాడలో గూడవల్లి రామబ్రహ్మం కళాసాగర్ ఆధ్వర్యాన జరిగిన నటులా సినినటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావును శ్రీ సోమూరి వెంకటరామయ్య సత్కరిస్తున్న చిత్రం.

మండలవ్యవస్థ మంచిదేకాని వసతులుండాలి!

తుంగతుర్తి, జనవరి 29: (నవవార్త) గత ప్రభుత్వం అమలుచేసిన మండలవ్యవస్థ మంచిదేకాని అందుకు తగిన అన్ని వసతులుండాలని తుంగతుర్తి శాసనసభ్యుడు శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి అన్నారు.

ఆయన ఆంధ్రపత్రికతో మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంస్థలను పటిష్ఠం చేసి గ్రామీణాభివృద్ధి కోసం కృషి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని తన నియోజకవర్గ ప్రజల సమస్యలను చెవుతూ వీరంతా వ్యవసాయంపై ఆధారపడినవారేనని నీటివనరులు లేక బాధపడుతున్నారని, కొన్ని గ్రామాలకు రోడ్లు, బస్సుల సౌకర్యం లేవని, వీటిన్నిటిని సాధ్యమైనంతవరకు తీర్చాలని చెల్గుపల్లి తుంగతుర్తి రోడ్డును తార్‌రోడ్‌గా మార్చవలసిన అవసరం ఉందని, కొన్ని గ్రామాల్లో వర్షాకాలం కూడా మంచినీటికి ఇబ్బంది అవుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటుచేసి నీటి కొరతను తీర్చగలనని గ్రామాధికారులు లేకపోవడం వల్ల ఆయా గ్రామాల పంటల వివరాలు తెలియడంలేదని ఏ సర్వే నెంబర్‌లో ఎవరు ఏ పంట వేశారు అన్నది తెలియకపోవడంవల్ల అధికారులు ఇబ్బందిపడుతున్నారని శ్రీ దామోదర్‌రెడ్డి తెలిపారు. గత ఎన్నికలలో "దేశం" పరాజయం పొందినందున జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం రైతులకు లోవోల్టేజీ సమస్య మూలిగే నక్కపై తాటిపండులా వుందన్నారు. రైతులకు శాశ్వతంగా నీటి కొరత తీర్చడానికి కాకతీయ కాలువను 347వ కిలోమీటరు వరకు పొడిగించి హై లెవల్ కెనాల్‌ను ఏర్పాటు చేయుటకు కృషిచేయగలనని దీంతో సూర్యా

తుంగతుర్తి ఎం.ఎల్.ఎ. శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి (కాంగ్రి)

బస్సుప్రయాణీకుల సంక్షేమసంఘం

హైదరాబాద్, జనవరి 29: జంటనగరముల బస్సు ప్రయాణీకుల సంక్షేమం కోసం "జంటనగరముల బస్సు ప్రయాణీకుల సంక్షేమ సంఘం" వనస్థలిపురంలో కార్యాలయం ఏర్పాటు చేసుకుని పనిచేయటం ప్రారంభించింది. ప్రభుత్వముపద్ద నమోదు కాబడింది. దీనికి శ్రీ ఎం.వి.సి.హెచ్. ఆచార్యులు అధ్యక్షులు, శ్రీ జి.గోపికృష్ణ జనరల్ సెక్రటరీ, శ్రీ బి. ఈశ్వర్ కోశాధికారి, శ్రీ కె.మురళిమోహన్ ఉపాధ్యక్షులు, శ్రీ జి.ఎల్లయ్య జాయింట్ సెక్రటరీ.

ఈ సంఘం సబర్బన్ బస్సులలో నవా జంటనగరాలలో తిరిగే బస్సు ప్రయాణీకుల ఇబ్బందులను ఆర్టిసి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తుంది. అవసరమైతే విని యోగదారుల రక్షణచట్టం క్రింద కోర్టు లనాశ్రయించి అయినను బస్సు ప్రయాణీకుల సమస్యలను పరిష్కరించాలన్న దృఢసంకల్పంతో ఉన్నట్లు ఈ సంఘం జనరల్ సెక్రటరీ, వ్యవస్థాపకుడైన శ్రీ జి.గోపికృష్ణ తెలియజేస్తున్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునగా నా క్లయింటైన శ్రీమతి సత్యవతి w/o కె.ఎస్.ఎన్. H.No.18-35 గోపాల్‌నగర్, త్రిగిరి, రంగారెడ్డి జిల్లా మరిలో సర్వే నెంబరు 860 నందున్న ప్లాట్ నెం.21 (232-00 చ.గ.) ను కోనుగోలు చేయుటకై బి-టైప్ 229, ఐ.డి.ఎ కాలనీ, బాలానగర్, హైదరాబాద్ నివసిస్తున్న శ్రీమతి బి. కమల కు శ్రీ బి.ఎస్.ఆర్. మూర్తిలతో అగ్రీమెంటుకుదుర్చుకొని కొనుగోలు విలువ తగినంత మొత్తం చెల్లించివున్నారు. ఈ లావాదేవి విషయంలో ఎవరికైన ఆక్షేపణలుంటే ఈ నోటీసు ప్రచురణ తేదీ లగాయతు 7 రోజులలోగా తగిన ఆధారపత్రాలతో నన్ను సంప్రదించవలెను. లేని ఎడల నాక్లయింటు సేల్‌డీడ్ ఇరారు చేసుకొనును, ఆపై ఎట్టి ఆక్షేపణలు చెల్లవు.

(సంతం-) డి. మాధవరావు, అడ్వకేటు
186, చినాయ్‌క్రేడ్ సెంటర్,
సికింద్రాబాదు-3
ఫోన్: 840795

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

టెండరునోటీసు నం.ఇ/101/90

హైదరాబాదు, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ వద్దనున్న ZOP దగ్గరనున్న ఫ్యూజన్ షెడ్ (fusion shed)నకు ఎలక్ట్రికల్ బిగింపులు ఏర్పాటు చేయు పనికై ఇదే తరహా మరియు పరిమాణము కలిగిన పనులు నిర్వహించిన అర్హులైన మరియు అనుమతి పొందిన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇ.సి.ఐ.ఎల్. పోస్ట్, హైదరాబాద్-500762 వారికి 26-2-1990 నాడు మ.2-00 గం.ల వరకు కోరబడుచున్నవి. అంచనాఖరీదు రు. 3.50 లక్షలు ధరావత్తు సొమ్ము రు. 8750/- టెండరు డాక్యుమెంట్లను ఈ దిగువతెలిపిన డాక్యుమెంట్లు దాఖలుపరిచి 3-2-90 నుండి 15-2-90 వరకు ఏ పని దినమునైనా ఉ. 10-00 గం. నుండి సా. 4-00 గంటల వరకు పొందవచ్చును.

1) టెండరు డాక్యుమెంట్ల ఖరీదు క్రింద రు. 100/-లకు (తిరిగి యివ్వబడదు) జాయింట్ కంట్రోలర్ (ఎఫ్.&ఏ), ఎన్ఎఫ్‌సి హైదరాబాదు వారిపేర్న హెడ్‌పోస్ట్ ఆఫీసు, సికింద్రాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు.
2) చెల్లుబాటులోనున్న ఇటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్
3) గత అయిదేండ్లలో ఇదే తరహా మరియు పరిమాణం కలిగిన పనులకు నిదర్శనంగా క్లయింట్ల నుండి పొందిన సర్టిఫికేట్లు/ సెర్టిఫికేట్లతోపాటు నిర్వహించిన పనుల జాబిత.
4) ఆర్థికస్తోమతకు నిదర్శనంగా బ్యాంకు నుండి పొందిన సాల్వెన్సీ సర్టిఫికేట్ లేదా తత్సమానమైనది.

davp 645(315)89

భారతప్రభుత్వము

డిప్యూటీసాల్ట్‌కమీషనర్‌వారి కార్యాలయం

పోస్టుబాక్స్ నం.706 మద్రాసు-600006

ఆంధ్రప్రదేశ్, నెల్లూరుజిల్లా, ముత్తుకూరు(వయా) గోపాలపురంపోస్ట్ కృష్ణాపట్నం సాల్ట్‌ఫ్యాక్టరీ యొక్క ఈ దిగువ తెలిపిన స.నం.ల క్రింద వచ్చు 17-62 ఎకరముల విస్తీరం కలిగిన భూమి ఉప్పతయారీ కొరకై లభ్యమగుచున్నది.

యూనిట్ నం.	స.నం.	పాన్‌ఏరియా	ఇన్‌సిడెంటల్ ఏరియా	మొత్తం
III	188	ఎ.కు	ఎ.కు	ఎ.కు
	189	14.42	3.20	17.62
	245			
	246			
	319			
	320			
	417			
	419			

ఈ భూములు 20 సంవత్సరాలపాటు గుత్తకివ్వబడును. స్థలం తనిఖీకి సాల్ట్‌ఫ్యాక్టరీ ఆఫీసర్, కృష్ణాపట్నం సాల్ట్‌ఫ్యాక్టరీ వారిని సంప్రదించవచ్చును. స్థలం నెలకొనియున్న ప్రాంతం, భూములకొరకై టెండరు షరతులు మరియు నిబంధన పూర్తి వివరాలను ఈ దిగువ తెలిపిన వారి నుండి పొందవచ్చును.

1) దిసాల్ట్‌ఫ్యాక్టరీ ఆఫీసర్
కృష్ణాపట్నంసాల్ట్‌ఫ్యాక్టరీ
గోపాలపురంపోస్ట్,
(వయా) ముత్తుకూరు నెల్లూరుజిల్లా
ఆంధ్రప్రదేశ్
2) ది సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్,
మద్రాస్‌సాల్ట్‌వర్క్స్,
3వఫ్లోర్, బ్లాక్-5 శాస్త్రిభవన్
26-హడ్డోస్‌రోడ్, నుంగంబాకం,
మద్రాసు-600006
3) ది అసిస్టెంట్ సాల్ట్‌కమీషనర్
వార్తర్న్‌డివిజన్
సికాపురంరోడ్,
కాకినాడ పి.సి.533003
తూర్పుగోదావరి జిల్లా (ఆం.ప్ర.)

టెండరు డిపాజిట్ మరియు ఐ.టి.సి.సి.తో పాటు భూమికొరకై టెండర్లు అసిస్టెంట్ సాల్ట్ కమీషనర్, కాకినాడ వారికి 12-2-90 నాడు మ. 3-00 గం.ల వరకు అందుకోబడి అదేరోజు 3-30 గం.లకు తెరువబడును.

davp 563(371)89

దక్షిణమధ్యరైల్వే

టెండరునోటీసు

కాచిగూడా రైల్వేస్టేషన్‌వద్ద వ్యాపార ప్రకటనలు మరియు ప్రయాణీకులకు రైల్వే సమాచారాలను టెలికాస్ట్ చేయుటకై సంవత్సర బాడుగపద్ధతిపైన క్లోజ్డ్ సర్క్యూట్ కలర్ టెలివిజన్ సిస్టంను బిగించి మరియు పనిచేయుటకై అనుభవం పొందిన అర్హుల్‌టైజింగ్ ఏజెన్సీలనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుఖర్చులో స్టేషన్ ఆవరణలోని వివిధస్థలాలవద్ద అనుబంధ పరికరాలు/ వస్తువులతో బిగించవలసిన 51 సెం.మీ. స్క్రీన్ కలర్ టెలివిజన్ సెట్ల కనీస సంఖ్య, సంవత్సరంనకు కనీస లైసెన్స్ రుసుము మరియు టెండర్లతోపాటు చెల్లించవలసిన ధరావత్తుసొమ్ము మొదలగు వివరాలు ఈ దిగువ తెలుపబడినవి.

వరుస సంఖ్య	స్టేషన్‌పేరు	బిగించవలసిన కలర్‌టివిసెట్ల కనీససంఖ్య	అడ్మినిస్ట్రేషన్‌వారికి సంవత్సరమునకు చెల్లించవలసిన కనీసలైసెన్స్‌రుసుము	ధరావత్తుసొమ్ము బయానా రూ.
1.	కాచిగూడా	15	25,000/-	1,875/-

కంట్రాక్టరు/ఏజెన్సీ సంవత్సరలైసెన్స్ రుసుముతోపాటు పరికరాలను ఉంచుకొనుటకు మరియు ప్రకటనలు ప్రసారం చేయుట మొదలగు వారికొరకై రైల్వే ఆవరణను ఉపయోగించుకొనుటకై సంవత్సర బాడుగను ముందుగా చెల్లించవలెను. కంట్రాక్టరు లేదా/ఏజెన్సీ అమలులోనున్న నిబంధనలప్రకారం అడ్మినిస్ట్రేషన్‌చే నిర్ణయించబడిన విద్యుచ్ఛక్తి చార్జీలనుకూడా చెల్లించవలసియుండును.

కలర్ టి.వి.లను బిగించి పనిచేయించి మరియు నిర్వహించుటకై షరతులు మరియు నిబంధనలతో టెండరుసెట్లు మరియు అగ్రిమెంటు ఫారంలను ఈ దిగువతెలిపిన సొమ్ము చెల్లించి డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ హైదరాబాద్(ఎంజి) డివిజన్ దక్షిణమధ్యరైల్వే, సికింద్రబాద్-5000371 వారినుండి పొందవచ్చును.

(i) టెండరుఫారం స్వయంగా పొందగోరిన పక్షంలో

	రూ. పై.
టెండరుఫారంఖరీదు క్రింద	10.00
అమ్మకంపన్ను క్రింద	2.00
మొత్తం	12.00

(ii) టెండరుఫారంపోస్టుద్వారా పొందగోరిన పక్షంలో

	రూ. పై.
టెండరుఫారం ఖరీదు క్రింద	20.00
అమ్మకంపన్నుక్రింద	2.00
మొత్తం	22.00

టెండరుఫారములు అమ్మకంసకు ఆఖరితేది 9-2-1990

టెండరుఫారములు దాఖలుచేయుటకు ఆఖరితేది28-2-1990(మ. 3.00 గం.లు)

టెండరుతెరుచు తేది 28-2-1990 మ. 3.30 గం.లకు

ఇతర వివరములకై డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్/ హైదరాబాద్(ఎం.జి)డివిజన్, సికింద్రాబాద్(500371) వారిని స్వయంగా కలుసుకొనవచ్చును.

/ఉత్తర్వుతో/
డివిజనల్ సూపరింటెండెంట్,
హైదరాబాద్ (ఎంజి)డివిజన్/సికింద్రాబాద్.
పిన్. 500371

PUB679/89-90

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రహదారులు మరియుభవనములశాఖ

చిట్ టెండరునోటీసు

నం.T4/78/UIS/Sectt/SE.HQC/89-90 తేది:10-1-89

ఈ క్రిందిపనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1 పని పేరు:భవనాలు:-11దశIIవిభాగం సెక్రటేరియట్, భవనాల నిర్మాణం ఏ.పి. సెక్రటేరియట్, హైదరాబాద్ ఆవరణలో యుటిలిటీ భవననిర్మాణం
ఎ.కాంట్రాక్ట్ స్వభావం-లంప్‌సం:
2. అంచనాఖరీదు-రు.68,00,000/-
3. ధరావత్తుసొమ్ము-రూ.1,02,000/-టెండరులో రూ.68,000/- ఒప్పందానికి ముందు.
4. పనిపూర్తికి కాలం-పద్దెనిమిదినెలలు.
5. టెండరుషెడ్యూలుఖరీదు:రూ. 250/-లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఆర్ అసెంబ్లీబిల్డింగ్స్‌డివిజన్, హైదరాబాద్‌వారిపేర్న
6. దరఖాస్తులు అందుకొనే తేదీ:9-2-1990
7. టెండరుషెడ్యూళ్లు జారీచేయుతేదీ:22

రైళ్ళ రాకపోకలు

జంటనగరాలలో రైళ్ళరాకపోకల వివరాలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

రైలు నెం.	వివరం	పోక		రాక	
4/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	3.15	ఉ.	7.30
/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్ పాసెంజర్	సా.	5.30	ఉ.	9.50
7430	హైదరాబాద్-తిరుపతి రాయలసీమఎక్స్‌ప్రెస్	సా.	5.00	ఉ.	8.00
6059	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	సా.	6.30	ఉ.	8.30
7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా.	5.15	ఉ.	6.45
/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ లైపీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. (బుధ, ఆదివారాలు)	7.40	సా. (మంగళ, శుక్రవారాలు)	4.10
/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా.	9.20	ఉ.	6.15
021/7022	హైదరాబాద్-హజరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్	రా.	8.00	ఉ.	7.15
7032/7031	హైదరాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా.	7.35	ఉ.	6.30
349/350	హైదరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	రా.	9.30	ఉ.	9.00
330/329	హైదరాబాద్-పూనే పాసెంజర్	మ.	2.30	మ.	12.00
7085/7086	హైదరాబాద్-బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్	సా.	5.50	ఉ.	9.15
8046/8045	హైదరాబాద్-హౌరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7.00	సా.	6.55
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ లైపీక్లీఎక్స్‌ప్రెస్	ఉ. (సోమ, శుక్రవారాలు)	10.15	మ. (బుధ, ఆదివారాలు)	2.25

సికిందరాబాద్ (బ్రాడ్‌గేజ్)

2723/2724	సికిందరాబాద్-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ.	6.45	సా.	4.50
7406/7405	సికిందరాబాద్-తిరుపతి క్రిష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ.	5.45	రా.	9.05
2120/2119	సికిందరాబాద్-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్	మ.	12.40	మ.	3.10
7202/7201	సికిందరాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ.	2.15	మ.	1.35
054/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	3.45	ఉ.	6.40
102/2101	సికిందరాబాద్-బొంబాయి మీనార్ ఎక్స్‌ప్రెస్	మ.	3.35	మ.	12.15
25/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్ పాసెంజర్	సా.	6.00	ఉ.	9.05
060/6059	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	రా.	7.00	ఉ.	7.55
008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా.	5.45	ఉ.	6.00
048/7047	సికిందరాబాద్-కాకినాడ కోస్తాఎక్స్‌ప్రెస్	రా.	8.40	ఉ.	7.00
056/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా.	9.50	ఉ.	5.25
021/7022	హైదరాబాద్-హజరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్	రా.	8.30	ఉ.	6.15
47/348	సికిందరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	ఉ.	8.50	రా.	9.15
51/352	సికిందరాబాద్-నడికూడి ఫిక్స్‌డ్ పాసెంజర్	ఉ.	8.30	సా.	5.25
033/7034	సికిందరాబాద్-సిర్‌పూర్‌కాగజ్-నగర్ ఎక్స్‌ప్రెస్	సా.	4.30	ఉ.	11.05
089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ లైపీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. (బుధ, ఆదివారాలు)	8.20	మ. (మంగళ, శుక్రవారాలు)	3.30
046/8045	హైదరాబాద్-హౌరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7.30	సా.	6.10
732/2731	సికిందరాబాద్-రాజ్‌కోట పీక్లీ ఎక్స్‌ప్రెస్	మ. (మంగళవారం)	2.10	ఉ. (శుక్రవారం)	11.10
030/7029	హైదరాబాద్-కొచ్చిన్ లైపీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. (సోమ, శుక్రవారాలు)	10.45	మ. (బుధ, ఆదివారాలు)	1.50

సికిందరాబాద్ (మీటర్‌గేజ్)

97/7598	సికిందరాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	3.30	ఉ.	9.20
551/7552	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	6.25	ఉ.	10.15
570/7569	కాచిగూడ-అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7.40	ఉ.	8.10
507/7508	సికిందరాబాద్-కర్నూల్ టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ.	7.35	రా.	8.20
1/562	సికిందరాబాద్-మన్మాడ్ పాసెంజర్	ఉ.	5.50	రా.	10.15
05/7506	సికిందరాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	8.00	ఉ.	6.05
73/574	సికిందరాబాద్-నిజామాబాద్ పాసెంజర్	మ.	12.20	ఉ.	9.40
32/581	కాచిగూడ-అజ్మీర్ ఫాస్ట్ పాసెంజర్	సా.	4.35	మ.	1.15
33/564	కాచిగూడ-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా.	10.45	ఉ.	4.00
591/7592	సికిందరాబాద్-పూర్ణా ఎక్స్‌ప్రెస్	ఉ.	8.00	మ.	3.00

కాచిగూడ (మీటర్‌గేజ్)

/7598	సికిందరాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	3.55	ఉ.	8.55
/7552	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	5.45	ఉ.	10.55
/7569	కాచిగూడ-అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7.00	ఉ.	8.50
/7508	సికిందరాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ.	7.50	రా.	7.55
/7506	సికిందరాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	8.25	ఉ.	5.30
554	కాచిగూడ-భద్రావతం పాసెంజర్	ఉ.	6.10	రా.	9.40
572	కాచిగూడ-మహబూబ్‌నగర్ పాసెంజర్	ఉ.	9.15	సా.	5.40
/556	కాచిగూడా-కర్నూలుటౌన్ పాసెంజర్	సా.	6.00	మ.	12.40
/581	కాచిగూడ-అజ్మీర్ ఫాస్ట్ పాసెంజర్	మ.	3.50	మ.	1.55
564	కాచిగూడ-మన్మాడ్ ఫాస్ట్ పాసెంజర్	రా.	10.05	ఉ.	4.40

గిరిజనలఅభ్యున్నతికి కృషి

మిర్యాలగూడా, జనవరి 29: హరిజనులు, గిరిజనులపై అత్యాచారాలు, మానభంగాలు తదితర సాంఘిక దురాచారాల నిర్మూలనకు ఎస్‌సి, ఎస్‌టి జాతీయ సంఘం కృషి చేస్తుందని సంఘ సభ్యులు, మాజీమంత్రి శ్రీ డి. రవీంద్రనాయక్ స్థానిక ఎన్.ఎన్.పి. అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు: షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డ్ కులాలవారి భాషా సంస్కృతి అభివృద్ధికి సంఘం కృషిచేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రివింటివ్ డ్రైవ్స్ అయిన చెంచు, నవరాసు జాతులు అంతరించి పోతున్నాయనీ, దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్న ఆ తెగల అభివృద్ధికి జాతీయ సంఘం కృషిస్తున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్రాంగంలోని 338 అధికరణ ప్రకారం ఆయా కులాల వారికి రాష్ట్రాంగవరమైన సంక్షేమ పనులు, హాక్కులు కల్పించబడుతున్నాయా లేదా అన్న విషయం సమీక్షించేందుకు భారత రాష్ట్రపతి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసారని ఆయన తెలిపారు. మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనుల అభివృద్ధికోసం అనేక కార్యక్రమాలు చేపట్టేందుకు సంఘం కృషి చేస్తుందని హరిజన, గిరిజన హాక్కుల పరిరక్షణకు పాటుపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అడవులలో మారుమూల ప్రాంతాలలో నివసించే చెంచు, నవరాసు తెగ మానవులు బూడిదలో పులునువేసి ఆహారంగాతీసుకుంటూ ఇప్పటికీ నికృష్ట జీవనం చేస్తున్నారనీ, ఈ తెగలు నివసించే ప్రాంతాలకు వైద్య, విద్యాసౌకర్యాలు కల్పించివారిని అభివృద్ధి పరచడానికి సంఘం పాటుపడుతున్నదని ఆయన వివరించారు.

ఖరీఫ్‌పంటలకు మే 30వరకూ నీరు

కడప, జనవరి 29.

మైలవరం రిజర్వాయర్ ఉత్తర కాలువ క్రింద ఇంకా ఈ ఖరీఫ్ పంటల కోతలు జరుగుతున్నందున రైతుల అభ్యర్థనమేరకు, రబీసీజన్‌కుగాను ఉత్తర కాలువకు వదలవలసిన నీటిని మే 30వ తేదీ వరకు వదులుటకు నిశ్చయించడమైనది. కావున రైతులందరూ పై మార్పును గమనించి స్వల్పకాలిక ఆరుతడిపైర్లను వేసుకొనవలసినదిగా కలెక్టర్ సూచించారు. ఎట్టి పరిస్థితులలోను మే 30వ తేదీ తరువాత నీరు వదులుటకు సాధ్యపడదని కడపజిల్లా కలెక్టర్ శ్రీ అశ్వినీకుమార్ ఫరీదా ఒక ప్రకటనలో తెలియజేశారు.

హోటల్‌సిబ్బంది ఆందోళన

హైదరాబాద్, జనవరి 29: హైదరాబాద్ హోటల్ మజ్దూరు సంఘం ఆధ్వర్యాన హోటల్ కార్మికులు తమ కోర్కెల సాధనకై ఆందోళన సాగించారు. 42 రోజులు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. కాని ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫిబ్రవరిలో మళ్లీ ఆందోళన సాగించాలని సంఘం నిశ్చయించింది. కనీసవేతనాల సవరణ, అలవెన్సులు, ఇంటి అద్దెబత్తెం వారి ముఖ్య కోర్కెలు.

కార్మికమంత్రి వెంటనే కల్పించుకుని సిబ్బందికి న్యాయం చేకూర్చాలని కార్యదర్శి శ్రీ ఎం.కె.బోసు కోరారు.

మల్లేశం మృతికి కారకులెవరు?

కరీంనగర్, జనవరి 29: (నవవార్త) కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖ, పెద్దపల్లి సహాయసంచాలకుల కార్యాలయంలో మెసెంజర్‌గా పనిచేసిన శ్రీ కె.మల్లేశం చిత్రహింసలపాలై అనుమానాస్పద స్థితిలో ఉద్యోగి మరణం చిన్న ఉద్యోగులలో భయాందోళనలు మొదలయ్యాయని అధికారి ఇంట్లో వెట్టి చాకిరి చేయించుకోవడమే కాకుండా తన ఇంట్లో జరిగిన దొంగతనంతో సంబంధం వుందనే అనుమానంతో శ్రీ మల్లేశంను పోలీసులు వేధింపుకు గురిచేశారా? లేదా? అనే వాస్తవ పరిస్థితులను వెలికి తీసే కర్తవ్యం జిల్లా పోలీస్ యంత్రాంగం పైననే ఆధారపడి వున్నదని తెలంగాణా నాలుగవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యదర్శి శ్రీ ఎస్.కె.చాంద్, జిల్లా నాయకులు శ్రీ వి.మోహన్, శ్రీ డి.వెంకటయ్య, శ్రీ కె.లక్ష్మిరాజం, శ్రీ డి. దుర్గయ్యలు సంయుక్త పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.

ప్రభుత్వ నియమనిబంధనలకు వ్యతిరేకంగా వ్యవసాయ శాఖాధికారి శ్రీ పాస్కల్ చౌదరి శ్రీ మల్లేశంచేత ప్రభుత్వ విధులు నిర్వహించుకునే బదులు బాధ్యతారహితంగా ఇంటి వద్ద వెట్టి చాకిరి చేయించుకోవడంవల్ల వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఒక ప్రక్క పోలీసులకు మల్లేశం మరణానికి ఎలాంటి సంబంధంలేదని ఒక పోలీసు ఉన్నతాధికారి కొన్ని పత్రికలకు తెలిపారని, మల్లేశం మృతి సాధారణ మరణంకాదని ఆయన తీవ్రంగా దెబ్బలు తగలడంవల్లనే కడుపులోని ఊపిరితిత్తులు బ్రద్దలై పోవడంవల్ల మరణించినట్లు శవపరీక్షచేసిన అధికారులు ధృవపరిచినట్లుగా తెలిసిందని, దొంగతనం కేసుతో మల్లేశానికి ఎలాంటి సంబంధంలేదని, మల్లేశంపైన ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, మల్లేశంను విచారించడానికి కూడా పిలవడం జరగదేని పోలీసు అధికారులు అంటుండగా మల్లేశం మరణించిన రోజున ఉదయం 9గం.ల ప్రాంతంలో మగ్గురు కానిస్టేబుళ్ళు మల్లేశం చేరుకొని మల్లేశం ఎక్కడున్నది ఆయన భార్య శ్రీమతి దేవేంద్రతో వాకబు చేశారని, ఇది వాస్తవమా? కాదా? అని వారు ప్రశ్నించారు. ఇది ఇలా వుండగా టూటౌన్ సబ్-ఇన్‌స్పెక్టర్ మల్లేశం మరణించిన పిదప పంచనామా సందర్భంలో అక్కడ మాట్లాడుతూ పోలీసులను నేను ఉదయం పంపలేదని, సాయంత్రం 4.00 గంటలకే పంపించానని పబ్లిక్‌గా చెప్పడం జరిగిందని కూడా వారు ఆ ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయ శాఖాధికారి శ్రీ పాస్కల్ చౌదరి విధి నిర్వహణలో పెద్దపల్లిలో వుండగా ఆయన కుటుంబ సభ్యులతో కరీంనగరంలో ఉండటం జరుగుతుందని ఆయన అధీనంలో పనిచేసే శ్రీ మల్లేశంను తన ఇంటివద్ద పనిచేయడానికై వ్యక్తిగత ఆదేశాల మేరకు ఇంటివద్ద 1989 డిసెంబర్ 22వ తేదీ నుండి పని తీసుకోవడం జరుగుతుందని మల్లేశం ఉదయం 6.00 గం.ల నుండి 11.00 గం.ల వరకు, సాయంత్రం 5.00 గం. నుండి 7.00 గం.లవరకు అధికారి ఇంటి వద్ద పనులు చూసుకొని తిరిగి ఇంటికి చేరుకునేవాడని, 1989 డిసెంబర్ 25న ప్రార్థనా మందిరానికి అధికారి కుటుంబ సభ్యులు వెళ్లేది వున్నందున ఆరోజు రాత్రి కాపలాకు ఇంటివద్ద పడుకోమని మల్లేశంను ఆదేశించడంవల్లా ఆ ఒక్క రోజు మాత్రం అధికారి ఇంటివద్ద పడుకోవడం జరిగిందని, రాత్రి కాపలాకై వెళ్లే మల్లేశం వెంటతీసుకుపోయిన దుప్పటి అక్కడే వదిలేసి రావడం తిరిగి 31వ తేదీ క్రొత్త సంవత్సరం విందులకై బయట వెళ్లేది వుందని ఆ రోజుకూడా ఇటి వద్ద పడుకోమని ఆదేశించడం జరిగిందని అయితే గతంలో శ్రీ మల్లేశం కుటుంబ సభ్యులకు అదే ప్రాంతంలో వున్న పేరొకరికి జరిగిన గొడవలలో మల్లేశానికి ఎలాంటి సంబంధం లేకున్నప్పటికి ఆయన పేరు కూడా ఫిర్యాదు దారులు వన్‌టౌన్‌పోలీసులకు ఇవ్వటం తద్వారా మల్లేశంను కూడా నిందుతులలో చేర్చడం జరిగిందని, అమాయకుడైన మల్లేశం పోలీసు కేసుకు భయపడి అదేరోజు నాగులమల్యాల గ్రామం చేరుకొని మరుసటి రోజు చేరుకున్నాడని అధికారి ఇంట్లో దొంగతనం జరిగిన విషయాన్ని తెలుసుకొని మల్లేశం అధికారి ఇంటికి వెళ్లగా డిసెంబర్ 31న నీరు రానందువల్లే దొంగతనం జరిగిందని అనేక అనుమానాలు పెట్టుకొని మల్లేశంను వ్యవసాయ శాఖాధికారి తన నోటికి వచ్చినట్లు తిడుతూ, నీకు దొంగతనానికి సంబంధం వుందని, నీకొరకు పోలీసులు గాలిస్తున్నారని హెచ్చరించడంవల్లనే నిస్సహాయుడైన మల్లేశం ఏమీ బోధపడక తిరిగి ఇల్లుచేరుకొని జనవరి 2న తన నెల వేతనం తీసుకునేందుకు అధికారి ఇంటికి వెళ్లగా దొంగతనం కేసు బయటికొచ్చేవరకు నీరు అటెండెన్స్‌కాని, జీతంకాని ఇచ్చేదిలేదని శ్రీ మల్లేశంతో అధికారి దురుసుగా ప్రవర్తించడంవల్ల తనకు రావలసిన వేతనం కొరకు అధికారి ఇంట్లో జరిగిన దొంగతనానికి తనకు ఎలాటి సంబంధంలేదని పై అధికారులకు చెప్పకోవడానికి మల్లేశం జనవరి 4న పెద్దపల్లి చేరుకొని వ్యవసాయ శాఖ సహాయసంచాలకులకు మొరపెట్టుకోగా డిసెంబర్ వేతనం చెల్లించడానికి, పోలీసులవల్ల ఎలాంటి హానిలేకుండా తాను చూసుకోగలమని హామీ ఇవ్వడంవల్ల మల్లేశం అక్కడే విధులు నిర్వర్తించుకోవడం జరుగుతుందని, గతంలో కుటుంబసభ్యులతో ఏర్పడ్డ తగాదాలో జనవరి 9న కరీంనగరం న్యాయస్థానంలో కేసు వుడడంవల్ల ఆరోజు కరీంనగరం కోర్టుకు హాజరై, మరుసటి రోజు ఉదయాన్నే పెద్దపల్లి చేరుకోవడం జరిగిందని, 12వ తేదీ సాయంత్రం 4.00 గం.ల వరకు అక్కడే వుండి పండుగ సెలవులు ఉన్నందున కరీంనగర్ వెళుతున్నట్లుగా సమాధానే మేసెంజర్‌తో చెప్పి బస్టాండుకు వెళ్లినట్లుగా తెలిసిందని వారు తెలిపారు.

గత సోమవారంనాడు జిల్లా కార్యవర్గం అత్యవసర సమావేశం జరిపి మల్లేశం మృతికి కారకులైన దోషులను వెలికి తీసి దోషులను కఠినంగా శిక్షించాలని తీర్మానించడం జరిగిందని రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎస్.కె.చాంద్ నాయకత్వంలో జిల్లా కార్యవర్గం ఒక పోలీస్ ఉన్నతాధికారిని కలుసుకొని మల్లేశం మృతికి కారకులైన వారిని శిక్షించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

పోలీసు అధికారులు దొంగతనం కేసుతో మల్లేశంకు సంబంధం లేదంటుండగా పోలీసు కానిస్టేబుళ్ళు మల్లేశం ఇంటికి తరచుగా వెళ్లి మల్లేశం గురించి వాకబుచేయడం ఆశ్చర్యాన్ని, అనుమానాన్ని కలిగిస్తుందని వాస్తవ పరిస్థితులను బయటపెట్టే బాధ్యత పోలీసు ఉన్నతాధికారులపైన ఆధారపడి ఉన్నదని, అమాయకుడైన చిన్న తరగతి ఉద్యోగి దొంగతనం చేయలేదని తాము నమ్ముతున్నామని, 10 సం.ల సర్వీసు కలిగిన ఉద్యోగి ఉపాధి కోల్పోయిన మల్లేశం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇతర శాఖలలో నర్దుబాటు చేయబడి ప్రభుత్వ నిధులు సకాలానికి విడుదలకాకున్నా ఒకపూట తిని, మరొకపూట పస్తులుండి, భార్య కూలిచేసి పిల్లలను పోషించుకున్న సమయాలు కూడా ఉన్నాయని దొంగతనం చేయాల్సిన పరిస్థితులే వస్తే డిసెంబర్ 25న అధికారి కుటుంబసభ్యులులేని సమయం డిసెంబర్ 25ననే దొంగతనం చేసి ఉండేవాడని శ్రీ ఎస్.కె.చాంద్ వివరించారు.

ఒక పోలీసు ఉన్నతాధికారి మల్లేశం మృతికి కారకులైన దోషులు ఎవరైన సరే వదలబోమని కొంత వ్యవధిలోనే దోషులను వెలికితీయటం జరుగుతుందని హామీ ఇవ్వటంవల్ల వారి కృషికి అడ్డు వచ్చే విధంగా ప్రస్తుతం ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోవడంలేదని, అయితే ఈ నెల 25వ తేదీ వరకు తాము చేపట్టబోయే కార్యక్రమం గురించి వివరించగలమని ప్రజాస్వామ్య పంథాలో రక్షణ శాఖ అధికారులు ఒక చిన్నతరగతి ఉద్యోగికి జరిగిన అన్యాయానికి న్యాయం చేకూర్చుతారని తాము నమ్ముతున్నామని, నమ్మకంపై నిరసన కలిగినవారు చిన్న ఉద్యోగులు చూస్తూ ఊరుకోబోరని, ఎంత చిన్న ఉద్యోగియైన అధికారుల నడవడిని గమనించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వారా ప్రకటనలో తెలిపారు.

అటెండర్ అలవెన్స్ పొందుతూనే చిన్న తరగతి ఉద్యోగులచేత ఇంటివద్ద వెట్టిచాకిరి చేయించుకోవడంపోగా, అధికారి ఇంట్లో జరిగిన దొంగతనంతో పరోక్షంగా ముడిపెట్టిన అధికారిని వెంటనే బర్తరఫ్ చేయాలని, అలా చేసినప్పుడు చిన్న తరగతి ఉద్యోగుల వెట్టి చాకిరి నిర్మూలనకు దోహదపడగలదని వారా ప్రకటనలో జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

తాము కూడా మల్లేశం మృతికి కారణాలు తెలుసుకుంటున్నామని రక్షణ శాఖ అధికారులు తీసుకునే నిర్ణయాలను బట్టి లిఖితపూర్వకంగా ఇచ్చే తీర్మానాల గురించి ఈ నెల 25వ తేదీన తిరిగి జిల్లా ఎగ్జిక్యూటివ్ తగు నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ చాంద్ తెలిపారు.

పెద్దపల్లిలో సాయంత్రం 4.00 గంటవరకు పనిచేసిన మల్లేశం బస్సులో ప్రయాణంచేసివుంటే కరీంనగరం బస్టాండులో దిగి నేరుగా రాంపూర్ చేరుకునేవాడని అయితే కోతి రాంపూర్ చేరుకునేందుకు ఎలాంటి అవకాశాలు కనపడడంలేదని సాయంత్రం 4.00 గంటల వరకు పెద్దపల్లి వున్న మల్లేశం అదృశ్యమై పాతాళ్తుగా రాత్రి 9.00 గంటలకు తన నివాసానికి దూరంగా ఉన్న ప్రదేశంలో కనపడడం ఆశ్చర్యంగా వుందని, శ్రీ మల్లేశం బలమైన గాయాలతో నోటమాటరాక వెదాలాడించడంతప్ప చావుకు దగ్గరవుతూ, కంఠం శబ్దంలేని స్థితిలో పరితపిస్తున్న కొందరు సహాయకులతో ఇల్లు చేరిన మల్లేశం భార్య శ్రీమతి దేవేంద్ర భర్త పరిస్థితిని గమనించి దెబ్బలేలా తగిలాయని, ఎవరు కొట్టారని వారించగా భార్య ఒడిలో చివరి శ్వాస వదిలే ముందు పోలీసులు, పోలీసులు అనడం గమనించిన శ్రీమతి దేవేంద్ర, పోలీసులు ఉదయంకూడా వచ్చారని, అక్కడకు కూడా వచ్చారా? అని అంటుండగా వచ్చారని వివరణ ఇస్తూ మాకు మాట్లాడుకుండా ఒడిలో ఒరిగి శాశ్వతంగా కన్నుమూశారని, తాము ఈ నెల 25వ తేదీన తీసుకోబోయే నిర్ణయాలతో సహకరించాల్సిందిగా సోదర ఉద్యోగ సంఘాలను సమిష్టి వేదికమీదికి తేవడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. పరిస్థితులు అనారోగ్యంగా మారేకంటే ముందే జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం జోక్యం కల్పించుకొని చిన్న తరగతి ఉద్యోగి కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని అరికట్టే చర్యలు గైకొనాలని వారు ఆ ప్రకటనలో జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

క్రీడలకు ప్రభుత్వప్రోత్సాహం కావాలి!

తుంగతుర్తి, జనవరి 29: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే వివిధ క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించడం లేదని దీనివల్ల క్రీడోత్సవాలు నిర్వహించడం సమస్యగా వుందని ఇటీవల తుంగతుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన రాజామెమోరియల్ చెంపటి, ముప్పారం క్రీడాసంఘాలవారు విచారం వెలిబుచ్చారు.

జె.ఆర్.గూడెం, చెంపటి రాజామెమోరియల్, నాగార్జున మిత్రమండలి, తిర్మలగిరి, ముప్పారం యూత్‌క్లబ్ వారు గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామస్థుల, ఉద్యోగుల సహాయసహకారాలతో ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి మాసాలలో క్రీడలు నిర్వహిస్తున్నాయి. ఇవే గాకుండా ఈ నియోజకవర్గంలో పాదర్లపహాడ్, అర్వపల్లి, కర్విరాల కొత్తగూడెం మొదలైన గ్రామాల్లో ప్రతి ఏటా వారివారి క్రీడోత్సవాలు జరుపుకుంటారు. అయితే ఈ సంఘాలకు ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రోత్సాహం లేకపోవడంతో అనేకమంది క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లేకుండా పోయిందని ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనవలసివస్తోందని తాండ గ్రామస్వీహ మండలి యూత్‌క్లబ్‌తోపాటు జె.ఆర్. గూడెం, మాలిపురం, ఫణిగిరి తదితర యువజన సంఘాలవారు విలేకరులతో చెప్పారు. క్రీడోత్సవాల సమాచారం ఆ శాఖ వారికి అందించగానే కొంత వరకు ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఆదోని డివిజన్ విద్యుత్ నూతనకార్యవర్గం

ఆదోని, జనవరి 29: ఆదోని డివిజన్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గంగా శ్రీ పి.డి. దత్తు అధ్యక్షులుగా, శ్రీ వర సింహులు కార్యదర్శిగా, శ్రీ కె.ఈశ్వరప్ప కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రీజినల్ సెక్రటరీ శ్రీ బి.నబీరసూల్ పర్యవేక్షణలో శ్రీ జి.శివరాయప్ప అధ్యక్షతన ఐ.ఎన్.టి.యు.సి. అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ స్టేట్‌బోర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆదోని డివిజన్ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశంలో పై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. (కం)

యురేనస్ గ్రహం అంతరించి రెండు దశాబ్దాలు:వడ్లమూడి

హైదరాబాద్, జనవరి 29: "యురేనస్ గ్రహం ఇరవై సంవత్సరాలు కిందటే 1969 డిసెంబర్ నెలలోనే అంతరించిందన" ప్రముఖ ఖగోళ పరిశోధకులు వాజ్మయమహోధ్యక్ష, కళాప్రపూర్ణ డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఈనెల 14 వ తేదీ ఆంధ్రప్రతికలో ప్రకటితమైన వర్జీనియాలోని అర్లింగ్టన్‌లో ఖగోళశాస్త్రవేత్త ఆర్.ఎస్. హరింగ్టన్ ప్రకటనలో "యురేనస్ ఎక్కడ ఉన్నదీ మేం ఇప్పటికీ చెప్పలేకపోతున్నాం. సౌర వ్యవస్థబయట ఏదోపొరపాటు ఉంది" అని అంటూ యురేనస్ సైద్ధాంతిక గణితశాస్త్రాలను గురించి శాస్త్రవేత్తలు చెప్పిన రీతిలో అవి తిరగడం లేదు. అని ప్రకటించి అతి పెద్దదైన దశమగ్రహం కోసం అన్వేషించే కార్యక్రమాన్ని అమెరికానావల్ అబ్జర్వేటరీ వారు విరమించుకొంటున్నట్లు ప్రకటితమైన విషయాలను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ గోపాలకృష్ణయ్య ఈ క్రింది విధంగా వివరించారు.

"యురేనస్‌గ్రహం" 1969 డిసెంబర్ నెలలోనే అంతరించినట్లు ఆ డిసెంబర్ మూడోవారంలోనే నేను ప్రకటించాను. అప్పటి నాప్రకటనను ప్రముఖ ఇంగ్లీషు తెలుగుదినపత్రికలు ప్రకటించాయి. 1969 డిసెంబర్ నెలలో ఖగోళంలోవచ్చిన అనేకమైన మార్పుల గురించి నేను చేసిన వివిధ ప్రకటనలు ప్రముఖ ఇంగ్లీషు, తెలుగుదినపత్రికలలో "ప్లానెటరీ చేంజెస్" 29-12-1969, "యురేనస్‌గ్రహంఅంతరించిందా?"6-1-1970 "క్రొత్త నక్షత్రాలు కావు పాతచే" 13-2-1970, "తోకచుక్క కాదు" 2-5-1970 అన్న శీర్షికలతో ప్రకటితమైనాయి. 21-1-1970 న బర్డిస్ స్కాట్‌లాండ్ నుంచి రాయల్ అబ్జర్వేటరీ వారు చేసిన "పినువీధిలో కొత్త నక్షత్రాలు" అన్న ప్రకటనను నిర్వంద్వంగా త్రోసిపుచ్చాను. వాస్తవానికి అత్యంత బృహత్తరమైన యురేనస్‌గ్రహం 1969 లోనే అంతరించినా మిగిలిన దాని బృహత్తరశకలాలను చూచి పాశ్చాత్య ఖగోళశాస్త్రవేత్తలు పూర్తి యురేనస్‌గ్రహంగా భ్రమపడ్డారు. అబ్బృహత్తరశకలాలు క్రమంగా క్షీణించి 1989 మార్చిలోనే అంతరించాయి.

తిరిగి ప్రాణంపోసుకున్న మిర్యాలగూడ సబ్‌జైలు

మిర్యాలగూడ, జనవరి 29: మిర్యాలగూడ పట్టణంలో తిరిగి నిర్మించిన సబ్‌జైలును ఈనెల 22న జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ జి.వి.నారాయణరావు ప్రారంభించారు. శిథిలావస్థకు చేరుకున్న సబ్‌జైలును 1987వ సంవత్సరంలో మూసివేశారు. సబ్‌జైల్లో ఒక హెడ్‌కానిస్టేబుల్, నలుగురు కానిస్టేబుల్స్ భద్రత బాధ్యతలు నిర్వహిస్తారని జైల్లో 60మంది నిందితులను నిర్బంధించే వీలుందని జైలు అధికారులు తెలియచేశారు. సుమారు 3లక్షల రూపాయలతో పునః నిర్మించిన సబ్‌జైల్లో విశాలమైన మూడు సెల్స్, ఆఫీసుబ్లాకులు ఎలక్ట్రికల్ ఫెన్సింగ్‌లు ఏర్పాటుచేశారు. ప్రారంభ సందర్భంగా జి.వి. నారాయణరావు మాట్లాడుతూ జైలు నిర్వహ

హరిజనకాలనీ మునిగిపోతుంది

అబ్బిగూడ, జనవరి 29: ఉప్పల్ మునిసిపల్ పరిధిలోని అబ్బిగూడ హరిజనకాలనీ మురుగునీటి ప్రవాహంలో మునిగిపోతున్నదని వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ పి.హెచ్.లక్ష్మీనారాయణ ప్రత్యక్షంగా చూపిస్తూకాలనీ దుస్థితిని తెలియచేశారు.

అబ్బిగూడలో నున్న పెద్దపెద్ద కాంప్లెక్సులు, కాలనీ నుండి విడిచే డ్రైనేజీ నీరు యూనివర్శిటీ క్యాంపస్ నుండి దశాబ్దాల తరబడి మూసినదిలోనికి వెళ్ళేదనీ, దానికి యూనివర్శిటీ అధికారులు అడ్డుకట్టవేసి డ్రైనేజీ నీటికి ఆటంకం కలిగించటంతో వచ్చే నీరంతా హరిజనకాలనీలోని సుమారు 2 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్రాంతానికి చేరి నిల్వ ఉండి హరిజనకాలనీవాసులకు దుర్వాసనతోపాటు దోమలు వ్యాపించి వ్యాధులు కలగటానికి దోహదం చేస్తున్నదని శ్రీ లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

వేలాదిమంది ప్రజల సంక్షేమానికి విఘాతం కల్పిస్తూ యూనివర్శిటీ అధికారులు ఎన్నో సంవత్సరాల నుండి వాగుల వెంట ప్రవహించి వెళ్ళే డ్రైనేజీ నీటికి ఆటంకం కల్పించటం సరైన విధానం కాదని ఆయన అన్నారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రులకు, స్థానిక అధికారులకు విజ్ఞప్తుల ద్వారా తెలిపామని ఆయన అన్నారు. (కం)

సూర్యాపేట బ్యాంకులవద్ద రుణాలకోసం బారులు

సూర్యాపేట, జనవరి 29: (నవవార్త) సూర్యాపేట పట్టణంలోని పేదలకు స్వయం ఉపాధి పథకాల క్రింద రుణాలు ఇస్తామని ఆకుపచ్చ రేషన్‌కార్డులున్న వారు దరఖాస్తు పెట్టుకోవచ్చునని స్థానిక బ్యాంకులు ప్రకటించడంతో పేదవర్గాల ప్రజలు స్థానిక బ్యాంకుల వద్ద దరఖాస్తులకోసం గుమిగూడారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రాబ్యాంకుల వద్ద రుణాలకోసం పెద్దసంఖ్యలో ప్రజలు బారులు తీరినిల్చున్నారు. ఈ రెండు బ్యాంకుల వారు 300 దరఖాస్తుఫారాలనే ఇచ్చారు. ఫారాలు దొరకని వారిలో కొందరు మధ్యాహ్నం తర్వాత కెనరా బ్యాంక్ వద్ద క్యూలలో నిలుచుని దరఖాస్తులను పొందారు. పేదలందరికీ దరఖాస్తుఫారాలను ఇవ్వని విషయమై ఆయా బ్యాంకు మేనేజరులను సంప్రదించగా ప్రతిబ్యాంకు నుంచి 150 ఫారాలు మాత్రమే ఇస్తున్నామని తెలిపారు. ఈ నెల 25 న దరఖాస్తులను పరిశీలించి ఒక్కొక్క బ్యాంకు నుంచి 50 మంది అర్హులయిన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని వారు తెలిపారు. ఒక్కొక్క బ్యాంకునుంచి రెండులక్షల యాభై వేల రూపాయలను రుణాలుగా ఇవ్వగలమని వారు తెలిపారు.

దుర్గ దేవస్థానంలో అర్చక, పరిచారక పేచీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 29: శ్రీ కనకదుర్గ దేవస్థానంలో ప్రధాన అర్చకులకు, వారి వద్ద పనిచేసే పరిచారకులకు మధ్య ఏర్పడిన చేతన సమస్య తెరిగి పెద్దదై వివరకు ఇరువర్గాలు పత్రికలకు ఎక్కాల్సిన స్థితి వచ్చింది.

అరుగురు ప్రధాన అర్చకులు వుండగా, వారి క్రింద దాదాపు 40 మంది పరిచారకలుగా పనిచేస్తున్నారు.

తమ సమస్యలు జటిలం కావడంతో పరిచారకులంతా కలసి కొత్తగా శ్రీ కనకదుర్గ మల్లేశ్వరస్వామివార్ల టెంపుల్ అర్చక్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకొన్నారు.

గౌరవాధ్యక్షులుగా డా.. రాచకొండ లక్ష్మణరావు, అధ్యక్షుడుగా శ్రీ వారాపాటి లక్ష్మీనరసింహశర్మ, కార్యదర్శిగా శ్రీ రాచకొండ రామారావు, కోశాధికారిగా శ్రీ యనమండ్ర మల్లేశ్వరశాస్త్రి ఎన్నికయ్యారు.

ఈ సంఘ ప్రతినిధివర్గం హైదరాబాద్ పోయి, దేవాదాయ మంత్రిని కలుసుకొనే ప్రయత్నంలో వుంది.

ప్రధాన అర్చకులుగా అరుగురు ఉన్నప్పటికీ, వాస్తవంలో పని భారం అంతా తమమీదే ఉంటున్నదని, తమ సేవలను క్రమబద్ధీకరణచేసి, తగిన నెల సరి వేతనం, రాయితీలు కల్పించాలని ప్రభుత్వోద్యోగులుగా అయా కేడర్లలట్టి నిర్ణయించాలని పరిచారకులు కోరుతున్నారు.

ప్రధాన అర్చకులు తమకు భద్రత లేకుండా చేస్తున్నారని, చాలీచాలని ప్రతిఫలం ఇస్తున్నారని వారు పేర్కొన్నారు.

ప్రస్తుత కార్యనిర్వహణాధికారిని బదిలీ చేసి, సమర్థుడైన వ్యక్తిని నియమించాలని వారు కోరారు.

ప్రధాన అర్చకుల్లో ఒకరైన శ్రీ లింగంభొట్ల రామకృష్ణశర్మ శనివారం పత్రికలవారితో మాట్లాడుతూ బయట వారి ప్రాబల్యంతో పరిచారకులు ఆందోళనకు దిగారని అన్నారు.

ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడి, గత పద్ధతులకు స్వస్తి చెప్పాల్సివచ్చిందని, జనవరి మొదటివారంలో కొత్త పద్ధతికి ఆమోదించి పని చేసారని, కానీ 25న తమకు కొత్త పద్ధతి ఆమోదనీయం కాదని, పూర్వపు పద్ధతిగానే వుండాలని పేచీకి దిగి, 26 నుంచి పనులు చేయడం మానేశారని ఆయన అన్నారు.

కొబ్బరి చెక్కల అమ్మకం వ్యవహారాలను తాను నేరుగా చూసుకొంటానన్న దానికి పరిచారకులు వ్యతిరేకించారని ఆయన అన్నారు.

ప్రధాన అర్చకులకు, పరిచారకులకు మధ్య ఏర్పడ్డ వివాదంలో తాను నేరుగా చేయగలిగింది ఏమీ లేదని అయినా వారిమధ్య సర్దుబాటుకు ప్రయత్నిస్తానని కార్యనిర్వహణాధికారి శ్రీ సి.హెచ్. రామయ్య తెలిపారు.

రిక్షా కార్మికుని హత్య

అనంతపురం, జనవరి 29: అనంతపురంలో ఇటీవల నిర్మించిన ఆర్.టీ.సీ బస్టాండుకు దగ్గరలోవున్న శ్రీనివాసనగర్‌లో నివసిస్తున్న 25 సంవత్సరాల కార్మికుడు బోయ శ్రీనివాసులు రాత్రి 7-30 గంటల ప్రాంతంలో హత్యకు గురయ్యాడు. శ్రీనివాసులు కర్నూలు జిల్లా ఆలూరు మండలం నచ్చారవల్లి గ్రామస్థుడని, కొద్ది కాలంగా అనంతపురంలోనే రిక్షాతొక్కుతూ శ్రీనివాసనగర్‌లోనే కాపురం ఉండేవాడని తెలిసింది.

శ్రీనివాసులు ఒక అమ్మాయి విషయంలో ఆ వీధిలోని వారితో తగాదాపడ్డాడని, అందువల్లనే ఈ హత్య జరిగినట్లు కొందరిపై కేసు నమోదుచేసినట్లు అనంతపురం ఒకటవ టౌను ఎస్.ఐ. బాలగుర్నప్ప తెలిపారు. (వి)

ఎస్.ఐ.కిడ్నాప్

హైదరాబాద్, జనవరి 29: నిజామాబాద్ జిల్లా బిక్నూరు మండలంలో నక్సలైట్లు ఒక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ని, ఇద్దరు పోలీసుకానిస్టేబుళ్లను కిడ్నాప్‌చేశారు. ఈ సంఘటన అదివారం రాత్రి బిక్నూరు మండలం దేవునిపల్లి దగ్గర జరిగింది. దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ. మహమ్మద్ అజీముల్లాను అతనితోనున్న హెడ్‌కానిస్టేబుల్ మహవీర్, మరో కానిస్టేబుల్‌ని నక్సలైట్లు కిడ్నాప్ చేసినట్లు ప్రధాన పోలీస్ కార్యాలయానికి సమాచారం అందింది. నక్సలైట్ల నాయకులు కత్తిమోహనరావు, కుమార్ ఐలయ్య, రాజమల్లు, సంతోష్‌రెడ్డి మరికొందరు నక్సలైట్లను విడుదలచేయాలని, కిడ్నాప్‌చేసిన నక్సలైట్లు ఒక టీటీ రాసి ఎస్.ఐ. కారు డ్రైవర్‌కి ఇచ్చారని పోలీసులు తెలియచేశారు.

అరెపల్లితండాకు ఒక కేసు దర్యాప్తుకు వెళ్లిన ఎస్.ఐ. పోలీసులను నక్సలైట్లు స్టెన్‌గన్‌లతో బెదిరించి వారిని కిడ్నాప్ చేసి తీసుకెళ్ళినట్లు పోలీసులు తెలియచేశారు.

75 శాతం పూర్తయిన 'రాముడు కాదు రాక్షసుడు'

డా.దాసరి నారాయణరావు దర్శకత్వంలో హీరో సుమన్ కథానాయకుడుగా ప్రభావతి ప్రొడక్షన్స్ పతాకాన నిర్మాత అట్లూరి రాధాకృష్ణమూర్తి భారీ ఎత్తున రూపొందిస్తున్న "రాముడు కాదు రాక్షసుడు" చిత్రం ఇప్పటి వరకూ జరిగిన 3 షెడ్యూల్స్‌తో 75 శాతం చిత్రం షూటింగ్ పూర్తి అయింది.

"దర్శకరత్న దాసరి సెన్సేషనల్ సుమన్‌ల కాంబినేషన్‌తో మొదటి చిత్రంగా యీ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నాము. 75 శాతం షూటింగ్ పూర్తి అయింది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో జరిగే షూటింగ్‌లో చిత్ర నిర్మాణం మొత్తం పూర్తి అవుతుంది" అని నిర్మాత అట్లూరి రాధాకృష్ణమూర్తి చెప్పారు.

సుమన్, రాధ, భానుప్రియ, రామిరెడ్డి, శుభలేఖ సుధాకర్, రాజా, రాళ్ళపల్లి, మహేష్ ఆనంద్, బాబూ మోహన్, పి.జె.శర్మ, నగేష్ బాబు, మాగంటి సుధాకర్, హేమా చౌదరి, నిర్మల, అమరాధ, జగ్గయ్య ముఖ్య పాత్రధారులు కాగా నిర్మాత రాధాకృష్ణ మూర్తి హోం టెనిష్టర్‌గా ఓ ముఖ్యపాత్రలో యీ చిత్రంలో నటించారు.

సినిమా...

రాజ్-కోటి సంగీతాన్ని అందిస్తున్న యీ చిత్రానికి వి.ఎస్.ఆర్.స్వామి ఛాయాగ్రహణ దర్శకుడు. పేకేటి రంగా, విజయన్, తార, వి.కృష్ణంరాజు, అక్కినేని వినయ్, కె.ఎస్. ప్రకాష్, ధవళ చిన్నారావు, రెడ్డి పనిచేస్తున్న సాంకేతిక బృందం. మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం-డా.దాసరి నారాయణరావు, నిర్మాత అట్లూరి రాధాకృష్ణమూర్తి.

ఊటీలో డా. కె. విశ్వనాథ్ "సిరిమువ్వల సింహనాధం"

కళాతపస్వి కె. విశ్వనాథ్ కథ-చిత్రానువాదం-దర్శకత్వంలో శ్వేత ఆర్ట్ థియేటర్స్ పతాకాన నిర్మాత అట్లూరి రాధాకృష్ణమూర్తి భారీ ఎత్తున రూపొందిస్తున్న "సిరిమువ్వల సింహనాదం" వర్ణ చిత్రం గత మాసంలో ఊటీ ప్రకృతిలో చిత్రీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే.

కాకతీయ పిక్చర్స్ డి. అమృతరెడ్డి కెమెరా స్విచ్ ఆన్‌తో, యువ నిర్మాత మరేంద్ర చౌదరి క్లాప్‌తో పూజా కార్యక్రమం అనంతరం షూటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈ చిత్రం మొదటగా...

"పైరులోని పచ్చదనం పట్టు చీర కట్టింది...

నీరెండల వెచ్చదనం నుదుట బొట్టు పెట్టింది"

అనే పాటను నాట్యంలో ప్రావీణ్యతను పొందిన నూతన నటి మాధవీమాల, చంద్రమోహన్‌లపై ఊటీ ప్రకృతిలోని పలు రమణీయ ప్రదేశాలలో దర్శకులు డా. కె. విశ్వనాథ్ చిత్రీకరించారు. ఈ పాటను ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రమా జగన్నాథ్ పాడారు.

నూతన నటీనటులైన కళాకృష్ణ-మాధవీమాల- మాణిక్య భారతి భరత నాట్యం, కూచిపూడి నృత్యాలలో నిష్ణాతులైనప్పటికీ నృత్య దర్శకులు శివశంకర్, డా. కె. విశ్వనాథ్ అభిరుచి మేరకు సమకూర్చిన నాట్యాన్ని అవలీలగా అభినయించడంలో కృతకృత్యులవడమేగాక, దేశ విదేశాల నుంచి ఊటీ ప్రకృతిని దర్శించేందుకు వచ్చిన యాత్రికులచే మొట్ట మొదటిసారిగా సెహబాష్ అనిపించుకోవడం మరో విశేషం.

ఒకే షెడ్యూలుగా పూర్తవుతున్న "సిరిమువ్వల సింహనాదం" ఊటీ ప్రకృతిలో పాటల చిత్రీకరణ, ముఖ్య సన్నివేశాల చిత్రీకరణ అనంతరం ఫిబ్రవరిలో చిత్రకథకు సంబంధించి ముఖ్య సన్నివేశాలనూ, మరో మూడు పాటల చిత్రీకరణను మరో రమణీయ ప్రదేశంలో చిత్రీకరించబోతున్నట్లు చిత్రసమర్పకులు యలమంచిలి సాయిబాబు తెలియజేశారు.

చంద్రమోహన్- కళాకృష్ణ- ఓంపురి మాధవీమాల- మాణిక్యభారతి- సాక్షిరంగారావు- శుభ- చిట్టిబాబు- రత్నాసాగర్- మిశ్రో- జిత్ మోహన్- ఇప్పటివరకు ఎంపికైన ప్రధాన నటవర్గం.

పాత్రికేయుడు పి. భరద్వాజ నిర్వహణలో యలమంచిలి నాగేశ్వరరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంభాషణలు దివాకర్‌బాబు, పాటలు : సిరివెన్నెల సీతారామశాస్త్రి, సంగీతం : కె.వి. మహాదేవన్, ఛాయాగ్రహణం : ఎం. సత్తిబాబు, కూర్పు : జి. జి. కృష్ణారావు, సహకార దర్శకత్వం : జి. వి. లక్ష్మణరావు, కె. రవి ప్రకాష్, టి. ఫణిబాబు, ప్రొడక్షన్ : రాజగోపాల్, సత్తిరాజు, నటరాజ్ సాంకేతిక వర్గం. నండూరి విజయ్ కో- డైరెక్టర్. ప్రొడక్షన్ కంట్రోలర్- కె. రాంబాబు.

- కె. ఉమామహేశ్వరరావు

చిత్రసమీక్ష

గురుశిష్యులు

శ్రీలతా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ నిర్మించిన "గురుశిష్యులు" హాస్యం, వినోదం వున్న చిత్రమే అయినా యితర చిత్రాలలో వలెనే విలన్ పాత్ర, పోలీసుల అవినీతి మొదలైనవి కూడా చోటుచేసుకున్నాయి.

రాజశేఖర్, అతని తమ్ముడు ముద్దు కృష్ణ, దాసరిలలోదారులు యిందులో విలన్లు. పోతే వారి పని పట్టడానికి ముందుకు దూకిన హీరోలు యిద్దరు. వారికి చెరొక హీరోయిన్ తప్పదని వేరే చెప్పక్కరలేదు.

డి.ఐ.జి. హత్యానేరం ఒక అమాయక పోలీసు అధికారిపై మోపారు విలన్లు. ఆ అధికారి నారాయణరావు దేశభక్తుడు. విలన్ కురా ఒక కొండగుహలో నక్షిప్త అపార సంపద గురించిన రహస్యాన్ని విలన్లకు చెప్పడు. వారి చేతులలో చిత్రహింసలు అనుభవిస్తాడు. చివరకు ఆ హీరోలిద్దరు ఎలా ఆ మురాను పట్టింటి సంపదను ప్రభుత్వపరం చేసింది సరదాగా నవ్వుతూ చూస్తే తెలుస్తుంది.

కృష్ణంరాజు, రాజేంద్రప్రసాద్, సుధాకర్, గొల్లపూడి, సుమలత ముఖ్యపాత్రలు పోషించారు. చిత్రానికి దర్శకుడు ముత్తురామన్, నిర్మాతలు పూర్ణప్రకాశ్, సాంబశివరావు. సంగీత : ఉషా ఫిల్మ్స్.

జంటనగరాలలో యీ చిత్రం దివాకర్, మీరాడీలక్స్, కోణార్క్, సుచేత, శ్రీనగర్ థియేటర్లలో విడుదలైనది. (డి.కె.ఎం)

అశేష జనవాహిని మధ్య 'కొడుకుదిద్దినకాపురం' వందరోజుల వేడుక

(కె. రంగారావు)

ఏలూరు, జనవరి 29: ప్రజానటుడు, డేరింగ్ అండ్ డేషింగ్ హీరో, నటశేఖర కృష్ణ నటించి, దర్శకత్వం వహించిన పద్మాలయా స్టూడియోస్ పతాకంపై నిర్మించిన "కొడుకుదిద్దిన కాపురం" చిత్రం నూరురోజులు ప్రదర్శించిన సందర్భంగా, తనను పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్న ఏలూరు నియోజకవర్గ ప్రజలమధ్య జరుపుకోవడం ముదావహం. ఈనెల 28న ఏలూరు సి.ఆర్. రెడ్డి కళాశాల ఆవరణలో ఏలూరు అభిమానులు, పురప్రజలు, ప్రముఖులు, సినీ, రాజకీయ రంగ ప్రముఖులు మధ్య, ఈ శతదినోత్సవ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఒక విధంగా చెప్పాలంటే ఈ వేడుక ఏలూరు పట్టణానికే శోభనిచేకూర్చిందని చెప్పవచ్చు.

ఉత్సవం ప్రారంభానికి కొన్ని గంటలు ముందుగానే ఒక్క పశ్చిమ గోదావరి జిల్లా నుండే కాక, పరిసర జిల్లాల నుండి కృష్ణ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కృష్ణ యువశక్తి కార్యకర్తలు బస్సులు, జీపులు, కార్లలో త్రివర్ణ పతాకాలు, బ్యానర్లు ధరించి నందడి చేసకుంటూ ఏలూరు చేరుకోవడం కనవచ్చింది. పట్టణంలో ఏ రోడ్డు చూసినా వాహనాలు, జనం అన్నీ అందరూ రెడ్డి కాలేజి వైపే. ఊరంతా నందడి. కృష్ణ ప్రజాశక్తి వారు, ఉషా పిక్చర్స్ వారు స్వాగత తోరణాలు కట్టారు."

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

జిల్లా ప్రధాన కేంద్రం ప్రవేశానికి ముందే పోలీసులు వాహనాలని దారిమళ్లిస్తూ, ట్రాఫిక్ అదుపు చెయ్యడం కనిపించింది. మధ్యాహ్నం రెండు, మూడు గంటల మండే ఎండమ సైతం లెక్క చెయ్యకుండా కళాశాల ప్రాంగణం అంతా జన వాహినితో నిండిపోయింది. ప్రాంగణంలో కట్టుదిట్టమైన బారికేట్లు ఏర్పాటు చేశారు. పోలీసులు, మహిళా పోలీసులు, సి.ఆర్.పి. వారు లెక్కకు మించిన సంఖ్యలో జనాన్ని అదుపుచేస్తూ కనిపించారు. ప్రధాన ద్వారం నుండి స్టేజి వరకూ రంగు రంగుల తోరణాలు కట్టారు. విద్యుత్ బల్బులు, మైక్‌లూ కూడా పెక్కుటంగా కానవచ్చాయి.

అసలు విషయానికొద్దాం

అందంగా అలంకరించిన వేదికని అలంకరించబోయిన ప్రముఖులకి తెల్లని వస్త్రాలు ధరించిన కృష్ణ ప్రజాశక్తి టాలెంటెడ్ ఆర్గనైజేషన్ మహిళలు పూలవర్షం కురిపించారు.

నాటకి రచయిత, నిర్మాత శ్రీ ఎం.ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ మాగంటి రవీంద్రవాడ్ చౌదరి, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు, నటుడు శ్రీ గుమ్మడి, జర్నలిస్టు శ్రీ తుర్లపాటి కుటుంబరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

శ్రీయుతులు కృష్ణ, విజయనిర్మల, మహేష్‌బాబు, కృష్ణ ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షులు, నిర్మాత శ్రీ ఉప్పలపాటి సూర్యనారాయణబాబు, రచయిత శ్రీ భీశెట్టి లక్ష్మణరావు, రాజ్-కోటి (సంగీతం) పుష్పాల గోపీకృష్ణ, డా. ప్రభాకరరెడ్డి, పి.సి. రెడ్డి (దర్శకుడు), శీను (డాన్స్ డైరెక్టర్), సారథి, సారిక, భాస్కరరావు (కళ), సత్యప్రియ (నటి), త్యాగరాజు (స్టంట్ మాస్టర్), మాధవరావు (రూపశిల్పి), బాలకృష్ణ (ఉషా పిక్చర్స్) వేదిక నలంకరించారు.

ఏలువురు వక్తలు ప్రసంగిస్తూ, శ్రీ కృష్ణ ధైర్య సాహసాలు, నటునిగా, దర్శకునిగా వారి ప్రతిభ, చొరవ గురించి ప్రశంసించారు. వర్తమాన నటుడు చిరంజీవి మహేష్‌బాబు భవిష్యత్‌లో బడా నటుడు కావాలని కోరారు. కథా రచయితగా శ్రీ భీశెట్టి లక్ష్మణరావు సామర్థ్యాన్ని కొనియాడారు.

గత ఎన్నికల సందర్భంగా అత్తిలిలో చనిపోయిన కుర్రవాని తండ్రికి హీరో కృష్ణ ఏదేల రూపాయలు సహాయం ప్రకటించి, శ్రీ రవీంద్రనాథ్ ద్వారా చెక్కు అందజేసే ఏర్పాటు చేశారు.

శ్రీ రవీంద్రనాథ్ చౌదరి, శ్రీ మొక్కపాటి, ఏలూరు ఎం.ఎల్.ఎ. శ్రీ నేరెళ్ల రాజు, ఉంగుటూరు ఎం.ఎల్.ఎ. శ్రీ చావా రామకృష్ణలు చిత్రంలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకి, పంపిణీదారులకు, థియేటర్లవారికి జ్ఞాపికలను అందజేశారు. లక్షలాది పాల్గొన్న ప్రజల హర్షధ్వానాల మధ్య ఉత్సవ సభ నాగూర్‌బాబు ప్రసంగంతో ప్రారంభమయింది. శ్రీ కొముది శ్రీరామచంద్రమూర్తి (గాయిత) వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సభానంతరం బాణా సంచా మరియు మోగింది.

ముక్తాయింపు

సుమారు మూడు లక్షలు పాల్గొన్న జనవాహినిని ఉద్దేశించి కృష్ణ (ఎం.పి) ప్రసంగిస్తూ, అవ్వాళ అందుకున్న నటులు రాకపోవడం, అవమానపరచడమే అన్నారు. ఎం.పి. ఎన్నుకున్నందుకు నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి, ఏలూరు పట్టణ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ పలికారు. తమ తదుపరి చిత్రం "అన్నా - తమ్ముడు" మరింత మిన్నగా ముస్తాబవుతున్నట్లు ప్రకటించారు.

ఈ ఉత్సవంలో నిర్మాతలు శ్రీయుతులు శ్రీ జి. ఆదిశేషగిరిరావు, మన్నె రాధాకృష్ణ, గట్టినేని రామయ్య, చల్లా సాని అశ్వనీదత్, దర్శకుడు, నిర్మాత శ్రీ కోనేరు రవీంద్ర, దర్శకులు శ్రీ పి.సి. రెడ్డి, శ్రీ కె.ఎస్.ఆర్. దాస్, శ్రీ సత్యనారాయణ (కృష్ణా ఎంటర్‌ప్రైజెస్), శ్రీ లోన్ (వైజయంతీ ఎంటర్‌ప్రైజెస్), శ్రీ బాలకృష్ణ (ఏలూరు ఉషా పిక్చర్స్) ప్రభృతులు పాల్గొన్నారు.

కార్మికునిపై పోలీసుల చిత్రహింసలు

హైదరాబాద్, జనవరి 29: సరూర్‌నగర్‌లోని లింగోజిగూడెంలో గల రామచంద్ర రైస్‌మిల్లులో ట్రిలర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న అంజిరెడ్డిని పోలీసులు అక్రమంగా నిర్బంధించి తీవ్రంగా కొట్టడాన్ని ఓ.పి.డి.ఆర్. ఖండించింది. కార్యదర్శి శ్రీ ఆర్.వి.కె.సత్యనారాయణ ఒక ప్రకటనలో యిలా తెలిపారు.

22వ తేది రాత్రి 12గంటల సమయంలో నలుగురు వ్యక్తులు ఒక కారులో వచ్చి ఇంట్లో నిద్రిస్తున్న అంజిరెడ్డిని లేపి కారులో ఎక్కించుకునిపోయి ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో బట్టలు వూడదీసి విపరీతంగా కొట్టారు. అక్కడినుండి 23వ తేది రాత్రి 12 గంటల వరకు యాదగిరిగుట్ట, చౌటుప్పల్, వలిగొండ, నల్లగొండ, దేవరకొండ ప్రాంతాలు తిప్పి అదే రాత్రి సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు.

24 ఉదయం ఓ.పి.డి.ఆర్. తరపున అడ్వకేట్ శ్రీ శ్రీనివాసశర్మ పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయగా ఆ కార్మికుడిని పోలీసులు వదలివేశారు.

పోలీసులు ఏ కేసు లేకుండానే అక్రమంగా నిర్బంధించి తీవ్రంగా చిత్రహింసలు పెట్టడంతో ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ (ఐ) కౌన్సిలర్ పాల్గొనవున్నట్లుగా తెలుస్తున్నది. గత దసరా పండుగనాడు కర్మన్‌ఘాట్ గుడిసెల వద్ద జరిగిన చిన్న ఘర్షణలో కర్మన్‌ఘాట్, బైరమల్లుగూడ కౌన్సిలర్ రెండోపక్షం పహించి ఈ కార్మికుడు అంజిరెడ్డి మరో యిద్దరిపై కేసు పెట్టిన్నారు.

రాష్ట్రస్థాయి సినిమాపాటల పోటీలు

కరీంనగర్, జనవరి 29: (నవవార్త) ప్రఖ్యాతగాయకుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఫిబ్రవరి 11వ తేదీన కరీంనగర్‌లోని కళాభారతిలో ఊర్వశి కళాస్రవంతి కరీంనగర్, హన్మకొండ శాఖలు సంయుక్తంగా రాష్ట్రస్థాయిలో ఘంటసాల స్మారక సినిపాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు శ్రీ రవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పాటల పోటీలలో పాల్గొనదలిచిన గాయకులు ఘంటసాల, గాయని శ్రీమతి జానకి పాడిన సినిమా పాటలను మాత్రమే పాడవలసి వుంటుందని ఆయన చెప్పారు. పోటీలలో నెగ్గిన విజేతలకు ప్రముఖ సినీనటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుచే సీనియర్ల విభాగమునందు ప్రథమ బహుమతిగా 516 రూపాయల నగదుతో పాటు ఘంటసాల స్మారకపతకం, ప్రశంసాపత్రం, ద్వితీయ బహుమతిగా 216 రూపాయల నగదు, ప్రసంసాపత్రం, తృతీయ బహుమతిగా 116 రూపాయల నగదు, ప్రశంసాపత్రం, జూనియర్స్ విభాగమునందు ప్రథమ బహుమతిగా 216 రూపాయల నగదుతోపాటు "ఘంటసాల స్మారక స్వర్ణపతకం", ప్రశంసాపత్రం. ద్వితీయ బహుమతిగా 116 రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేయబడుతాయని ఆయన తెలిపారు.

పోటీలలో పాల్గొనుటకు ఆసక్తిగల గాయని,గాయకులు తమ ఎంట్రీతోపాటుగా 25 రూపాయలు ప్రవేశరుసుము ఎం.ఓ.ద్వారాగాని, స్వయంగాగాని ఫిబ్రవరి 7వ తేదీలోగా ప్రధానకార్యదర్శి, ఊర్వశి కళాస్రవంతి, మంకమ్మతోట, కరీంనగర్-2 చిరునామాకు పంపించాలని శ్రీ రవిచంద్ర కోరారు.

ఫిబ్రవరి సంచిక వెలువడింది!

ఈ సంచికలో... ఛత్రపతి శివాజీ, రుద్రసేనుడు, దబ్బు మహిమ, గడుగ్గాయి, మాయంచేసే మూలిక, వంశీగాడి సాహసయాత్ర, పోతుగారి తెలివి, ధృతరాష్ట్రుడి పగ.

ముఖచిత్రం : ఛత్రపతి శివాజీ
చిత్రకారుడు : చైతన్య

ఎన్నికల సంవత్సరం కనుక...

న్యూఢిల్లి, జనవరి 29: ఆదాయపు పన్ను మౌలిక మినహాయింపు పరిమితిని కనీసం రు. 25,000 లకన్నా పెంచాలని భారత వాణిజ్య, పారిశ్రామిక మండలి (ఫిక్కి) విజ్ఞప్తి చేసింది.

ఆదాయపు పన్నుల వ్యవస్థ మరింత వాస్తవిక దృష్టితో ఉండేందుకు వీలుగా వివిధ ఆదాయ తరగతులకు సంబంధించి కూడా పన్నుల స్లాబ్ రేటును తగ్గించాలని ప్రభుత్వానికి సమర్పించిన మెమోరాండంలో ఫిక్కి కోరింది. త్వరలో కేంద్ర బడ్జెట్ సమర్పించనున్న తరుణంలో ప్రభుత్వానికి ఈ మెమోరాండాన్ని ఫిక్కి సమర్పించి పలు రాయితీలు కోరింది. రిజిస్టర్డు పబ్లిక్ మౌలిక ఆదాయపు పన్ను మినహాయింపును రు. 50 వేలకు పెంచి, మిగతా పన్నుల రేట్లను తగ్గించాలని కోరారు.

ఎన్నికలవేళ ప్రజాకర్షకతోబాటు ముగిసే రీతిలో దీర్ఘకాలిక ద్రవ్య విధానాన్ని రూపొందించాలని ఫిక్కి కోరింది. ఆర్థిక స్థిరత్వానికి దోహదపడే రీతిలో చర్యలు తీసుకొనేందుకు ఈ విధానం దోహదపడాలని సూచించింది.

ఫిక్కి ఇంకా ఈ క్రింది సూచనలు చేసింది.

పారిశ్రామిక పన్నులు ఒకేరీతిలో 40 శాతం చొప్పున ఉండాలి. చిన్న కంపెనీల విస్తారమును ప్రోత్సహించేందుకు, భాగస్వామ్య సంస్థలను కంపెనీలుగా మార్పు చేసేందుకు గాను వాటికి 30 శాతం పన్నును నిర్ణయించాలి.

కొత్త పారిశ్రామిక కంపెనీలు, భారీలుపడిన యూనిట్లకు పన్ను కలిగించే ఆదాయపు పన్ను చట్టంలోని నిబంధనలను ఉపసంహరించాలి. కంపెనీల యొక్క "పుస్తకాల లాభాలపై" కనీస పన్నును విధించే ఆలోచనను ఆమెరికా నుండి తీసుకున్నారు. గత నష్టాలను మదింపు చేసిన తర్వాత ఈ పుస్తకాల లాభాలను నిర్ణయిస్తారు. అయితే ఈ సూత్రాన్ని పాటిస్తే భారీలుపడిన పరిశ్రమలు కోలుకోవటం కష్టమవుతుంది.

పెట్టుబడులపై లాభాల పన్నును క్రమబద్ధం చేయాలి.

ప్రావిడెంట్ ఫండ్, ఎల్. ఐ. సి., జాతీయ పొదుపు సర్టిఫికేట్‌ల వంటి పథకాలలో పొదుపును ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఆదాయపు పన్ను చట్టంలోని 80 సి. నిబంధనను పొడిగించటం ద్వారా పొదుపు చేసుకొనటం మరింత ఆకర్షణీయంగా ఉండేటట్లు చూడాలి. పొదుపుపై పన్ను మినహాయింపుకు సంబంధించి గరిష్ట పరిమితిని పెంచాలి.

ఉ.	7.00	ఉదయంప్రసారాలు
	9.00	టెలిస్కూల్
	12.45, 4.00	యు.జి.సి. కార్యక్రమాలు
మ.	1.45